ప్రభాత

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

7.8.2025
గురువారం Thursday

సంపుటి (volume): 1
సంచిక (Issue): 61

పేజీలు : 16
Pages : 16

వెల రూ. 2.00

Published from : Hyderabad
Circulated to : Telangana




## మళ్లీ తెరపైకి సంధ్య థియేటర్ ఘటన



లోని సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన దర్యాప్తుపై జాతీయ మానవ హక్కుల కమిషన్ అసహనం వ్యక్తం చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఎన్‌హెచ్ఆర్‌సీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బాధిత కుటుంబానికి పరిహారమిచ్చేలా ఆదేశాలు ఎందుకు ఇవ్వకూడదో చెప్పాలని ప్రశ్నించింది.

02

## భారత్‌పై మరోమారు ట్రంప్ బాంబు

అదనంగా మరో 25శాతం సుంకాల విధింపు

ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై అధ్యక్షుడి సంతకం

02

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబు పేల్చారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్‌పై మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధించారు. దీంతో భారత్ నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 50 శాతం సుంకం వర్తించనుంది. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు.




## 28మంది కేరళ పర్యాటకుల గల్లంతు



- దాదాపు 413 మంది యాత్రికులను రక్షించిన రెస్క్యూ బృందం
- ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తుతున్న వరదలు

ఆకస్మిక వరదలతో ఉత్తరాఖండ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ఈ ఘటనలో కేరళకు చెందిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతు అయినట్లు తెలుస్తోంది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఆకస్మిక వరదలు చుట్టుముడుతున్నాయి.

04

## ప్రధాని మోడీ చైనా పర్యటన ఖరారు

04





## తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?

బీసీ రిజర్వేషన్లపై కక్ష ఎందుకు?

42శాతం రిజర్వేషన్లు ఇస్తారా! గద్దె దింపాలా?



తెలంగాణ పోరాటానికి మద్దతు

మహాధర్నాకు హాజరై కనిమొళి సంఘీభావం

02

- మోడీపై విమర్శలు గుప్పించిన సీఎం రేవంత్
- ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ఉద్వేగపూరిత ప్రసంగం
- బీజేపీ, బీఆర్ఎస్ తీరును తూర్పారా పట్టిన సీఎం

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 6:** బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు.

మిగతా 2 లో



రాహుల్‌గాంధీకి ఊరట

- అమిత్‌షాపై పరువునష్టం వ్యాఖ్యలు
- బెయిల్‌మంజూరు చేసిన కోర్టు

02




## సృష్టి కేసులో 17 మంది అరెస్టు

వివరాలు 2లో..



## ఫామ్‌హౌస్‌లో అమ్ముడుపోలే

ప్రజలను మరచి పార్టీ విన్యాసాలు

గువ్వల బాలరాజు సంచలన వ్యాఖ్యలు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏం ఆదేశిస్తే అదే తాను చేశానని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జీబీఆర్ రూ. 100 కోట్లకు అమ్ముడు పోలేదని స్పష్టం చేశారు.

02



03

## ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో ధర్నాలు

కాంగ్రెస్‌పై కవిత ఘాటు విమర్శలు

## గాంధీ కుటుబాన్ని పొగడడానికే..

### జంతర్‌మంతర్ ధర్నాపై కిషన్ రెడ్డి ఎద్దేవా

జంతర్‌మంతర్‌లో కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని రేవంత్ రెడ్డి విమర్శిస్తే.. అది ఆకాశం మీద ఉమ్మేయడమే అని కిషన్ రెడ్డి విర్శించారు. సీఎం రేవంత్‌కు బీసీలకు సాధికారత కల్పించే విషయంలో చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. తెలంగాణలో ధర్నా చేస్తే.. ఎవరూ పట్టించుకోరని.. ఢిల్లీకి వచ్చి పగటివేషాలు వేస్తున్నారని ఎద్దేవా చేశారు.

2లో





## రోజుకు రూ.6లక్షలు

ఆ 'డీటీఓ' ఆగస్టు 31కి ఉద్యోగవిరమణ

ఏసీబీకి చిక్కిన జగిత్యాల డీటీఓ

'జేసీబీ' విడుదల కోసం 40 వేలు డిమాండ్

05

# బీసీ రిజర్వేషన్లపై కక్ష ఎందుకు?

మొదటి పేజీ తరువాయి

2029లో మోడీని గద్దె దింపి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని.. ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లు 42శాతం ఇవ్వాలని 2 బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్షగట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్, రాష్ట్రపతికి పంపించారు. 50శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. 4 నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్ధతు ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మోదీ, భాజపా నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా? మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావుకు ఏమైంది? తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగలేదా? ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా? పేరు బంధం తెగిన తెరాస పేగుబంధం తెలంగాణతో తెగిందా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. డ్రామా మీ కుటుంబంలో ఉంటే.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి మాకుందన్నారు. మీ ఇంట్లనే పరిస్థితి సక్కగ లేదు. ఒకరు బీసీలకు మద్ధతు అంటారు.. ఇంకొకాయన అసలు మాట్లాడరు.. మరొకరు మధ్యరకం అంటారు.. అటు ఇటు గానీ వాళ్లు నా గురించి మాట్లాతారా అని ఫైర్ అయ్యారు. వంద మీటర్ల గోతి తొవ్వి పాతిపెట్టినా మీకు బుద్ధి రాలేదని బీఆర్ఎస్‌ను కడిగిపారేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆ చట్టాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని.. ఆ ఆర్డినెన్స్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యలే తదితరులు పాల్గొన్నారు.



## సృష్టి ఫెర్టిలిటీ కేసులో 17 మంది అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 6:** గోపాలపురం సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ కేసులో తాజాగా 6 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, వారిని రిమాండ్‌కు తరలించారు. ఇప్పటివరకు మొత్తం 17 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సమాచారం. అరెస్ట్ అయిన వారిలో డాక్టర్లు, ఏజెంట్లు ముఖ్యంగా మహిళా ఏజెంట్లు అధికంగా ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ నమ్రతపై ఒక్క గోపాలపురం పోలీస్ స్టేషన్‌లోనే 8 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆమెతో పాటు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ విద్యులతను కూడా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు డాక్టర్ నమ్రతకు చెందిన బ్యాంక్ ఖాతాలు, హాస్పిటల్ అకౌంట్లు ఫ్రీజ్ చేశారు. ఈ ఖాతాల్లో కోట్ల రూపాయల నగదు జమై ఉందని అధికారులు గుర్తించారు. ప్రస్తుతం మరికొన్ని ఖాతాలను కూడా గుర్తించే పనిలో ఉన్నారు. ఇప్పటివరకు దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా 70కి పైగా భార్యాభర్తలు %×ఎఫ్% చికిత్స కోసం వచ్చి, సరోగసి పేరుతో మోసపోయారని పోలీసులు వెల్లడించారు. సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ డాక్టర్ నమ్రత తోపాటు మరికొందరూ చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడ్డట్లు పక్కా ఆధారాలు లభించాయి. గోపాలపురం పోలీసులు మరోసారి సృష్టి హాస్పిటల్‌కి వెళ్లి కీలక డాక్యుమెంట్లు, రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఇవి కేసుకు మద్దతుగా కీలక ఆధారాలుగా మారనున్నాయి. అలాగే, ఈ రోజు మరో కొన్ని అరెస్టులు జరగవచ్చని సమాచారం. నిందితుల జాబితా ఇంకా పెరిగే అవకాశం ఉంది. పోలీసులు డాక్టర్ నమ్రత అనుబంధంగా ఉన్న ఇతర హాస్పిటళ్లను, ఆసుపత్రుల్లోని కార్యకలాపాలను పరిశీలిస్తున్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బును వేరే అకౌంట్లలోకి మళ్లించి ఉండే అవకాశం ఉన్నందున ఆ దిశగా విచారణ జరుగుతోంది. ఈ కేసు కేంద్రం దృష్టికి వెళ్లే అవకాశం కూడా ఉంది. ఎందుకంటే.. చిన్నారుల అక్రమ రవాణా వంటి విషయాల్లో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించనున్నాయి.

## సంధ్యథియేటర్ తొక్కిసలాట ఘటన

**హైదరాబాద్, ఆగస్ట్ 6:** అల్లు అర్జున్ పుష్ప-2' సినిమా విడుదల సందర్భంగా హీరో అల్లు అర్జున్ అతిథిగా వచ్చారు. దీంతో తమ అభిమాన హీరోను చూస్తేందుకు వేల సంఖ్యలో ఫ్యాన్స్ అక్కడకు వచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగి.. ఒక మహిళ ప్రాణాలు కోల్పోయింది. తాజాగా ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ సిఎస్‌కు జాతీయ మానవ హక్కుల కమిషన్ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సంధ్య థియేటర్ ఘటన దర్యాప్తుపై ఎన్‌హెచ్‌ఆర్‌సి అసహనం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై పోలీసులు సమర్పించిన నివేదికపై అసంతృప్తి తెలిపింది. బాధిత కుటుంబానికి పరిహారం రూ.5 లక్షలు ఇచ్చేలా ఆదేశాలు ఎందుకు ఇవ్వకూడదో చెప్పాలని కమిషన్ అడిగింది. షోకు పోలీసులు అనుమతి లేదని రిపోర్టులో తెలిపారని.. అనుమతి లేకుంటే నటు-డు, అభిమానులు ఎందుకు వచ్చారో తెలియట్లేదు అని పేర్కొంది. ముందే చర్యలు తీసుకుంటే తొక్కిసలాట జరిగేది కాదని తెలిపింది. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి ఆరు వారాల్లో మరో నివేదిక ఇవ్వాలని.. దర్యాప్తు నిష్పక్షపాతంగా చేయాలని హైదరాబాద్ సిపికి ఆదేశాలు జారీ చేసింది.

## రాహుల్ గాంధీకి ఊరట

**హైదరాబాద్, ఆగస్టు 6:** కేంద్రం హోం మంత్రి అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వాఖ్యలు చేశారనే కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు జారా?ండ్‌లోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీ స్వయంగా చాయిబాసా కోర్టు ముందు బుధవారంనాడు హాజరయ్యారు. దీనికి ముందు, రాహుల్ గాంధీ కోర్టుకు హాజరవుతున్న నేపథ్యంలో కోర్టు చుట్టూ భద్రతను పెంచారు. శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని స్థానిక యంత్రాంగం భద్రతా ఏర్పాట్లు చేసింది. రాంచీ నుంచి చాయిబాసాకు రాహుల్ హెలికాప్టర్‌లో వచ్చారు. ఇందుకోసం టాటా కాలేజీ గ్రౌండ్స్‌లో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు రాహుల్ మంగళవారంనాడు రాష్ట్రానికి వచ్చారు. రాహుల్ గాంధీ 2018లో జరిగిన ఒక ర్యాలీలో అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి పరువునష్టం కేసు వేశారు. జూన్ 26న ప్రత్యేక కోర్టు ముందు రాహుల్ హాజరు కావాల్సి ఉండగా ఆయన తరఫు న్యాయవాది తన క్లయింట్ ఆరోజు హాజరుకాలేరని, ఆగస్టు 6వ తేదీని హాజరయ్యేందుకు వీలు కల్పించాలని కోర్టును కోరారు.

## 42.6% వృద్ధి నమోదు చేసిన టైటాన్ ఇంటెక్

titanintech
EMPOWERING INNOVATION

**హైదరాబాద్, ఆగస్టు 6 :** వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ కేంద్రాల్లో ఒక్కటైన హైదరాబాద్‌కు చెందిన టైటాన్ ఇంటెక్ లిమిటెడ్ ఈ ఏడాది జూలై 31న జరిగిన తన బోర్డు సమావేశం ఫలితాలను ప్రకటించింది. కంపెనీ నికర అమ్మకాలు రూ. 4.97 కోట్లుగా నమోదయ్యాయని, 26వ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో రూ. 4.82 కోట్లుగా ఉందని నివేదించింది. వడ్డీ, పన్నులు, తరుగుదల రుణ విమోచనకు ముందు ఆదాయాలు 20.9% పెరిగి రూ. 1.62 కోట్లకు చేరుకుంది. నికర లాభం 42.6% పెరిగి రూ. 0.64 కోట్లకు చేరుకుంది. దీంతో ఒక్కో షేరుకు ఆదాయం రూ. 0.20కి పెరిగింది. నికర అమ్మకాలు వరుసగా ఈ ఏడాది నాలుగో త్రైమాసికంలో రూ. 5.78 కోట్ల నుంచి 2026 మొదటి త్రైమాసికంలో రూ. 4.97 కోట్లకు తగ్గాయి. దీంతె కంపెనీ అధీకృత వాటా మూలధనాన్ని రూ. 55 కోట్ల నుంచి రూ. 100 కోట్లకు పెంచడానికి బోర్డు ఆమోదం తెలిపింది. లిక్విడిటీని పెంచేందుకు, వాటాదారుల స్థావరాన్ని విస్తృతం చేయడానికి, రిటైల్ పెట్టుబడిదారులకు షేర్లను మరింత సరసమైనదిగా చేయడానికి ఈక్విటీ షేర్ల సబ్-డివిజన్ (స్ప్లిట్)తో పాటు రూ. 10 నుంచి రూ. 1కి (1:10 స్ప్లిట్) ఇది జరుగుతుంది. విభజనకు రికార్డ్ తేదీని సకాలంలో ప్రకటించనున్నారు. అలాగే వారెంట్ల మార్పిడి తర్వాత 8,00,000 ఈక్విటీ షేర్లను కేటాయించడానికి బోర్డు ఆమోదం తెలిపింది. వీటిలో 3,00,000 షేర్లను డేవిష్ క్లోతింగ్ ప్రైవేట్ లిమిటెడ్, 5,00,000 షేర్లను సింగిల్ పాయింట్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్‌కు చేర్చారు. టైటాన్ ఇంటెక్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జమీర్ అహమ్మద్ కొట్టాల మాట్లాడుతూ 'షేర్ క్యాపిటల్ విస్తరణ, స్టాక్ స్ప్లిట్, ఏఐ-ఆధారిత త్రీడీ విద్యా సాంకేతికతలలో పెట్టుబడులు వంటి వ్యూహాత్మక చొరవలతో కలిపి త్రైమాసిక పనితీరు దీర్ఘకాలిక వాటాదారుల విలువతో పాటు సాంకేతిక నాయకత్వాన్ని సృష్టించడంపై బలమైన దృష్టిని ప్రతిబింబిస్తుందన్నారు. అదనంగా, కంపెనీ రూ. 2026 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో దాని మార్గదర్శక ప్రాజెక్ట్ 'త్రీడీ డిస్ప్లే అండ్ ఏఐ-ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ ప్లాట్‌ఫామ్' కోసం ఆర్ అండ్ డీ వ్యయంలో 4.5 కోట్లు. ఈ చొరవ ఏఆర్/వీఆర్ కంటెంట్ డెవలప్‌మెంట్, గ్లాసెస్-ఫ్రీ త్రీడీ డిస్ప్లేలు, ఏఐ- పవర్డ్ గెస్చర్ కంట్రోల్ సిస్టమ్‌లు.. ఇంజినీరింగ్, మెడికల్, వృత్తితో పాటు సైన్స్ ఎడ్యుకేషన్ రంగాలకు ఉపయోగపడే పాఠ్యాంశాలతో త్రీడీ సిమ్యులేషన్ లైబ్రరీల అభ్యాస పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టనుంది. టైటాన్ ఇంటెక్ ఈ ప్రాజెక్ట్‌లో 2026 ఆర్థిక సంవత్సరంలో రూ. 10%-%15 కోట్ల పెట్టుబడులను ప్లాన్ చేస్తుంది. 2027 ఆర్థిక సంవత్సరం నుంచి ఏడేళ్ల రుణ విమోచన కాలం ఉండనుంది.

## ఫామ్‌హౌస్‌లో అమ్ముడుపోలే

### మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సంచలన వ్యాఖ్యలు



**నాగర్ కర్నూలు,ఆగస్ట్ 6:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏం ఆదేశిస్తే అదే తాను చేశానని బీఆర్ఎస్‌ను వీడిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆ పార్టీపై సంచలన వ్యాఖలు చేశారు. పేదరిక నిర్మూలన.. ప్రజల పక్షమే తన పంతమని పేర్కొన్నారు. తనకు.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అది నాయకత్వం నుంచి పిలుపు వచ్చిందన్నారు. కానీ తన వాయిస్ ప్రజల పక్షాన బతికి ఉండాలంటే.. స్వేచ్ఛ ఉన్న పార్టీ తనకు కావాలని పేర్కొన్నారు. తొందరలో తన దారి ఏమిటో నిర్ణయిస్తానని స్పష్టం చేశారు. బుధవారం నాగర్ కర్నూలులో గువ్వల బాలరాజు విలేకర్లతో మాట్లాడుతూ.. అసమర్థ నాయకత్వం కుట్రలు చేసి తనను ఓడించిందంటూ బీఆర్ఎస్ పార్టీపై మండిపడ్డారు. అన్యాయాన్ని ఎదిరించే పాత్రను ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ పోషించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలకు కష్టకాలంలో పార్టీ అధినాయకత్వం అండగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ప్రజలు ఏమి ఆశిస్తున్నారో అది చేయకుండా.. అధికార, ప్రతిపక్ష పార్టీలు మాటల యుద్ధం చేసుకుంటున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జీబీఆర్ రూ. 100 కోట్లకు అమ్ముడు పోలేదని స్పష్టం చేశారు. గువ్వల బాలరాజు అంటేనే ఒక సెన్సేషన్.. జీబీఆర్ ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడకూడదంటే ఒప్పుకోడంటూ తన అభిప్రాయాన్ని ఈ సందర్భంగా కుండ బద్దలు కొట్టారు. తనతో కలిసి రవాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. మరోవైపు.. గువ్వల బాలరాజు ఆడియో అంటూ ఒక కథనం మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అదీకాక మరికొద్ది రోజుల్లో భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకోనున్నారన ప్రచారం సాగుతోంది. ఆయనతో పార్టీ బీఆర్ఎస్ పార్టీని వీడిన మాజీ ఎమ్మెల్యేలు ఇద్దరు సైతం గువ్వల బాలరాజు బాటలోనే నడవనున్నారనే ఒక చర్చ సైతం సాగుతోంది.

## భారత్‌పై మరోమారు ట్రంప్ బాంబు

### అదనంగా మరో 25శాతం ససుంకాల విధింపు

### ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై అధ్యక్షుడి సంతకం



**వాషింగ్టన్, ఆగస్ట్ 6:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబు పేల్చారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్‌పై మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధించారు. దీంతో భారత్ నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 50 శాతం సుంకం వర్తించనుంది. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా అన్నంత పనీ చేశారు. రష్యా నుంచి ప్రత్యక్షంగా, పరోక్షంగా చమురు కొనుగోళ్లు జరుపుతున్నందునే ఈ టారిఫ్ విధిస్తున్నట్లు- ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో ట్రంప్ స్పష్టంగా పేర్కొన్నారు. ప్రతీకార సుంకాల్లో భాగంగా ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రానుండగా.. కొత్తగా విధించిన 25 శాతం అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి వర్తింపజేస్తున్నట్లు ట్రంప్ తన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు. ఒకవేళ ఈ సుంకాలకు ప్రతీకారంగా భారత్ ఏదైనా సుంకాలు వడ్డించాలని ప్రయత్నిస్తే ఈ టారిఫ్‌లను అధ్యక్షుడు సవరించొచ్చని వైట్‌హౌస్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడంలో ఒక్కో దేశాన్ని తన దారికి తెచ్చుకునే ఎత్తుగడలో భాగంగా ట్రంప్ ఇప్పటికే పలు దేశాలపై సుంకాలు విధించారు. తాజాగా రష్యా చమురును కొనుగోళ్లను నిలిపివేయలేదన్న కారణంతో భారత్‌పై ఏకంగా 50 శాతం టారిఫ్ మోపారు. దీంతో చైనా తర్వాత ఆసియాలో అత్యధిక టారిఫ్‌లు ఎదుర్కొంటు-న్న దేశంగా భారత్ నిలిచింది. ప్రస్తుతం చైనా ఉత్పత్తులపై 51 శాతం సుంకం అమెరికా విధిస్తోంది. మలేసియాపై 25 శాతం, శ్రీలంకపై 30, వియత్నాంపై 20 శాతం, ఇండోనేసియాపై 19 శాతం చొప్పున ట్రంప్ టారిఫ్ విధించారు. వాణిజ్య ఒప్పందంలో భాగంగా జపాన్‌పై 15 శాతం టారిఫ్ ప్రకటించారు. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రతీకార సుంకాల్లో భాగంగా ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రానుండగా.. కొత్తగా విధించిన 25 శాతం అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి వర్తింపజేస్తున్నట్లు- ట్రంప్ తన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు.

## బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 6:** కులగణన ఆధారంగా సామాజిక న్యాయం కోరుతున్నామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దిల్లీలో తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బీసీ ధర్నాపై ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదించాలనే డిమాండ్‌తో ధర్నా జరిగినట్లు చెప్పారు. కాంగ్రెస్ మహాధర్నాకు రాష్ట్రపతి స్పందిస్తారని ఆశిస్తున్నా. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు అవుతుంది. ఈ పోరాటం కేవలం తెలంగాణ కోసమే కాదు.. దేశంలోని అణగారిన వర్గాలందరి కోసం. ఈ ధర్నాకు హాజరైన ఇండియా కూటమి నేతలకు ధన్యవాదాలని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## తెలంగాణ రిజర్వేషన్ పోరాటానికి మా మద్దతు

### మహాధర్నాకు హాజరై సంఘీభావం ప్రకటించిన కనిమొళి

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 6:** బీసీ రిజర్వేషన్లు పెంపుకోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి డీఎంకే మద్దతు ఇస్తోందని ఆ పార్టీ ఎంపీ కనిమొళి అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ కోటా కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర జరుగుతోన్న మహాధర్నాకు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన కనిమొళి.. రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు అన్ని స్థాయిల్లో తమ మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఈ పోరాటంలో తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్‌కు డీఎంకే మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ ఒక పెద్ద తప్పును సరి చేస్తోందన్నారు. బీజేపీ పాలిత రాష్టాల్లో కేంద్రం అభివృద్ధిని అడ్డుకుంటోందని విమర్శించారు. ప్రజల యోగక్షేమం కోసం తాము ఎల్లప్పు దూ మద్దత్తుగా ఉంటామన్నారు. రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు కనిమొళి.. తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని చెప్పారు. పెరియార్ కాలం నుంచి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ ఉందన్నారు. దేశంలో పోరాటం చేసి రిజర్వేషన్లు పెంచుకున్న ఏకైక రాష్ట్రం తమిళనాడు అని తెలిపారు. పార్లమెంటు-లో కూడా ఈ అంశంపై తెలంగాణ ఎంపీలు చేసే పోరాటానికి డీఎంకే మద్దతు ఉంటుందన్నారు.

## గాంధీ కుటుబాన్ని పొగడడానికే బీసీ ధర్నా

### జంతర్‌మంతర్ ధర్నాపై కిషన్ రెడ్డి ఎద్దేవా

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 6:** జంతర్‌మంతర్‌లో కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రాజకీయంగా ఎదురవుతున్న ఒత్తిడిని తట్టుకునేందుకు.. గాంధీ కుటుంబం అనుగ్రహం పొందాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ సభ పెట్టుకున్నారని ఆరోపించారు. ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న బీసీ ధర్నాపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి 31 నిమిషాల ప్రసంగంలో.. 50 శాతం కంటే ఎక్కువ సమయం రాహుల్, సోనియా జపం చేయడానికే సరిపోయిందని కిషన్ రెడ్డి విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారు.. దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ దే అని ఆయన ఉద్ఘాటించారు. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలని హితవు పలికారు. ప్రధాని నరేంద్ర మోదీని రేవంత్ రెడ్డి విమర్శిస్తే.. అది ఆకాశం మీద ఉమ్మేయడమే అని కిషన్ రెడ్డి విర్శించారు. సీఎం రేవంత్‌కు బీసీలకు సాధికారత కల్పించే విషయంలో చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. తెలంగాణలో ధర్నా చేస్తే.. ఎవరూ పట్టించుకోరని.. ఢిల్లీకి వచ్చి పగటివేషాలు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ముస్లింలతో కూడిన బీసీ రిజర్వేషన్లను బీజేపీ అంగీకరించదని తేల్చి చెప్పారు.



# బీసీలపై కాంగ్రెస్‌ది దొంగ ప్రేమ

- 50ఏళ్ల పాలనలో బీసీలకు ఎనలేని నష్టం
- కేంద్ర మంత్రి బండిసంజయ్



**హైదరాబాద్, ఆగస్టు6 :** 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా బీసీలను పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయా?.. సీఎంను చేసిన లెక్కలు ఉన్నాయా ఉంటే చెప్పాలని కేంద్ర మంత్రి బండిసంజయ్ ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని ఆరోపణలు చేశారు. ఇది కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదని.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనేనని విమర్శలు చేశారు. బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా పదిశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్ర చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఢిల్లీ వేదికగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీ ముసుగులో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని క్లారిటీ ఇచ్చారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు బండి సంజయ్. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? అని నిలదీశారు. తెలంగాణ కేబినెట్, నామినేటెడ్ పదవుల్లో ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా? అని సవాల్ విసిరారు. లోక్‌సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో సమాధానమివ్వగలరా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీనా బీసీల గురించి తమకు నీతులు చెప్పేది? అని నిలదీశారు. బీసీని ప్రధాని చేసిన ఘనత బీజేపీదేనని ఉద్ఘాటించారు బండి సంజయ్. 27మంది బీసీ కేంద్రమంత్రులను, అనేక రాష్ట్రాలకు బీసీ సీఎంలను నియమించిన ఘనత బీజేపీదేనని బండి సంజయ్ కేంద్రంపై నెపం మోసిందని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల నుంచి కాంగ్రెస్ నేతలు తప్పుకోవాలనుకుంటున్నారని ధ్వజమెత్తారు. యూపీ, బెంగాల్, బిహార్ తరహాలో తెలంగాణలోనూ కాంగ్రెస్ కనుమరుగవడం తథ్యమని బండి సంజయ్ హెచ్చరించారు. ఈరోజు న్యూఢిల్లీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందే తప్పా బీసీల కోసం కానేకాదని స్పష్టం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్‌పై కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శించారు. మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్‌ను అమలు చేయాలనుకుంటోందని విమర్శించారు. బీసీలను ఘోరంగా మోసం చేస్తోంది. అందుకే కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని బండి సంజయ్ ఆక్షేపించారు.

# ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో ధర్నాలు

- కాంగ్రెస్‌పై కవిత ఘాటు విమర్శలు



**హైదరాబాద్, ఆగస్టు 6:** బీసీల రిజర్వేషన్ల బిల్లు కోసం ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా పేరుతో నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి వట్టిగా ధర్నాలు చేయడం కాదని విమర్శలు చేశారు. బుధవారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో జాగృతి జెండాను కవిత ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు ఇచ్చే 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింలు ఉండవద్దని ముందు నుంచి బండి సంజయ్ మాట్లాడుతునే ఉన్నారని చెప్పుకొచ్చారు. బీజేపీ బీసీలను మోసం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతి ఒక్క పార్టీతో జై తెలంగాణ అనిపించామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. బీసీల కోసం తాము హైదరాబాద్‌లో 72గంటల పాటు దీక్ష చేశామని ఉద్ఘాటించారు. కోర్టు నుంచి తమకు పర్మిషన్ రాలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో దొంగ దీక్షలు చేయడం కాదని, నిజమైన దీక్షలు చేయాలని హితవు పలికారు ఎమ్మెల్సీ కవిత. జాగృతిలోకి వచ్చేందుకు చాలామంది రెడీగా ఉన్నారని.. తమకు అన్నివర్గాల మద్దతు వస్తోందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీల కోసం కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు చిత్తశుద్ధితో పని చేయటం లేదని మండిపడ్డారు. బీసీల కోసం జాగృతి కార్యచరణ సిద్ధం చేస్తుందని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్లపై బండి సంజయ్ మాట్లాడకపోతేనే విచిత్రమని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, అన్ని పార్టీల నాయకులకు లేఖలు రాయాలని సూచించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ తీసుకొని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకొని వెళ్లాలనీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చెప్పినట్లుగా, వారి బాటలో తెలంగాణ జాగృతి ముందుకు వెళ్లిందని ఉద్ఘాటించారు. జయశంకర్ సార్ ఆలోచనలను తూచా తప్పకుండా పాటించామని చెప్పుకొచ్చారు. తెలంగాణ చూడకుండానే జయ శంకర్ సార్ దూరం అయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా జాగృతి ఫౌండేషన్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. సామాజిక తెలంగాణ కోసం పాటుపడాలని జయశంకర్ సార్ అనేక సార్లు చెప్పారని గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్నివర్గాల వారికి సమన్యాయం జరగాలని జయశంకర్ సార్ చెప్పే వారని పేర్కొన్నారు.



# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ జగిత్యాల ఆర్టీఏ

**జగిత్యాల, ఆగస్టు 6:** తమ విధులను సక్రమంగా నిర్వర్తించటానికి కొందరు అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు పక్కా వల పన్ని ఓ అధికారిని పట్టుకున్నారు. మరికొద్ది రోజుల్లో పదవీ విరమణ చేయబోతున్న ఓ జిల్లా అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీ చిక్కారు. జగిత్యాల జిల్లాలో జరిగిన ఘటన వివరాలు.. జిల్లా రవాణాశాఖాధికారి భద్రునాయక్ ఈనెల 31న రిటైర్‌మెంట్ కాబోతున్నారు. అయితే పట్టుకున్న జేసీబీని విడిచిపెట్టేందుకు శశిధర్ అనే వ్యక్తి అధికారిని ఆశ్రయించాడు. ఇద్దరి మధ్య చివరకు రూ. 22వేలు లంచంగా తీసుకునేందుకు డీటీవో అంగీకారం చేసుకున్నాడు. బుధవారం జగిత్యాల రవాణాశాఖ కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేశారు.


# రైల్వేస్టేషన్ల పరిధిలో బ్యాటరీ స్వాపింగ్ కేంద్రాలు



- ఇండోఫాస్ట్ ఎనర్జీతో చేతులు కలిపిన భారతీయ రైల్వే
- హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్లలో కేంద్రాలు
- 25 రైల్వేస్టేషన్లలో 80 కేంద్రాల ఏర్పాటు

**హైదరాబాద్, ఆగస్టు 6:** దేశంలో ప్రముఖ బ్యాటరీ స్వాపింగ్ ప్రొవైడర్ ఇండోఫాస్ట్ ఎనర్జీతో భారతీయ రైల్వేశాఖ చేతులు కలిపింది. ఇంధన దిగ్గజమైన ఇండియన్ ఆయిల్, సుస్థిర మొబిలిటీ సంస్థ అయిన సన్ మొబిలిటీలతో 50–50 జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసి హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్లలోని కీలక రైల్వేస్టేషన్ల వద్ద అత్యాధునిక బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ భాగస్వామ్యం కింద ఇప్పటికే 25 రైల్వేస్టేషన్ల పరిధిలో మొత్తం 80 స్వాపింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. వీటిలో 56 స్వాపింగ్ స్టేషన్లు సికింద్రాబాద్ డివిజన్‌లో, మరో 24 హైదరాబాద్ డివిజన్‌లో ఉన్నాయి. రాబోయే మూడు నెలల్లో ఇంకో 40 స్వాపింగ్ స్టేషన్లనూ ఏర్పాటు కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛ ఇంధన మిషన్‌కు తోడ్పాటు అందించి, విద్యుత్ వాహనాల వాడకాన్ని మరింత ప్రోత్సహించేందుకు ఈ చొరవ ఎంతగానో ఉపయోగపడనుంది. ప్రయాణికులు, వ్యాపార కోణాల్లో ఎలా చూసినా ఈ స్వాపింగ్ స్టేషన్లు రోజువారీ అవసరాలను తక్షణం తీర్చడమే కాకుండా.. స్వచ్ఛమైన, హరిత భవిష్యత్తును అందించడానికి మార్గం సుగమం చేస్తాయి. దక్షిణ మధ్య రైల్వేలో ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలు చేయడం ద్వారా ఇతర డివిజన్లు కూడా ఈ మార్గంలో పయనించే అవకాశం ఉంది. వ్యూహాత్మకంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఉన్న ఈ స్వాపింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం, నిర్వహించడం రెండు పనులూ ఇండోఫాస్ట్ ఎనర్జీయే చూసుకోనుంది. రాబోయే మూడేళ్లలో 40 నగరాల్లో 10వేల స్వాపింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నది ఇండోఫాస్ట్ ఎనర్జీ లక్ష్యం. తద్వారా మెరుపువేగంతో 10 లక్షల మంది ఈవీ వాడకం దారులు తమ బ్యాటరీలను మార్చుకుని చక్కగా వెళ్లిపోవచ్చు. ఈ సందర్భంగా ఇండోఫాస్ట్ ఎనర్జీ సీఈఓ అనంత్ బద్జాత్య మాట్లాడుతూ 'హైదరాబాద్ నగరంలోని మా ఆపరేషనల్ స్టేషన్లు ఇప్పటికే చివరి మైలు కనెక్టివిటీని ప్రోత్సహిస్తూ డెలివరీ సేవలకు సాధికారత అందిస్తూ ఈ రంగానికి ప్రాణవాయువులా నిలిచింది. బ్యాటరీ స్వాపింగ్‌కు విపరీతంగా పెరుగుతున్న డిమాండ్ పట్టణాల్లోని మా కేంద్రాల్లో సుస్థిర మొబిలిటీ పరిష్కారాలను అందరికీ అందుబాటులోకి తేవాల్సిన అవసరాన్ని చెబుతోంది. ఈ పరిమాణాత్మక ప్రయాణంలో ఇప్పుడు భారతీయ రైల్వేశాఖతో భాగస్వామ్యం పొందడం మాకు గర్వకారణం' అన్నారు. దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) ఆర్. గోపాలకృష్ణన్ మాట్లాడుతూ 'మా మౌలిక సదుపాయాలు, ఆపరేషన్ల ద్వారా సుస్థిర ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి భారతీయ రైల్వేశాఖ కట్టుబడి ఉంది. దక్షిణ మధ్య రైల్వేతో తొలిసారిగా ఇండోఫాస్ట్ ఎనర్జీతో కుదిరిన ఈ భాగస్వామ్యం స్వచ్ఛమైన, సమర్థమైన రవాణా వ్యవస్థను అందించడంలో మంచి ముందడుగు. మా ప్రాంగణాల్లోనే బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులు మరింత సులభంగా, వేగంగా, హరిత ప్రయాణంతో ఇంటికి వెళ్లగలరు. ఇది కర్బన ఉద్గారాలను తగ్గించడంతో పాటు స్టేషన్ పరిసరాల్లో రద్దీని అరికడుతుంది' అని పేర్కొన్నారు.

# మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే : జగదీశ్‌రెడ్డి



**సూర్యాపేట, ఆగస్టు6 :** వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, కేసీఆరే మళ్లీ సీఎం అవుతారని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం నివేదిక, ఢిల్లీలో కాంగ్రెస్ బీసీ ధర్నాపై మాజీమంత్రి జగదీష్ రెడ్డి స్పందించారు. అది కాళేశ్వరం కమీషన్ రిపోర్ట్ కాదు.. కాంగ్రెస్, బీజేపీల ఆరోపణల చిట్టా అని విమర్శించారు. అసలు కమీషన్ రిపోర్ట్ తొక్కిపెట్టి కాంగ్రెస్ సొంత కథలు అల్లుతోంది. కాళేశ్వరమే తెలంగాణాకు జీవ ధార. మళ్ళీ కేసీఆర్ వస్తాడు కాళేశ్వరం నీరు అందిస్తారు. మోదీ, చంద్రబాబు డైరెక్షన్‌లో కేసీఆర్‌ను బద్నాం చేయాలని కుట్ర చేస్తున్నారు. కాళేశ్వరం నివేదిక పేరుతో కాంగ్రెస్ మోసపూరిత ప్రచారం చేస్తోంది. కాళేశ్వరం నీళ్ళ కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు పోరాటానికి సిద్ధమౌతున్నారు. బనకచర్ల కోసమే కాళేశ్వరాన్ని పండబెడుతున్నారు. కాళేశ్వరం కుట్రలపై శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని జగదీశ్ రెడ్డి తేల్చిచెప్పారు. అరెస్టులు ఉండొచ్చని చిల్లర ప్రచారం చేస్తున్నారు.. ఈ బెదిరింపులకు భయపడేది లేదు. స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే కాంగ్రెస్ చిల్లర ప్రయత్నం చేస్తోంది. డైవర్షన్ పాలిటిక్స్‌తో విషప్రచారం చేసి మరోసారి ప్రజల్ని మోసం చేయాలని కాంగ్రెస్ చూస్తుంది. బీసీ రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తుంది. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో ఓట్లు వేయించుకుని జంతరమంతర్ వద్ద ధర్నా పేరుతో కాంగ్రెస్ పార్టీ వేషాలు వేస్తుంది. అన్ని రంగాల్లో కాంగ్రెస్ విఫలమై కప్పిపుచ్చుకునేందుకు నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు.

# వేధింపుల కేసులో రేవణ్ణ పిటిషన్



**బెంగుళూరు, ఆగస్టు 6:** జేడీయూ ఎంపీ, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణను లైంగిక వేధింపుల కేసు నుంచి బయటపడేసేందుకు అతడి తండ్రి, జేడీయూ ఎమ్మెల్యే హెచ్‌డీ రేవణ్ణ అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. తన కుమారుడిపై నమోదైన లైంగిక వేధింపుల కేసును కొట్టివేయాలంటూ కర్ణాటక హైకోర్టులో పిటిషన్ వేశాడు. పని మనిషిని లైంగికంగా వేధించాడనే ఆరోపణలతో హసన్ జిల్లాలోని హొలెనరసిపుర పోలీస్‌స్టేషన్‌లో ప్రజ్వల్ రేవణ్ణపై కేసు నమోదైంది. దాంతోపాటు అతడిపై మరో మూడు లైంగిక వేధింపుల కేసులు కూడా నమోదయ్యాయి. వాటిలో ఒక కేసులో ఇటీవల ప్రజాప్రతినిధుల కోర్టు ప్రజ్వల్‌ను దోషిగా తేల్చింది. అతడికి జీవితఖైదు కూడా విధించింది. ఈ నేపథ్యంలో హొలెనరసిపుర పీఎస్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని హెచ్‌డీ రేవణ్ణ హైకోర్టును ఆశ్రయించారు.

# రాష్ట్ర సాధనే ఊపిరిగా బతికిన జయశంకర్‌సార్

## ఆయన సేవలను ఎప్పటికీ వెలకట్టలే: హరీశ్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 6:** జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా, ఏకైక ఎజెండాగా బతికిన మహనీయుడు జయశంకర్ సార్ అని మాజీ మంత్రి హరీశ్‌రావు కొనియాడారు. ఆయన తెలంగాణ రాష్ట్ర సాధనకు చేసిన కృషి ఎప్పటికీ వెలకట్టలేమని పేర్కొన్నారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ప్రతీక, తెలంగాణ ముద్దుబిడ్డ, సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. భవిష్యత్ తరాలకు జయశంకర్ స్ఫూర్తిని అందించాలనే ఉద్దేశంతో వారి జీవిత విశేషాలను పాఠ్యపుస్తకాల్లో మాజీ సీఎం కేసీఆర్ చేర్పించారని గుర్తుచేశారు. అగ్రికల్చర్ యూనివర్సిటీ, భూపాలపల్లి జిల్లాలకు వారి పేరు పెట్టడంతో పాటు, ఏటా ఆయన జయంతి, వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేలా నిర్ణయించారని తెలిపారు. జయశంకర్ సార్.. ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని వారి మార్గంలో పయనించడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## మహిళా ప్రతినిధి పట్ల పోలీసు చర్యలు బాధాకరం : హరీశ్‌రావు

కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు రోజురోజుకు దిగజారిపోతున్నాయని, మొట్టమొదటి మహిళా హోంమంత్రి, సీనియర్ శాసన సభ్యురాలు అయిన సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ మహిళా సభ్యురాలి పట్ల ఇంత కర్కశంగా, అవమానకరంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా? మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడడం దుర్మార్గమన్నారు. సబితపై అనుచితంగా, అమర్యాదగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని కోరారు.





ప్రభాత
# నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## ట్రంప్ విపరీత ధోరణలకు
# సవాల్ విసరాలి

సంపాదకీయం

ట్రంప్ విపరీత ధోరణి ప్రపంచానికి పెను సవాల్ కానుంది. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు చూస్తుంటే అమెరికాకు గులాంగిరీ చేయాలన్న ధోరణి కనిపిస్తోంది. వివిధ దేశాలపై అక్కసు వెళ్లగక్కడం, విపరీతంగా సుంకాలు విధించడం, మేం చెప్పినట్లుగానే నడచుకోవాలనడం, ఫలానాదేశంతో వాణిజ్యం చేయవద్దు, అమెరికా వచ్చే విద్యార్థులపై ఆంక్షలు పెట్టడం వంటివన్నీ పిచ్చోడి చేతిలో రాయిలా ఉన్నాయి. ఇంత దారుణంగా గతంలో ఏ రాజ్యాధినేతా వ్యవహరించలేదు. ఎవరు ఎవరితో వ్యాపార్యం చేయాలో నిర్ణయించ డానికి ట్రంప్ ఎవరు. మార్కెట్లో సరుకులు ఎక్కడ కొనాలన్నది ట్రంప్ ఆదేశిస్తే ఎలా? ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది. తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. వ్యాపారా, వాణిజ్య పరంగా ఆయా దేశాలకు ఉన్న స్వేచ్ఛ ఇది. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయించజాలదు. అమెరికా ఆధిపత్య ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించి ఉ ండవచ్చు. దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. అమెరికా బెదిరింపులకు అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలకు లొంగకుండా గొంతెత్తాలి! అమెరికాను బ్యాన్ చేసే దాకా పోరాడాలి. ఇదే సందర్భంలో నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు. రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్న హక్కు ఏమిటి. ఇలాంటి పెడ ధోరణులను సహించడం సరికాదు. ఆదిలోనే తుంచేయాలి. అంతేనా అంటే మనతో శతృత్వం పెంచుకున్న పాక్‌ను చేరదీయడం, దానికి ఆయుధ సంపత్తిని, ఆయిల్‌ను పంపడం, ఆర్థిక సాయం చేయడం పాముకు పాలు పోసి పెంచడం తప్ప మరోటి కాదు. అమెరికాలో ట్విన్ టవ్స్ కూల్చివేతను ట్రంప్ మరచినట్టు ఉన్నాడు. పాక్‌ను పెంచి పోషిస్తున్న ట్రంప్‌కు గుణపాటం తప్పదు. ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే– అమెరికా నుంచి ఈ తరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలిం పులూ, ఒత్తిళ్లలో అర్థమేమిటన్నది విశ్వేషించాలి. ఇలాంటి ధోరణులపై భారత్ తక్షణం స్పందించాలి. ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉ ంటుందో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతెన్నులను పరికిస్తే అర్థమవుతుంది. ట్రంప్‌ను మోసిన ఎలాన్ మస్క్‌నే మోసం చేసిన ఘనుడు ట్రంప్. ఎన్నికల ముందు మస్క్‌తో దోస్తానా కట్టి డబ్బులు ఖర్చు పెట్టించి ఇప్పుడు మస్క్‌కే మస్కా కొట్టాడంటే ట్రంప్ ఎంతటి ద్రోహియో అర్థం చేసుకోవాలి. తాను అనుకుంటున్నట్టుగా ప్రపంచాన్ని నడిపించాలని అనుకుంటున్నాడు. అందుకే సుంకాలతో బెదరిస్తూ.. కర్రపెత్తనం చెలాయించాలని చూస్తున్నట్లుగా ఉంది. దీనికి ప్రపంచ దేశాలు ఏకమై ఎదురుదాడికి దిగాలి. నిజానికి భారత్ గట్టిగా పిలుపునిస్తే ఎక్కడో పడిపోతాడు. రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ పేట్రేగుతున్న తీరును మొగ్గలోనే తుంచేయాలి. అధిక సుంకాలు విధిస్తానని గత ఏప్రిల్‌లోనే ఇండియా, చైనా, బ్రెజిల్, మెక్సికో, కెనడా సహా 30 దేశాలను బెదిరించిన ట్రంప్ చైనా తదితర దేశాల నుంచి ఎదురు సుంకాలు గొంతెత్తటంతో– అమలుకు 90 రోజులు గడువంటూ మిన్నకున్నాడు. ఒకపక్క ఇండియా – అమెరికా మధ్య చర్చలు జరుగుతుండగానే– మన ఎగుమతులపై 25 శాతం సుంకాలను విధించటం, ఇది ఆగస్టు 1 నుంచే అమల్లోకి వస్తుందంటూ ఏకపక్షంగా ప్రకటించటం అమెరికా ఆధిపత్య ధోరణికి, ట్రంప్ అహంకార వైఖరికి నిదర్శనంగా చూడాలి. ఏదోవిధంగా మనదేశంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, తమ వాణిజ్య ప్రయోజనాలను సాధించాలన్నది అమెరికా వ్యూహంగా ఉన్నట్లుగా ఉంది. అయితే ట్రంప్ పెడధోరణిని అక్కడి ప్రజలే సహించడం లేదు. దీనికి భారత్ నుంచి సరైన, దీటైన సమాధానం ఇవ్వటం చాలా అవసరం. అవసరమైతే అన్నదేశాలను కూడగట్టాలి. ట్రంప్ తెంపరితనాన్ని ఎండగట్టాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదం తలకెత్తుకున్న ట్రంప్... ముంచుకొస్తున్న ఆర్థికమాంద్యం నుంచి తప్పించుకోవటానికి అధిక సుంకాలు విధించటం, యుద్ధ భయాలను పెంచటం ఓ గొప్ప పరిష్కారంగా ఎంచుకొని ఆ దిశగా పావులు కదుపుతున్నాడు. ఇది సహించాల్సిన అవసరం లేదు. విస్తారమైన వ్యాపార అవకాశాలు ఉ ండడంతో మనదేశంలోకి తమ వ్యవసాయ, డైరీ ఉత్పత్తులతో ముంచెత్తాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెస్తోంది. మోడీ ప్రభుత్వం ఆ ఒత్తిళ్లకు తలొగ్గి, ఇప్పటికే లక్షల కోట్ల విలువైన ఆయుధాల కొను గోలుకు, చమురు దిగుమతికి అంగీకరించింది. మరింత వాణిజ్య చొరబాటుకు ట్రంప్ పరివారం మంత్రాంగం నడుపుతోంది. వ్యవసాయ, పాల ఉత్పత్తులు, ఔషధ రంగాల్లోకి తన కార్పొరేట్ తాబేదార్లను దించాలని ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగంతోనే తీవ్ర ఒత్తిళ్లకు, పెత్తందారీ పోకడలకు దిగుతోందని అర్థం చేసుకోవచ్చు. వీటికి తలొగ్గకుండా మేకిన్ ఇండియా అంటున్న మోడీ గట్టిగా స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి.నిలబడి కొట్లాడాలి. మనదేశంలో మన వస్తువులే వాడితే ప్రపంచ దేశాల పెత్తనం ఉండదు. ట్రంప్ తలనొప్పి ఉండదు. భారత టెక్కీలు అమెరికా వీడితే మన పవర్ ఏమిటో తెలుస్తుంది.

# 28మంది కేరళ పర్యాటకుల గల్లంతు

- దాదాపు 413 మంది యాత్రికులను రక్షించిన రెస్క్యూ బృందం
- ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తుతున్న వరదలు



**డెహ్రాడూన్, ఆగస్ట్ 6:** ఆకస్మిక వరదలతో ఉత్తరాఖండ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. మంగళవారం ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశి జిల్లాలోని ధరాలి, సుఖీ గ్రామాలను వరదలు ముంచెత్తాయి. భారీ వర్షం కారణంగా మెరుపు వరద ధరాలి గ్రామాన్ని సగం తుడిచిపెట్టేసింది. కళ్ల ముందే ఇళ్లు, వాహనాలు కొట్టుకుపోయాయి. ప్రాణాలు రక్షించుకునేందుకు పరుగెత్తుతున్న వారిని వరద రాకాసిలా ముంచెత్తింది. దీంతో పదుల సంఖ్యలో జనాలు బురదలో కూరుకుపోయారు. ఇండ్లు, హోటళ్లను బురద ముంచెత్తింది. దాదాపు 25 హోటళ్లు కొట్టుకుపోయాయి. వరద కారణంగా ఇప్పటివరకు ఐదుగురు మరణించినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనలో కేరళకు చెందిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతు అయినట్లు తెలుస్తోంది. ఉత్తరకాశి నుండి గంగోత్రికి బయలుదేరుతున్న సమయంలో వారు చివరిసారిగా తమతో మాట్లాడారని.. ఇప్పుడు వారి ఫోన్లు పనిచేయడం లేదని పర్యాటకుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంఘటనాస్థలంలో ప్రస్తుతం భారత సైన్యం, సహాయక బృందాల నేతృత్వంలో సహాయక చర్యలు జరుగుతున్నాయి. వరదలతో కొట్టుకుపోయిన రోడ్లు, కూలిపోయిన వంతెనల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ధరాలి నుండి ఇప్పటివరకు 130మందికి పైగా ప్రజలను రక్షించారు. కేరళ పర్యాటక బృందం ఆచూకీ ఇంకా తెలియలేదు.

### చిక్కుకుపోయిన యాత్రికులు

హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఆకస్మిక వరదలు చుట్టుముడుతున్నాయి. ఉత్తరకాశీ జిల్లాలో జలవిలయం బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా హిమాచల్ ప్రదేశ్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. హిమాచల్ రాష్ట్ర వ్యాప్తంగా గతకొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. టాంగ్లింగ్ ప్రాంతంలో కురిసిన వర్షం కారణంగా కిన్నెర్ కైలాష్ యాత్ర మార్గంలో ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ వరదల్లో వందలాది మంది యాత్రికులు పర్వత మార్గంలో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. సాహసోపేతమైన ఆపరేషన్ చేపట్టారు. రోప్‌వే సాయంతో దాదాపు 413 మంది యాత్రికులను రక్షించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కాగా, రెండు రోజుల నుంచి హిమాచల్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు చాలాచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ కారణంగా దాదాపు 450 రోడ్లను అధికారులు మూసివేశారు. ముఖ్యంగా మండి జిల్లా అత్యంత ప్రభావితమైంది. ఇక్కడ దాదాపు 295 రోడ్లు మూసుకుపోయాయి. ఇక సిమ్లాలోని చక్కీమోర్ వద్ద కొండచరియలు విరిగిపడటంతో కీలకమైన చండీగఢ్–సిమ్లా జాతీయ రహదారిని అధికారులు మూసివేయాల్సి వచ్చింది. రాష్ట్రంలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉనా, కాంగ్రా, మండి, సిర్మోర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆ నాలుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ




**ఢిల్లీ, ఆగస్టు 6:** దేశ రాజధాని ఢిల్లీలో ఉమ్మడి కేంద్ర సచివాలయ ప్రాజెక్టు కింద మొత్తం 10 కార్యాలయ భవనాల నిర్మాణాన్ని 22 నెలల్లో పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రకటించింది. వాటిలో మొదటిదైన కర్తవ్య భవన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. సీసీఎస్–3గా పరిగణిస్తున్న కర్తవ్య భవన్‌లోకి కేంద్ర హోంశాఖ, విదేశీ వ్యవహారాల శాఖ, పెట్రోలియం శాఖలతోపాటు ప్రధానమంత్రికి ముఖ్య శాస్త్ర వ్యవహారాల సలహాదారు కార్యాలయాలు తరలివెళ్లనున్నాయి. 2019లో ప్రారంభించిన సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో సిద్ధమైన మొదటి భవనమిదే. ప్రస్తుతం శాస్త్రి భవన్, కృషి భవన్, నిర్మాణ్ భవన్, ఉద్యోగ్ భవన్‌లలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు సీసీఎస్ ప్రాజెక్టు కింద నిర్మితమయ్యే నూతన భవనాల్లోకి క్రమంగా మారిపోతాయి. అన్ని కార్యాలయాలు కొత్త భవనాల్లోకి మారిన తర్వాత పాత భవనాల కూల్చివేతకు టెండర్లు పిలువనున్నట్లు సమాచారం.

# ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి

- ఈసీకి సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరిపిన ఎన్నికల కమిషన్ ఈనెల 1న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. 65 లక్షల మందిని ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించింది. దీనిపై సుప్రీంకోర్టు బుధవారంనాడు ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలను ఆగస్టు 9వ తేదీలోగా తమకు సమర్పించాలని ఆదేశించింది. బిహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌ను అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ అనే ఎన్‌జీఓ గతంలో సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ముసాయిదా ఓటర్ల జాబితా అనంతరం మరోసారి కోర్టును ఆశ్రయించింది. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను ఇచ్చినప్పటికీ ఓటర్ల తొలగింపునకు కారణాలు చెప్పలేదని ఎన్‌జీపీ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తమ వాదనలు వినిపించారు. దీనిపై న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్, ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం స్పందిస్తూ, తొలగించిన ఓటర్ల జాబితా వివరాలు ఇప్పటికే రాజకీయ పార్టీలకు ఇచ్చినందున ఆ వివరాలను ఎన్‌జీవోకు కూడా అందించాలని ఈసీ తరఫు న్యాయవాదిని ఆదేశించింది. ప్రస్తుతం జాబితా వివరాలను అందిస్తుందని, ఆ తర్వాత కారణాలను వివరిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# ప్రధాని మోడీ చైనా పర్యటన ఖరారు

### ఆగస్టు 31 నుంచి రెండ్రోజుల పర్యటన



**న్యూఢిల్లీ,ఆగస్ట్ 6 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటన ఖరారైంది. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ.. రెండు రోజుల పాటూ చైనాలో ప్రధాని పర్యటించనున్నారు. అక్కడ టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఇక చైనా పర్యటన అనంతరం ప్రధాని మోదీ జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు. 2019 గాల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనా పర్యటకు వెళ్తుండటం ఇదే తొలిసారి. మరోవైపు భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల వేళ మోదీ చైనా పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది.

# సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోలు ఓకే

- రాజకీయ పోరాటాల కోసం కోర్టులను వాడొద్దు
- పిటిషనర్‌ను హెచ్చరించిన సుప్రీం కోర్టు






**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోను వినియోగించే విషయంలో సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది. ఇదే అంశంపై మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి భారీ ఊరట కల్పించింది. జులై 31న ఇచ్చిన తన ఉత్తర్వులో సంక్షేమ పథకాల్లో ప్రస్తుత, మాజీ ముఖ్యమంత్రుల ఫొటోలను ఉపయోగించకూడదని డీఎంకే ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్ అయిన ఏఐఏడీఎంకే నాయకుడు సీవీ షణ్ముగంకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్ వీ అంజరియాలతో కూడిన ధర్మాసనం రూ.10 లక్షల జరిమానా విధించింది. తమిళనాడు సంక్షేమ పథకాలలో ముఖ్యమంత్రి పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ సరికాదని, చట్టపరమైన ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. రాజ్యసభ సభ్యుడు సీవీ షణ్ముగం సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోలను వినియోగించకుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ మద్రాస్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన కోర్టు.. కొత్తగా తీసుకురానున్న సంక్షేమ పథకాల్లో ప్రస్తుతం జీవించి ఉన్న నాయకుల పేర్లు వాడొద్దని.. పథకాలపై ప్రచారం చేసుకునే సమయంలో మాజీ సీఎంల ఫొటోలు, పార్టీ జెండాలను ఉపయోగించకుండా నిషేధం విధించింది. దీన్ని సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారించిన సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఎన్నో రాష్ట్రాల్లో నాయకుల పేర్లతో పథకాలు ప్రవేశపెట్టారని.. దీనిపై ఎలాంటి న్యాయపరమైన నిషేధాజ్ఞలు లేవని ధర్మాసనం ఎదుట తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. పిల్ దాఖలు చేసిన పిటిషనర్‌పై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ విషయంలో పిటిషనర్‌కు ఆందోళన ఉంటే.. అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నేతలతో ఉన్న పథకాలను ఎందుకు సవాల్ చేయలేదని ప్రశ్నించింది. పలు పథకాలకు ప్రధాని, రాష్ట్రపతి, ప్రధాన న్యాయమూర్తుల ఫొటోలు ఉపయోగించుకోవచ్చని సుప్రీం గతంలో అనుమతి ఇచ్చిందని.. దేశవ్యాప్తంగా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని.. రాజకీయ పోరాటాల కోసం కోర్టులను వేదికలు చేసుకోవద్దంటూ హెచ్చరిస్తూ పిటిషనర్‌కు రూ.10లక్షల జరిమానా విధించింది.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం 7 ఆగస్టు 2025 కరీంనగర్ 5

# ఏసీబీకి చిక్కిన జగిత్యాల డీటీఓ



## పట్టుబడ్డ 'జేసీబీ' విడుదల కోసం రూ.40 వేలు డిమాండ్

## డ్రైవర్ ద్వారా రూ.22 వేలు తీసుకుంటుండగా పట్టివేత

**నేటి సాక్షి, జగిత్యాల (రాధారపు నర్సయ్య):** జగిత్యాల జిల్లాలో వరుసగా మరో అవినీతి అధికారి ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. జగిత్యాల డీటీవో భద్రునాయక్ బుధవారం రూ. 22,000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.. కోరుట్ల జేసీబీ యజమాని శశిధర్ ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. సరైన పత్రాలు లేవని శశిధర్ జేసీబీని సీజ్ చేసి, తన కారు డ్రైవర్ అరవింద్ ద్వారా రూ. 40 వేలు డిమాండ్ చేశారు. ౦ందు రోజుల క్రితం ప్రారంభ చెల్లింపుగా రూ. 13,000 తీసుకున్నాడు. బుధవారం జగిత్యాల జిల్లా రవాణా అధికారి బానోత్ భద్రు నాయక్‌ను అతని కార్యాలయంలో డ్రైవర్ బానోత్ అరవింద్ రూ. 22,000 లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డారు. ఈ మేరకు డీటీఓపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు.



## రూ.లక్షిస్తే వదిలేస్తా..



అర్ధరాత్రి దాటాక వాగు నుంచి ఇసుకను నింపుకొని వస్తున్న ట్రాక్టర్ ను డీటీఓ స్వయంగా వర్షం పడుతుండగా పట్టుకుంటాడు. రూ. 20 వేలు డిమాండ్ చేస్తాడు. డ్రైవర్ యజమానికి ఫోన్ చేస్తాడు.. ఎంతో కొంత 'బేరం' కుదుర్చుకుంటాడు. 'సచ్చినోడి పెళ్లికి వచ్చిందే కట్నం'గా పీక్కుని డ్రైవర్ ద్వారా జేబులో వేసుకుంటాడు. నిన్న లక్ష వసూలు చేశాను.. ఈ రాత్రి నువ్ బతికిపోయావ్ పో.! అని పంపించేస్తాడు.. ఇలా జిల్లావ్యాప్తంగా ఇష్టారీతిన 'వసూళ్లకు' తెగబడడం 'అక్రమ ఇసుక, మట్టి, మొరం' రవాణా దారులకు ఇబ్బందిగా అనిపించి ఏసీబీ అధికారులను ఆశ్రయించి, అడ్డంగా బుక్ చేయించారు.

# దొరికినకాడికి దోచేసుడే!

- ఆ 'డీటీఓ' ఆగస్టు 31కి ఉద్యోగవిరమణ
- 'దొరికినోడిని-దొరికినట్టు' పట్టుకున్న వైనం
- నో కేసు.. నో జరిమానా.. ఓన్లీ 'క్యాష్'..
- రోజుకు రూ.6 లక్షల వసూళ్లు
- ఈ క్రమంలోనే 'ఏసీబీ'కి పట్టుబడడంతో బయటకొస్తున్న 'డీటీఓ-అవినీతి లీలలు'
- కోరుట్ల 'ఎంవీఐ' వెహికల్‌కు నెంబరే ఉండదు!
- కోరుట్ల ఆర్టీసీ డిపోలో పట్టుబడుతున్న వాహనాలు ఏమవుతున్నాయి.
- ఇంత జరుగుతున్నా యథేచ్ఛగా ఇసుక, మొరం రవాణా

'జగిత్యాల డీటీఓ-భద్రూనాయక్' ఉద్యోగానికి ఆగస్టు 31 ఆఖరు రోజు. ఇంకేం ఈ చివరి రోజుల్లో దొరికిన కాడికి దోచుకుందామని 'మెగా ప్లాన్'కి శ్రీకారం చుట్టేశారు. జగిత్యాల జిల్లాలోని దాదాపు అన్ని ఇసుక, మొరం అక్రమదారులపై కాపుగాసి తన డ్రైవర్ అరవింద్ తో వసూళ్లకు తెగబడ్డాడు. రాత్రిపూట గస్తీ తిరగడం.. వేచి ఉన్న తిమింగలాల కంటపడడం.. దొరికిపోయిన వాహనాల యజమానులకు ఫోన్లు చేయడం.. ఎంతిస్తే అంత పట్టుకుపోవడం గడిచిపోయిన 10 రోజుల్లో నడిచింది. వసూళ్ల మొత్తం సంఖ్య పెరగడం. ఒత్తిడిలో ఏం చేస్తున్నామో.. ఏం మాట్లాడుతున్నామో.. ఎక్కడ మాట్లాడుతున్నామో తెలియకుండా వసూళ్లకు పాల్పడ్డారు. రోజుకు రూ.6 లక్షలు వసూలు చేసినట్టు ఏసీబీ అధికారుల ముందు వీడియో వాంగ్మూలం ఇవ్వడం అధికారులనే నివ్వెరపరిచింది. ఐపీఎల్ 2020 మ్యాచ్ లో ఆఖరి ఓవర్ లో 30 రన్ లు చేయాల్సి వస్తే.. ఎంత ఒత్తిడిలో 4లు.. 6లు కొట్టి.. ఆట మాంఛి రసపట్టులో 'వికెట్' కోల్పోయి టోర్నీ నుంచి నిష్క్రమించినట్టైంది జగిత్యాల డీటీఓ పరిస్థితి. ఆఖరి దినాల్లో అడ్డగోలుగా దోచుకుందామనుకుని అడ్డంగా బుక్కైపోయాడు.!

*- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)*

## ఆర్టీసీ డిపోలో పెట్టిన వాహనాలెక్కడ?

అక్రమంగా తరలిపోతున్న ఇసుక, మట్టి, మొరం ట్రాక్టర్లు, టిప్పర్లు, జేసీబీలను పట్టుకొని కోరుట్ల ఆర్టీసీ డిపోలో పెడుతుంటారు. వీటిని కోర్టులో జరిమానా కట్టి, తగు రశీదు చూపి యజమానులు తీసుకెళుతుంటారు. అయితే, వీటిని పోలీసులు.. రెవెన్యూ సిబ్బంది.. మైనింగ్ అధికారులు.. విజిలెన్స్ అధికారులు.. ఇలా ఎవరికంట్లో పడ్డా.. ఆ అక్రమరవాణా వాహనం విత్ మెటీరియల్ సహా 'డిపో'లో సేదదీరాల్సిందే.! కానీ, ఈ 'డిపోనే..'వసూళ్లకు అడ్డా'గా మారిందన్న ఆరోపణలు గుప్పుమన్నాయి. రాత్రిపూట గస్తీ తిరిగే ఈ 'అధికారులు' వారి బృందాలు.. డిపోకు తరలించడం.. పట్టుకున్న అధికారులతో పట్టుబడ్డ వాహన యజమానులు 'బేరాలాడుకుని' అడిగినదాంట్లో ఎంతో కొంత ముట్టజెప్పడం కొత్త దందాకు తెరలేపినట్టైందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు పొద్దున కేసు నమోదు కాబడడమో.. వెహికల్ సీజ్ చేయబడడమో. లేక కోర్టులో జరిమానా కట్టడమో జరగాలి. కానీ, ఈ నాలుగు విభాగాలకు సంబంధించిన అధికారుల్లో ఎవరు పట్టుకుంటున్నారో వారే పైవేవీ చేయకుండా 'రాత్రిపూటే-వసూళ్ల'కు పాల్పడి జేబులు నింపుకుని 'యథేచ్ఛ రవాణా'కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇలా ఎవరైనా అధికారులు ఆశించినట్టు ఇవ్వని వారిపై కేసులు.. సీజ్.. జరిమానా విధించడం లాంటివి జరుగుతున్నట్టు వినిపిస్తోంది. ఈ క్రమంలోనే 'కోరుట్లకు చెందిన ఓ జేసీబీ'ని పట్టుకున్న డీటీఓ 'డిమాండ్ చేసిన డబ్బు' తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. మరి, ఇతర అధికారులు పట్టుకున్న అక్రమ రవాణా వాహనాలు ఆర్టీసీ డిపోలో నుంచి ఎలా మాయమై'పోతున్న'యని ఏ అధికారులు విచారణ చేయాలో మరి.?



## యథేచ్ఛగా 'మొరం దందా'!

జిల్లాలో పోలీసు అధికారులు గట్టి నిఘా.. అర్ధరాత్రి పూట గస్తీ ముమ్మరం చేసినప్పటికీ..కొందరు 'అక్రమ రవాణా'ను మాత్రం ఆపడం లేదు.కారణం..? ఇదంతా 'కొందరు' అధికారులకు తెలిసే జరుగుతుందా.? లేక తెలియకుండా కన్నుగప్పి రవాణా చేస్తున్నారన్నది తెలియాల్సి ఉంది.!



## కోరుట్ల ఎంవీఐ కారుకు నెంబరేదీ?

నేటి సాక్షి, జగిత్యాల క్రైం (సల్ల మహేష్) : అది ద్విచక్ర వాహనం గానీ.. త్రీ వీలర్.. ఫోర్ వీలర్.. ఏదైనా సరే నిబంధనలకు విరుద్ధంగా ఉంటే 'ఎంవీఐ' అధికారులు పట్టేసుకుంటారు. అయితే, నియమ-నిబంధనలు చెప్పే 'కోరుట్ల-మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్' సొంత కారుకే 'నెంబర్' లేకపోవడం గమనార్హం! మరి.. ఈ సార్ ను ఎవరు పట్టుకుంటారు? శకునం చెప్పే బల్లి కుడితిలో పడ్డట్టు.. రేపటి రోజున 'ఈ-కోరుట్ల-ఎంవీఐ' సార్ ఏం చెబుతారో చూడాలి. ఏది ఏమైనా.. దొరికినోడే దొంగ. దొరకనంత వరకు అందరూ దొరలే!







ప్రజా నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..



# తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్

- సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- కలెక్టరేట్‌లో సారుకు ఘన నివాళి





**నేటి సాక్షి, సిరిసిల్ల//వేములవాడ:** జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, స్వరాష్ట్ర ఏర్పాటుకు అంకితం చేసిన గొప్ప విద్యా వేత్త ఆచార్య జయశంకర్ అని , వారి సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ గారి జయంతి పురస్కరించుకుని వారి చిత్ర పటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ నే తన ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనంగా నిలిచారన్నారు. ఆచార్య జయశంకర్ మన మధ్య లేనప్పటికీ.. మన అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్, డీపీఆర్వో వీ.శ్రీధర్, జిల్లా యువజన స్పోర్ట్స్ అధికారి రాందాస్, ఏడీ మైనింగ్ క్రాంతి కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాంచందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పోలీస్ కార్యాలయంలో..

తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పడమే కాకుండా.. ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొ. కొత్తపల్లి జయశంకర్ సార్ అని అదనపు ఎస్పీ చంద్రయ్య అన్నారు. ప్రొ.జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి అధికారులు, పోలీస్ సిబ్బందితో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు రమేష్,యాదగిరి,కార్యాలయ సూపరింటెండెంట్లు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



### జయశంకర్ సారుకు ఘన నివాళి

వేములవాడలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రొ. జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని ప్రిన్సిపల్ పీ. లక్ష్మీనారాయణ ఆదేశానుసారం కల్చరర్ ఇన్‌చార్జ్ గాలిపెల్లి చోళేశ్వర్ చారి ఆధ్వర్యంలో బుధవారం ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన జీవితాన్ని తెలంగాణ ప్రజానీకానికి అంకితం చేశారని, సారు సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల కోఆర్డినేటర్లు మెతుకు ప్రసాద్, ప్రవీణ్, ఉపాధ్యాయ బృందం ప్రవీణ, రమేశ్, ఆంజనేయులు, భరత్, శ్రీనివాస్ శంకర్ బాబు, అనిల్, ఉస్మాన్ ఖాన్, రెహనా బేగం, కళ్యాణి, భార్గవి, బాలకృష్ణ, భాగ్యలక్ష్మి, సురేశ్, ఎలేష్, వినోద్, రామస్వామి, శారద, అరుణ,ప్రదీప్, సుల్తానా బేగం, శాలిని, రాజు, గోపీ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ఎందుకు అమలు చేయడంలేదు

బీజేపీని బద్నాం చేసేందుకు కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ డ్రామా

బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపీ



**నేటి సాక్షి, సిరిసిల్ల:** స్థానిక సంస్థలు ఎన్నికల్లో రిజర్వేషన్ ఖరారు చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని, అయినప్పటికీ కాంగ్రెస్ 42శాతం బీసీ రిజర్వేషన్ కోసం బీజేపీపై ఒత్తిడి తేవడం సిగ్గుచేటని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపీ విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మత పరమైన రిజర్వేషన్లు ఇవ్వరాదని సుప్రీంకోర్టు తీర్మానం ఉన్నప్పటికీ కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లు ముందుకు తీసుకొచ్చి బీజేపీని బద్నాం చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేయాల్సిన బీసీ రిజర్వేషన్ 42శాతం ఎందుకు అమలు చేయడం లేదో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 243 ఆర్టికల్ ప్రకారం అమెండ్‌మెంట్ 73, 74 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలే రిజర్వేషన్ ఖరారు చేసుకోవచ్చని గుర్తుచేశారు. 12 శాతం ఉన్న ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ ఎందుకు కల్పించాలో చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీలపై ప్రేమే ఉంటే బీసీ విద్యార్థులకు రావాల్సిన రూ.8వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నిర్వహించిన కులగణనలో బీసీలు 46శాతం ఉన్నట్లు తేలిందని, మరి 42శాతం ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్లు తీసేసి 42 శాతాన్ని బీసీలకే కేటాయిస్తూ కాంగ్రెస్ తీర్మానం చేస్తే దానిని బీజేపీ ఆమోదిస్తుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎప్పుడో చెప్పారని గుర్తుచేశారు. రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నాలకు దిగడం సిగ్గుచేటని విమర్శించారు. వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని బీజేపీ ఏ విధంగా బొందపెట్టిందో రానున్న రోజుల్లో తెలంగాణలోనూ అలాంటి పరిస్థితే ఎదురవుతుందని పేర్కొన్నారు.

# రీఫండ్ పేరిట భారీ మోసం

ఆరోగ్యశాఖ నుంచి మాట్లాడుతున్నామంటూ ఫోన్ కాల్స్

తెలుగు రాష్ట్రాల్లో రూ.60 లక్షలు దోచుకున్న నిందితుడు

నిందితుడిని హైదరాబాద్‌లో పట్టుకున్న జిల్లా సైబర్ టీమ్

వివరాలు వెల్లడించిన సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

**నేటి సాక్షి, సిరిసిల్ల:** ఆరోగ్య శాఖ నుంచి మాట్లాడుతున్నామంటూ బాధితులను నమ్మించి రెండు తెలుగు రాష్ట్రాల్లో రూ.60లక్షలకు పైగా దోచుకున్న నిందితుడిని రాజన్న సిరిసిల్ల జిల్లా సైబర్ టీమ్ హైదరాబాద్‌లో అరెస్టు చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలను సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి సోమవారం మీడియాకు వెల్లడించారు. ఏపీలోని కడప జిల్లా జమ్మలమడుగు భాగ్యనగర్‌కి చెందిన ముల్లంటి సలీం మాలిక్ (32) ఢిల్లీకి చెందిన సతీష్ అనే వ్యక్తితో కలసి బాధితులకు ఆరోగ్య శాఖ నుంచి మాట్లాడుతున్నామని, హాస్పిటల్ ఖర్చులు రీఫండ్ చేస్తామని చెప్పి ఫోన్లు చేసేవారు. ఇందులో భాగంగా వారికి ఒక లింక్ పంపించి ఆ లింకు ఓపెన్ చేసి యూపీఐ పిన్ ఎంటర్ చేస్తే మీకు ఆరోగ్యశ్రీలో ఖర్చయిన డబ్బులు తిరిగి మీ అకౌంట్‌లో క్రెడిట్ అయితే అని నమ్మించేవారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలానికి చెందిన రాజిరెడ్డి, వేములవాడ టౌన్ పరిధిలో ఒక బాధితుడికి సలీం మాలిక్ కాల్ చేసి ఆరోగ్య శ్రీ డబ్బులు రీఫండ్ చేస్తానని చెప్పి లింక్ పంపించారు. ఇది నిజమేనని నమ్మిన బాధితులు వారు చెప్పినట్లే యూపీఐ పిన్ ఎంటర్ చేయడంతో ముస్తాబాద్‌కి చెందిన రాజిరెడ్డి రూ.46 వేలు, వేములవాడకు చెందిన మరో వ్యక్తి రూ.10వేలు నష్టపోయారు. రాజిరెడ్డి పిర్యాదు మేరకు ముస్తాబద్ ఎస్ఐ గణేశ్ కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ఎస్పీ మహేశ్ బీ గితే ఆదేశాల మేరకు సిరిసిల్ల రూరల్ మొగిలి, ముస్తాబద్ ఎస్ఐ గణేశ్, జిల్లా సైబర్ టీం ఆర్ఎస్ఐ జునైద్, సిబ్బంది కిట్టు, గంగారెడ్డి, ముస్తాబాద్ కానిస్టేబుల్ కాసీం ఒక బృందంగా ఏర్పడి సాంకేతికత ఆధారంగా బుధవారం నిందుతుణ్ణి హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. నిందుతుడు సలీం మాలిక్‌పై రెండు తెలుగు రాష్ట్రాల్లో 79 పిటిషన్లలో సుమారు రూ.60 లక్షల వరకు మోసాలకు పాల్పడినట్లు డీఎస్పీ వివరించారు. నిందితుడిని రిమాండ్ చేయడం జరిగిందని, సతీష్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడని అతడిని త్వరలోనే పట్టుకుంటామన్నారు.



# పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం





**నేటిసాక్షి, పటాన్‌చెరు, ఆగస్టు 6 :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ పరిధి అన్నారం గ్రామ సమీపంలో గల గుబ్బ గోల్డ్ స్టోరేజ్ కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం రాత్రి 7 గంటల సమయంలో మొదలైందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. సోలార్ ప్యానల్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించ వచ్చని అనుమానం వ్యక్తంచేస్తున్నారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తుంది. కోల్డ్ స్టోరేజ్ లో వివిధ రకాల మెడికల్ సంబంధించిన వ్యాక్సిన్లు, రసాయనాలు ఉంటాయని పరిశ్రమలో పనిచేసే కార్మికుడు ఒకరు తెలిపారు. మంటలను అదుపులో తేవడానికి 8 ఫైర్ ఇంజన్ లతో సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. కానీ మంటలు అదుపులోకి రావడం లేదు. ఈ కోల్డ్ స్టోరేజ్ లో సుమారు 30 మంది కార్మికులు పనిచేస్తారని తెలుస్తుంది. వీరు ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు మాత్రమే పనిచేస్తారని సమాచారం. కోల్డ్ స్టోరేజ్ లోపట రసాయన డ్రామాలు ఉన్నాయన్న అనుమానాలు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. పేలుడు దాటికి ఎలాంటి ప్రమాదం జరుగుతోందోనని స్థానికులు భయభ్రాంతులై ఉన్నారు. ప్రమాద స్థలానికి వచ్చిన జిల్లా పోలీస్ సిబ్బంది, పరిశ్రమ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు పంపిస్తున్నారు. ప్రమాదానికి పూర్తి కారణాలు తెలియరాలేదు.

- అన్నారంలోని గుబ్బ కోల్డ్ స్టోరేజ్
- భారీగా ఆస్తి నష్టం, ఎలాంటి ప్రాణ నష్టం లేదు
- సోలార్ షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం
- 8 ఫైర్ ఇంజన్లతో మంటలు అదుపులోకి తెచ్చే ప్రయత్నం

# అసెంబ్లీలో జయశంకర్ జయంతి

**నేటి సాక్షి, హైదరాబాద్ ఆగస్టు 6:** తెలం గాణ రాష్ట్ర జాతిపిత, స్వర్గీయ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి సందర్భంగా చి త్ర పటానికి పూ లమాలలు వేసి నివాళులర్పించిన తె లంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు మరియు లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు. తెలంగాణ రాష్ట్ర సాధనే ఆశగా, శ్వాసగా యావజ్జీవతాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి స్వర్గీయ ఆచార్య జయశంకర్ గారు అని స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు ఈసందర్భంగా తెలిపారు.



# నేడు జాతీయ చేనేత దినోత్సవం

**నేటి సాక్షి, సిరిసిల్ల:** జాతీయ చేనేత దినోత్సవాన్ని గురువారం నిర్వహించనున్నట్లు చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఉదయం 9.30 గంటలకు సిరిసిల్ల పాత బస్టాండ్ వద్ద నేతన్న విగ్రహానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేస్తారన్నారు. 10 గంటలకు వేములవాడలోని చేనేత సహకార సంఘం నుంచి వ్యవసాయ మార్కెట్ కమిటీ వరకు 'చేనేత నడక' (చేనేత వాక్) నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 11:00 గంటలకు వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీలో సమావేశం చేపట్టనున్నట్లు ఏడీ తెలిపారు.

# జయశంకర్‌కు ఘన నివాళి

**నేటి సాక్షి, ఎల్బీనగర్ :** తెలంగాణ ఉద్యమ జ్యోతి, ప్రత్యేక రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ గారి 91వ జయంతిని మన్సూరాబాద్ డివిజన్‌లోని సహారా ఎస్టేట్ 2వ గేట్ వద్ద ఆయన విగ్రహం ఎదుట ఘనంగా నిర్వహించాము. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీ జక్కిడి మల్లారెడ్డి రెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీ పోచబోయిన జగదీష్ యాదవ్, శ్రీ టంగుటూరి నాగరాజు గార్లు పుష్పాంజలి ఘటించి, కేక్ కట్ చేసి జయశంకర్ సార్‌కు నివాళులు అర్పించారు.జయశంకర్ సార్ తమ జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అంకితం చేశారు. ప్రొఫెసర్‌గా, ఉద్యమకారుడిగా, సిద్ధాంతకర్తగా ఆయన చేసిన కృషి తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడింది. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు తెలంగాణ ఆకాంక్షలను వ్యాప్తి చేసిన ఆయన త్యాగం, బ్రహ్మచర్య జీవనం మనందరికీ స్ఫూర్తిదాయకం

ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం 7 ఆగస్టు 2025 కరీంనగర్ 7

# సిరాజ్ కెరీర్‌లో ఆల్‌టైమ్ బెస్ట్

## ఐసీసీ ర్యాంకింగ్స్ విడుదల



టీమ్ఇండియా స్టార్ పేస్ బౌలర్ మహ్మద్ సిరాజ్ టెస్టు ర్యాకింగ్స్‌లో సత్తా చాటాడు. రీసెంట్‌గా ఇంగ్లాండ్ పర్యటనలో అదిరే ప్రదర్శన చేసిన సిరాజ్, ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఏకంగా 12 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం 674 రేటింగ్ పాయింట్స్‌తో 15వ స్థానానికి దూసుకొచ్చాడు. కాగా, సిరాజ్ కెరీర్‌లో అతడికి ఇదే అత్యుత్తమ ర్యాంకు కావడం విశేషం. ఇదే ఏడాది జనవరిలో సిరాజ్ ర్యాంకింగ్స్‌లో 16వ స్థానం దక్కించుకున్నాడు. మరోవైపు, ఇంకో పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ కూడా కెరీర్ బెస్ట్ ర్యాంక్ సాధించాడు. ఇంగ్లాండ్ టూర్‌లో 14 వికెట్లు పడగొట్టిన ప్రసిద్ధ్ ఏకంగా 25 స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం ప్రసిద్ధ్ 368 రేటింగ్స్‌లో 59వ ప్లేస్‌లో ఉన్నాడు. ప్రసిద్ధ్‌కు కూడా ఇదే కెరీర్ అత్యుతమ ర్యాంక్. కాగా, టీమ్ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఎప్పటిలాగే తన అగ్రస్థానం పదిలం చేసుకున్నాడు. 889 రేటింగ్స్‌తో బుమ్రా టాప్‌లోనే కొనసాగుతున్నాడు. కాగా, టాప్ 10లో భారత్ నుంచి బుమ్రా ఒక్కడే ఉన్నాడు.కాగా, సిరాజ్ ఇంగ్లాండ్ పర్యటనలో ఐదో టెస్టులో అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. ఒత్తిడిగా ఉన్న మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు (4 తొలి ఇన్నింగ్స్, 5 రెండో ఇన్నింగ్స్) దక్కించుకొని ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. ఇక ఈ సిరీస్?లో ఓవరాల్‌గా 23 వికెట్లు నేలకూల్చాడు. అంతేకాకుండా ఎలాంటి వర్క్ లోడ్ లేకుండా సిరాజ్ ఈ సిరీస్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడాడు. ఇరుజట్లలో పూర్తి స్థాయిలో ఐదు మ్యాచ్‌లు ఆడిన ఏకైక బౌలర్ సిరాజే కావడం విశేషం.ఇక బ్యాటింగ్ విభాగంలోకి యశస్వీ జైస్వాల్ మూడు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. 792 రేటింగ్ పాయింట్లతో జైస్వాల్ టాప్-5లోకి చేరుకున్నాడు. ప్రస్తుతం అతుడ ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. అలాగే రిషభ్ పంత్ (768 రేటింగ్స్) 8వ స్థానంలో, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (725 రేటింగ్స్) 13వ ప్లేస్?సో కొనసాగుతున్నాడు. ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ టాప్ ప్లేస్ పదిలం చేసుకున్నాడు. 908 రేటింగ్స్‌తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఆల్?రౌండర్ల లిస్ట్‌లో టాప్‌లోనే కొనసాగుతున్నాడు. 405 రేటింగ్స్‌తో జడేజా అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ సిరీస్‌లో జడేజా అద్భుతంగా రాణించాడు. బ్యాటింగ్‌లో 516 పరుగులు బాదిన జడ్డూ, బౌలింగ్?లో 7 వికెట్లు తీసి సత్తా చాటాడు. ఈ లిస్ట్‌లో జడ్డూ తర్వాత మెహదీ హసన్ (305 రేటింగ్స్), బెన్ స్టోక్స్ (295 రేటింగ్స్), వియాన్ మల్డార్ (284 రేటింగ్స్), ప్యాట్ కమిన్స్ (270 రేటింగ్స్) వం-ుసగా ఉన్నారు.

## మహమ్మద్ సిరాజ్‌కు ఘనస్వాగతం

ఇంగ్లండ్ పర్యటనను ముగించుకొని హైదరాబాద్‌కు చేరుకున్న టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌కు ఘనస్వాగతం లభించింది. బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్న సిరాజ్‌కు శంషాబాద్ విమానాశ్రయంలో అభిమానులు ఘన స్వాగతం పలికారు. భారీ ఎత్తున విమానాశ్రయానికి చేరుకున్న అభిమానులు.. సిరాజ్ భాయ్ సిరాజ్ భాయ్ అని గట్టిగా అరుస్తూ వెల్‌కమ్ చెప్పారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇంగ్లండ్‌తో ఐదు టెస్టల సిరీస్‌లో సిరాజ్.. 185.3 ఓవర్లు వేసి 23 వికెట్లతో సత్తా చాటాడు. ఓవల్ వేదికగా ఐదు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన ఆఖరి పోరులో మహమ్మద్ సిరాజ్(5/104) అద్వితీయమైన బౌలింగ్‌తో టీమిండియాను గెలిపించాడు.374 పరుగుల లక్ష్యచేధనలో 339/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్.. సిరాజ్ ధాటికి 367 పరుగులకు ఆలౌటైంది. ఆఖరి రోజు ఆటలో ఇంగ్లండ్ విజయానికి 35 పరుగులే అవసరమవ్వగా.. సిరాజ్ సంచలన ప్రదర్శనతో జెమీ స్మిత్, జెమీ ఓవర్టన్, గస్ అట్కిన్సన్, జోష్ టంగ్‌లను పెవిలియన్ చేర్చాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈ ప్రదర్శనతోనే ఐసీసీ ర్యాంకింగ్స్‌లో కెరీర్ బెస్ట్ ర్యాంక్ అందుకున్నాడు. మహమ్మద్ సిరాజ్‌కు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసే యోచనలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ఉంది. ఈ విషయాన్ని హెచ్‌సీఏ ప్రతినిధులు మీడియాకు తెలిపారు. 'మేం ఇంకా సిరాజ్‌తో మాట్లాడలేదు. కానీ మేం అతని కోసం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తాం. అతను మరికొద్ది రోజులు హైదరాబాద్‌లోనే ఉండే అవకాశం ఉంది. ఇంగ్లండ్ పర్యటనలో దేశం తరపున మెరుగైన ప్రదర్శన చేయడం మా అందరికీ గర్వకారణం'అని హెచ్‌సీఏ ప్రతనిధులు తెలిపారు.

## ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌కు వాషింగ్టన్ సుందర్ ఎంపిక



ఇంగ్లాండ్ పర్యటనను టీమ్ఇండియా ఘనంగా ముగించింది. ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను యువ భారత్ 2-2తో సమం చేసుకొని సగర్వంగా సత్తాచాటింది. ఈ సిరీస్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అదిరే బ్యాటింగ్‌తో జట్టును ముందుండి నడిపించగా, మిగతా సహచరుల నుంచి సహకారం లభించింది. ముఖ్యంగా సిరీస్?లో ఓవల్ వేదికగా జరిగిన చివరి టెస్టులో టీమ్ఇండియా థ్రిల్లింగ్ విక్టరీ అందుకుంది. అయితే సిరీస్ ఆసాంతం టీమ్ఇండియ సమష్ఠి కృషితో రాణించింది. గిల్ 754 పరుగులతో సిరీస్‌లోనే టాప్ స్కోరర్‌గా నిలువగా, ఓపెనర్ కేఎల్ రాహుల్ 532 పరుగులతో ఆకట్టుకున్నారు. ఇక సీనియర్ ఆల్?రౌండర్ రవీంద్ర జడేజా కూడా సత్తా చాటాడు. బ్యాటింగ్?లో 516 పరుగులు బాదిన జడ్డూ, బౌలింగ్?లో 7 వికెట్లు తీసి రాణించాడు. రిషభ్ పంత్ 479 రన్స్ చేయగా, యంగ్ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ 411 విలువైన పరుగులు చేశాడు. బౌలింగ్?లో మహ్మద్ సిరాజ్ 23 వికెట్లతో సత్తా చాటి, సిరీస్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా నిలిచాడు. అతడి తర్వాత భారత్?లో జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ చెరో 14 వికెట్లతో ఆకట్టుకున్నారు. ఆకాశ్ దీప్ కూడా 13 వికెట్లతో మెరిశాడు. ఇలా జట్టులోని అందరూ రాణించి, టీమ్ఇండియాకు అత్యుత్తమ సిరీస్?ల్లో ఒకటిగా ఈ పర్యటనను మలిచారు.అయితే సిరీస్?లో ఆఖరి మ్యాచ్ అనంతరం టీమ్ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో టీమ్ మేనేజ్‌మెంట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ఈ సిరీస్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ప్లేయర్?కు 'ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు' ఇచ్చింది. అయితే ఈ అవార్డు శుభ్‌మన్ గిల్ లేదా రాహుల్, జడేజా, పంత్, జైస్వాల్?ను వరిస్తుందని అనుకుంటే మేనేజ్‌మెంట్ యువ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ ఎంపిక చేసింది. అతడికి సీనియర్ ప్లేయర్ రవీంద్ర జడేజా ఈ మెడల్ అందించాడు. దీంతో డ్రెస్సింగ్ రూమ్‌లో ప్లేయర్లంతా చప్పట్లతో సుందర్?ను ప్రశంసించారు.దీనిపై సుందర్ స్పందించాడు. ఇంగ్లాండ్ గడ్డపై వరుసగా నాలుగు మ్యాచ్?లు ఆడే అవకాశం దక్కడం గొప్ప అనుభూతి అని అన్నాడు. ఎప్పుడూ బాగా రాణించాలని కోరుకుంటున్నట్లు చెప్పాడు. అలాగే ఒక జట్టుగా, తాము రోజూ కొత్త ఎనర్జీతో ఆడినట్లు తెలిపాడు. ముఖ్యంగా ఫీల్డింగ్ పరంగానూ ఒకరికొకరు అండగా నిలిటినట్లు పేర్కన్నాడు. ఈ ప్రజెంటేషన్‌కు సంబంధించిన వీడియోను బీసీసీఐ సోషల్ మీడియాలో షేర్ చేసింది. అయితే ఈ సిరీస్?లోని తొలి మ్యాచ్?లో ఆడే అవకాశం సుందర్‌కు దక్కలేదు. కానీ, ఎడ్జ్‌బాస్టన్‌గా వేదిగకా జరిగిన రెండో మ్యాచ్‌లో సుందర్ బరిలోకి దిగాడు. అక్కడ్నుంచి వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లోనూ అతడు ఎంపికయ్యాడు. ముఖ్యంగా మాంచెస్టర్ టెస్టులో జడేజాతో అద్భుతంగా భాగస్వామ్యం నిర్మించాడు. సూపర్ సెంచరీతో భారత్‌ను ఓటమి నుంచి తప్పించి, డ్రా చేసుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. మొత్తం ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో 47.33 సగటుతో 284 పరుగులు చేశాడు, ఇందులో ఒక సెంచరీ, ఓ హాఫ్ సెంచరీ ఉన్నాయి. ఇక బౌలింగ్‌లోనూ ఏడు వికెట్లు పడగొట్టి రాణించాడు. ముఖ్యంగా లార్డ్స్ టెస్టులో తీసిన నాలుగు వికెట్లు అత్యంత కీలకం అయ్యాయి.

## టీమిండియాలో ఊహించని మార్పులు

### జట్టు సారధ్య బాధ్యతలపై ఉత్కంట



ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ డ్రా అయిన తర్వాత టీమిండియా నెక్ట్స్ టార్గెట్ ఆసియా కప్ 2025. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుండి 28 వరకు యూఏఈలో జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కోసం భారత జట్టులో ఎలాంటి మార్పులు ఉండబోతున్నాయి? ఏయే ఆటగాళ్లకు అవకాశం లభిస్తుంది? సూర్యకుమార్ యాదవ్, బుమ్రా వంటి సీనియర్లకు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉందనే వార్తలపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. ఆసియా కప్ 2025 కోసం టీమిండియా సన్నద్ధమవుతోంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ నెలలో యూఏఈలో జరగనుంది. భారత్ గ్రూప్ %ూ%లో పాకిస్థాన్, యూఏఈ, ఒమాన్‌తో కలిసి ఉంది. ఈ టోర్నమెంట్ కోసం భారత జట్టులో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఇటీవల హర్నియా సర్జరీ చేయించుకున్నాడు. అతను పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి ఇంకా సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో సూర్యకుమార్ యాదవ్ ఆసియా కప్‌లో ఆడే అవకాశం తక్కువగా కనిపిస్తోంది. అతనితో పాటు ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు కూడా విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. వీరిద్దరూ టీ20 వరల్డ్ కప్ కోసం సన్నద్ధం కావాల్సి ఉండటంతో, సెలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకోవచ్చు. సూర్యకుమార్ యాదవ్ గైర్హాజరీలో, జట్టు సారథ్య బాధ్యతలు ఎవరికి అప్పగిస్తారనేది ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో యువ ఆటగాళ్లైన శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ ఆసియా కప్ జట్టులో తమ స్థానాలను పదిలం చేసుకునే అవకాశం ఉంది. స్థిరంగా రాణిస్తున్న శ్రేయాస్ అయ్యర్ కూడా జట్టులో చోటు దక్కించుకోవచ్చు. కొత్త హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో యువ బ్యాట్స్‌మెన్లు సంజు శాంసన్, తిలక్ వర్మ, ధ్రువ్ జురెల్, రింకూ సింగ్‌లకు కూడా చోటు లభించవచ్చు. ఆల్ రౌండర్ల విషయంలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్లకు బాధ్యతలు అప్పగించవచ్చు. పేస్ బౌలింగ్‌లో అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్ వంటి యువ పేసర్లు ఉండవచ్చు. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిలకు అవకాశం ఉంది. వరుణ్ చక్రవర్తి టీ20ల్లో తిరిగి వచ్చిన తర్వాత అద్భుతంగా రాణించాడు.

**ఆసియా కప్ కోసం భారత్ జట్టు:**

బ్యాట్స్‌మెన్లు: యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, శ్రేయాస్ అయ్యర్, తిలక్ వర్మ, రింకూ సింగ్.

వికెట్ కీపర్లు: సంజు శాంసన్, ధ్రువ్ జురెల్.

ఆల్ రౌండర్లు: హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్.

బౌలర్లు: ప్రసిద్ధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, మహ్మద్ సిరాజ్.





## బెన్ స్టోక్స్‌పై సచిన్ టెండూల్కర్ ఆగ్రహం

ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్‌పై టీమిండియా దిగ్గజం, క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఐదు టెస్టల అండర్సన్ -సచిన్ ట్రోఫీలో భాగంగా మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్ట్‌లో బెన్ స్టోక్స్ ప్రవర్తించిన తీరును తప్పుబట్టాడు. ఈ మ్యాచ్‌లో సెంచరీకి చేరువైన టీమిండియా ఆల్‌రౌండర్స్ వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజాలను డ్రాకు అంగీకరించాలని బెన్ స్టోక్స్ ఒత్తిడి చేశాడు. దానికి అంగీకరించకపోవడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేసిన బెన్ స్టోక్స్ నోరు పారేసుకున్నాడు. హ్యారీ బ్రూక్, బెన్ డకెట్ బౌలింగ్‌లో సెంచరీ చేస్తారా? అని హేళనగా మాట్లాడాడు. సెంచరీలు అనంతరం భారత్ డ్రాకు అంగీకరించినా.. జడేజాకు షేక్ హ్యాండ్ ఇవ్వకుండా స్టోక్స్ అసహనం వ్యక్తం చేశాడు. క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించిన స్టోక్స్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ ఘటన గురించి మాట్లాడిన సచిన్.. బెన్ స్టోక్స్‌పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ విషయంలో ముమ్మాటికి అతనిదే తప్పన్నాడు. 'వాషింగ్టన్ సుందర్, జడేజా సెంచరీలు సాధించారు. ఇందులో క్రీడా స్ఫూర్తికి విరద్ధంగా ప్రవర్తించడం ఏం ఉంది? ఈ ఇద్దరూ డ్రా కోసం గొప్ప పోరాటం చేశారు. ఇంగ్లండ్ బౌలర్లను సమర్ధవంతంగా ఎదుర్కొన్నారు. అప్పటికీ సిరీస్ ఇంకా డిసైడ్ అవ్వలేదు. అలాంటి సమయంలో భారత ఆటగాళ్లు డ్రాకు ఎందుకు అంగీకరించాలి. ఇంగ్లండ్ ఆటగాళ్లకు వారు ఎందుకు విశ్రాంతి ఇవ్వాలి? హ్యారీ బ్రూక్‌తో బౌలింగ్ చేయాలనేది బెన్ స్టోక్స్ ఇష్టం. అది భారత్ సమస్య కాదు. నా వరకైతే జడేజా, సుందర్ చేసింది సరైనదే. వారు సెంచరీల కోసం కాకుండా డ్రా కోసం ఆడారు. ఆ పోరాటానికి ఫలితంగా శతకాలు దక్కాయి. వారు ఆరంభంలోనే ఔటై ఉంటే ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలిచేది కాదు. వారు బ్యాటింగ్‌కు వచ్చిన కొత్తలో హ్యారీ బ్రూక్ బౌలింగ్ చేయలేదు కదా..? ఇందుకు ఇంగ్లండ్ వద్ద సమాధానం ఉందా?ఈ విషయంలో భారత జట్టుకు 100 శాతం మద్దతు ఇస్తాను. అది గంభీర్, శుభ్‌మన్, జడేజా, వాషింగ్టన్ ఎవరైనా సరే.. వారికి నా మద్దతు ఉంటుంది. గత మ్యాచ్‌లో సుందర్ అద్భుతంగా ఆడాడు కదా? వేగంగా ఆడాల్సినప్పుడు ఆ బాధ్యతను పూర్తి చేశాడు.'అని సచిన్ ప్రశంసించాడు.

## శుభమన్ గిల్‌కు ఐసీసీ అరుదైన గౌరవం



టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూనే ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా నిలిచిన గిల్, ఇప్పుడు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ అయ్యాడు. ఇది అతనికి నాలుగోసారి ఈ అవార్డు గెలుచుకునే అవకాశం వచ్చింది. జూలై 2025కు గాను ఐసీసీ పురుషుల ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు ముగ్గురు ఆటగాళ్లు నామినేట్ అయ్యారు. ఈ జాబితాలో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, సౌతాఫ్రికా ఆల్‌రౌండర్ వియాన్ ముల్డర్ ఉన్నారు.జూలై నెలలో శుభ్‌మన్ గిల్ ఇంగ్లాండ్‌తో జరిగిన మూడు టెస్ట్ మ్యాచ్‌లలో 94.50 సగటుతో ఏకంగా 567 పరుగులు చేశాడు. ఇందులో బర్మింగ్‌హామ్‌లో జరిగిన రెండో టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 269, రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగులు చేశాడు. అంతేకాకుండా, నాలుగో టెస్టులో 103 పరుగులు చేసి మ్యాచ్‌ను డ్రా చేయడంలో కీలక పాత్ర పోషించాడు. గిల్ ఇప్పటికే మూడు సార్లు (జనవరి 2023, సెప్టెంబర్ 2023, ఫిబ్రవరి 2025) ఈ అవార్డును గెలుచుకున్నాడు. ఇప్పుడు నాలుగోసారి ఈ అవార్డును అందుకోవాలని ఆశిస్తున్నాడు. సౌతాఫ్రికాకు చెందిన ఆల్‌రౌండర్ వియాన్ ముల్డర్ కూడా ఈ జాబితాలో ఉన్నాడు. జింబాబ్వేతో జరిగిన రెండు టెస్టుల్లో అతను 265.50 సగటుతో 531 పరుగులు చేశాడు. మొదటి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 147 పరుగులు, రెండో టెస్టులో కెప్టెన్‌గా 367 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో టెస్ట్ క్రికెట్‌లో సౌతాఫ్రికా తరపున అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ రాణించి 7 వికెట్లు పడగొట్టాడు. అతని అద్భుతమైన ఆల్‌రౌండర్ ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు కూడా అందుకున్నాడు.ఇంగ్లాండ్ టెస్ట్ టీమ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కూడా ఈ అవార్డుకు నామినేట్ అయ్యాడు. జూలైలో భారత్‌తో ఆడిన మూడు టెస్టుల్లో స్టోక్స్ 50.20 సగటుతో 251 పరుగులు చేసి, 26.33 సగటుతో 12 వికెట్లు తీశాడు. లార్డ్స్, మాంచెస్టర్ టెస్టుల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను కూడా గెలుచుకున్నాడు. ఈ ముగ్గురిలో ఎవరు ఈ నెల అవార్డును గెలుచుకుంటారో చూడాలి.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..







## జూనియర్ ఎన్టీఆర్ సినిమాకు భారీగా ధరలు

జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 చిత్రం. ఈ సినిమా హిందీలో సాధారణ ధరలతో విడుదల కాబోతుండగా, డబ్బింగ్ వెర్షన్ తెలుగులో మాత్రం టికెట్ ధరలను నిర్మాతలు పెంచబోతున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రతి స్టార్ సినిమాకు పెరుగుతున్న టికెట్ ధరలతో పాటు, డబ్బింగ్ సినిమాలకు కూడా టికెట్ రేట్లు పెంచడం ప్రస్తుతం నెటిజన్ల ఆగ్రహానికి కారణమవుతోంది. ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 సినిమాతో పాటు రజనీకాంత్ నటిస్తున్న కూలీ చిత్రాలు సొంత భాషల్లో సాధారణ టికెట్ ధరల్లోనే ప్రేక్షకులకు అందుబాటులోకి రాబోతుండగా.., తెలుగులో ఈ సినిమాలకు టికెట్ ధరలను పెంచబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇవే కాకుండా ఇంతకుముందు వచ్చిన చాలా తెలుగు సినిమాలకు కూడా టికెట్ ధరలను పెంచి జనాన్ని థియేటర్లకు రాకుండా చేస్తున్నారు నిర్మాతలు. దీంతో సోషల్ మీడియాలో ఈ అంశంపై తీవ్రమైన ట్రోలింగ్ జరుగుతోంది. "ఒకే సినిమా, ఒకే కంటెంట్, కానీ వేర్వేరు భాషలకు వేర్వేరు ధరలు ఎందుకు?" అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. "ఇది తెలుగు ప్రేక్షకులను దోచుకోవడమే" అని వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో తెలుగు సినీ పరిశ్రమ స్పందించాల్సిన అవసరం ఉందని, లేకపోతే ప్రేక్షకులు సినిమా చూడటం మానేసి ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై ఆధారపడటం పెరుగుతుందని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. ఇది భవిష్యత్తులో తెలుగు సినిమా పరిశ్రమకు చాలా నష్టం కలిగించే అవకాశం ఉందని తెలుపుతున్నారు. గతంలో ఒక సినిమా టికెట్ ధర గరిష్టంగా రూ.150 నుండి రూ.200 వరకు ఉండేది. కానీ ఇప్పుడు కొత్తగా విడుదలయ్యే ప్రతి స్టార్ సినిమాకు టికెట్ ధరలు రూ.300 నుండి రూ.400 వరకు చేరుకున్నాయి. కొన్ని మల్టీప్లెక్స్‌లలో అయితే మొదటి వారం టికెట్ ధరలు రూ.500 వరకు కూడా పెంచుతున్నారు. ఈ ధరలు సామాన్య ప్రేక్షకుడికి చాలా భారంగా మారాయి. దీంతో కుటుంబంతో కలిసి సినిమా చూడాలంటే దాదాపు రూ.2 వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తుంది.



## ఈడీ విచారణకు హాజరైన విజయ్‌దేవరకొండ

అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ ముందు విచారణకు హాజరయ్యాడు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో విచారణకు హాజరు కావాలని నటుడు ప్రకాశ్ రాజ్‌తో పాటు పలువురు నటులకు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో గత నెల 30న ప్రకాశ్ రాజ్ హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఉన్న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అయితే నేడు విచారణకు రావాలని విజయ్‌కి నోటీసులు జారీ చేయగా.. తాజాగా అతడు ఈడీ ముందు విచారణకు హాజరయ్యాడు. తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు పలువురు సినీ సెలబ్రిటీలపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ యాప్‌ల ప్రమోషన్ ద్వారా పెద్ద ఎత్తున మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్‌ల ప్రచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నటులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో ఇప్పటికే హీరోలు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండతో పాటు రానా దగ్గుబాటి, నటి మంచు లక్ష్మి వంటి వారికి కూడా ఈడీ నోటీసులు పంపింది. రానా దగ్గుబాటి ఇప్పటికే విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. సినిమా షూటింగ్‌లు ఉండడంతో విచారణకు మరికొంత సమయం కోరాడు.

# వరుస ఫ్లాప్స్‌తో కనిపించకుండాపోయిన హీరోయిన్

ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా రాణించిన అందాల భామ రకుల్ ప్రీత్ సింగ్. ఈ అమ్మడి గురించి తెలుగు ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. తన అందంతో, నటనతో తెలుగు ప్రజలను కట్టిపడేసింది ఈ చిన్నది. 18 ఏళ్ల వయసులో కాలేజీలో చదువుతున్నప్పుడే మోడలింగ్‌లో కెరీర్ ప్రారంభించి 2009లో కన్నడ చిత్రం 'గిల్లి'తో తన హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించింది. ఆ తరువాత 2011 కెరటంలో సిద్ధార్థ్ రాజ్‌కుమార్ సరసన నటించింది, ఇది తెలుగు మరియు తమిళ భాషలలో విడుదలైంది. ఆ తరువాత తెలుగులో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాతో భారీ పాపులారిటీ అందుకున్న రకుల్ ప్రీత్ సింగ్, ఆ తర్వాత చాలామంది స్టార్ హీరోల సరసన నటించి మెప్పించింది. ఇదిలా ఉండగా ఇటీవలే తాను ప్రేమించిన ప్రముఖ బాలీవుడ్ నటుడు నిర్మాత అయిన జాకీ భగ్నానీ నీ ప్రేమించి మరీ వివాహం చేసుకుంది. ఒకవైపు సినిమాలలో నటిస్తూనే, మరోవైపు గ్లామర్ వలకబోస్తూ అందాల ఆరబోతతో యువతకు చెమటలు పట్టించే ప్రయత్నం చేస్తోంది. కానీ తెలుగులో సినిమాలు తగ్గించింది ఈ వయ్యారి భామ. తెలుగులో రకుల్ నటించిన లాస్ట్ ఎనిమిది సినిమాలు వరుసగా ఫ్లాప్ అయ్యాయి. దాంతో ఈ చిన్నదానికి ఆఫర్స్ తగ్గాయి. దాంతో ఈ చిన్నది సోషల్ మీడియాలో పోస్ట్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. అలాగే హిందీలోనూ సినిమాలు చేస్తూ మెప్పిస్తుంది. ఇప్పుడు ఈ బ్యూటీ సినిమాల పరంగా సైలెంట్ అయ్యింది. సినిమాల్లో బిజీగా లేకపోయినా సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను పలకరిస్తుంది రకుల్. ఈ క్రమంలోనే తాజాగా కొన్ని ఫోటోలను వదిలింది ఈ వయ్యారి భామ.





## చీరకట్టు కవిస్తున్న నిత్యశ్రీ

కంచరపాలెం సినిమాలో చూపించిన సంఘటనల్లో ఒక్కటైనా మన జీవితంలోనూ ఎదురై ఉంటుంది. ఇక కంచరపాలెం సినిమాలోని ప్రతి క్యారెక్టర్ ప్రేక్షకులకు బాగా దగ్గరయింది. అలాగే ఈ సినిమాలో నటించిన చైల్డ్ ఆర్టిస్ట్‌లు గుర్తున్నారా..? చక్కటి నటనతో ఆకట్టుకున్నారు అందరూ. పై ఫొటోలో కనిపిస్తున్న చిన్నది కూడా తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది. తన క్యూట్ క్యూట్ నటనతో ముద్దు ముద్దు మాటలతో ఆకట్టుకుంది ఆ చిన్నది. పై ఫొటోలకనిపిస్తున్న చిన్నారి పేరు నిత్యా శ్రీ.. కంచెరపాలెం సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది నిత్యా. ఈ సినిమా తర్వాత పలు సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు సోషల్ మీడియాలో సందడి చేస్తోంది నిత్యా. మొన్నమధ్య ధనుష్ నటించిన సార్ సినిమాలో కనిపించింది. ఈ చిన్నారి ఇప్పుడు ఎలా ఉందో తెలుసా..? ఈ అమ్మడు చాలా అందంగా మారింది. హీరోయిన్స్ కు ఏమాత్రం తీసిపోని అందంతో ఆకట్టుకుంటుంది నిత్యా. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు. రీల్స్ చేస్తూ ఆకట్టుకుంటుంది. పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటిస్తుంది ఈ చిన్నారి. అలాగే క్రేజీ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇటీవలే ఓ సినిమాలో హీరోయిన్ గా ఎంపికైందని తెలుస్తుంది. తాజాగా ఈ చిన్నదాని ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి. తాజాగా నిత్యా చీరకట్టులో కొన్ని ఫోటోలు వదిలింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. చీరకట్టులో వయ్యారాలు ఒలకబోస్తూ క్యూట్ పోజులు ఇచ్చింది. ఈ ఫోటోల పై కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

## పుష్ప-2 తొక్కిసలాటపై ఎన్‌హెచ్‌ఆర్సీ సీరియస్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' సినిమా ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయ్యింది. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మానవ హక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ తొక్కిసలాటలో ఒక మహిళ మరణించగా, ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయంపై అందిన ఫిర్యాదును పరిశీలించిన జాతీయ మానవ హక్కుల కమిషన్, సినిమా థియేటర్ వద్ద తగిన భద్రతా చర్యలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనను సీరియస్‌గా పరిగణిస్తూ, మృతురాలి కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందించాలని అలాగే ఈ సంఘటనపై పూర్తి నివేదికను సమర్పించాలని తెలంగాణ పోలీసులను ఆదేశించింది. కాగా.. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు వెలువడాల్సి ఉంది.

## సోషల్ మీడియా ట్రోల్స్‌కు స్పందించను : చిరంజీవి

సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్‌పై తాను స్పందించనని తెలిపాడు అగ్రనటుడు చిరంజీవి. ఫీనిక్స్ ఫౌండేషన్‌తో కలిసి ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు నటుడు చిరంజీవి, తేజ సజ్జా. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. తనకు బ్లడ్ బ్యాంక్ పెట్టాలనే ఆలోచన ఒక జర్నలిస్ట్ వలన వచ్చిందని ఈ విషయంలో అతడికి ఎప్పుడూ రుణపడి ఉంటానని చిరంజీవి అన్నారు. ఈ కార్యక్రమంకి వచ్చి బ్లడ్ డోనేట్ చేసిన వారందరికీ ధన్యవాదాలు. ముఖ్యంగా నా బిడ్డ లాంటి తేజసజ్జాకు కూడా బ్లడ్ డోనేట్ చేసినందుకు ధన్యవాదాలు. రక్తదానం పేరు చెప్పగానే నేను గుర్తొస్తున్నానంటే అది నా పూర్వజన్మ పుణ్యం. ఈ సందర్భంగా ఒక విషయం మీతో పంచుకోవాలి అనుకుంటున్నాను. ఎవరో ఒకరు రాజకీయ నాయకుడు కారణం లేకుండా నన్ను విమర్శించడం మొదలుపెట్టాడు. నేను ఇప్పుడూ రాజకీయల్లో కూడా లేను. అయిన కూడా అప్పుడప్పుడు విమర్శలు వస్తునే ఉంటాయి. అయితే ఈ నాయకుడు ఒకరోజు ఎదో ముంపు ప్రాంతానికి వెళ్లినప్పుడు అక్కడ ఒక మహిళ అతడిని నిలదీస్తూ.. చిరంజీవిని అలాంటి మాటాలు అనాలని మీకు ఎందుకు అనిపించిందంటూ కడిగి పారేసింది. దీంతో ఆ వీడియో చూసి ఎమోషనల్ అయ్యాను. ఆ తర్వాత ఆమె వివరాలు తెలుసుకోగా.. చిరంజీవి బ్లడ్‌బ్యాంక్ ద్వారా ఆమె బిడ్డ ప్రాణాలు నిలిచాయని అందుకే నేనంటే ఆమెకు గౌరవమని తెలిసి నాకు గుండె ఉప్పొంగింది. అయితే సోషల్ మీడియాలో వచ్చే విమర్శలపై నేను ఎందుకు స్పందించరంటూ అందరూ నన్ను అడుగుతారు. నేను ఎప్పుడూ స్పందించను. నేను చేసే మంచి పనులు నాపై అభిమానుల ప్రేమే నాకు రక్షణ కవచాలు. విమర్శలపై నేను స్పందించాల్సిన పనిలేదు. నా మంచితనమే మాట్లాడుతుందంటూ చిరంజీవి చెప్పుకోచ్చాడు.



Printed, Published and Owned by Shaik fareed, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: shaik fareed. RNI NO : TGTEL/25/A0100 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం దిశగా పోరాడాలి



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** ధర్మపురి మాజీ మంత్రి కొప్పుల.ఈశ్వర్ ఆదేశాల మేరకు ఐతుపెల్లి మరియు నందగిరి గ్రామాలలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర నాయకులు ఓరుగంటి. రమణరావు మాట్లాడుతూ రాబోయే స్థానిక MPTC,ZPTC, సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవడానికి మరియు రాబోయే రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు ఒక సైనికుడిగా పనిచేస్తూ ఎవరి గ్రామంలో వారు గ్రామం కోసం ఇచ్చిన నిధులను, చేసిన అభివృద్ధిని చూపిస్తూ, బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు రెండు గ్రామాల రైతుల బాగుకోసం రెండు తూములను ఏర్పాటు చేసి చెరువులను నిండుకుండలా నింపిన ఘనత మాజీ మంత్రి ఈశ్వర్ కి చెందుతుంది,మండలానికి దీటుగా రెండు గ్రామాలకు నిధుల వరదలాగా కొన్ని కోట్ల రూపాయలతో గ్రామాలను అభివృద్ధి బాటలో నిలిపాడు, గ్రామాలలో ఏమైనా గ్రూపు రాజకీయాలు ఉంటే అవన్నీటిని ప్రక్కన పెట్టి అందరూ కలిసికట్టుగా రెండు గ్రామాలలో మరోసారి బి.ఆర్.ఎస్ జెండా ఎగిరేలా ప్రతి ఒక్క కార్యకర్త,ప్రతి ఒక్క నాయకుడు ఒక సైనికులుగా పనిచేస్తూ ముందుకు సాగాలని,అలాగే మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు సకాలములో రైతు బంధు,రైతు భీమా,చెరువుల నిండా నిండుకుండల్ల నీళ్లు,24 గంటల కరెంట్ అందివ్వడం జరిగింది.గత కే.సీ.ఆర్ పాలనలో 10సంవత్సరాలలో అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలు సంతోషంగా ఉన్నారు.కాని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత వరకు ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలలో ఏ ఒక్క హామీ కూడా నేరవేర్చకుండా కాలక్షేపం చేస్తు,బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామంటూ మోసం చేస్తున్నట్టువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం ప్రజలే చెప్తారని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టాటూస్ పై క్రేజ్ పెంచిన యువత

- ట్రెండ్ కు తగ్గట్టుగా శరీర భాగాలపై విభిన్నమైన చిత్రాలు
- సెలబ్రిటీల నుండి సామాన్యుల వరకు పచ్చబొట్లపై మోజు
- పురాతన కళ నేడు జీవనోపాధిగా మారి




**నేటి సాక్షి కోదాడ ప్రతినిధి:** ప్రాచీన కాలంలో ఉన్న కొన్ని కళలు తిరిగి నేటి ఆధునిక యుగంలో ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయి. నాటి కాలంలోని కొన్ని తెగలు అవలంబించిన పచ్చబొట్లు గా పిలవబడే ప్రాచీన కళ నేడు టాటూస్ పేరుతో యువతను ఆకట్టుకుంటుంది.సెలబ్రిటీస్ నుండి సామాన్యుల వరకు శరీరంలోని పలు విభాగాల పై రకరకాల చిత్రాలు వేయించుకొని నలుగురిలో ఆకర్షణీయంగా కనిపించడానికి ప్రయత్నిస్తున్నారు.కాగా ఇటువంటి ప్రాచీన కళ ఒకవైపు యువతకు ఫ్యాషన్ గా మారగా,మరోవైపు శరీరంపై ఈ చిత్రాలను చిత్రీకరించే వారికి ఉపాధిగా మారింది. నేడు టాటూస్ వేసే విధానంపై అత్యాధునిక టెక్నాలజీ వచ్చింది.శరీరానికి ఎటువంటి హాని కలగకుండా పర్మినెంట్ గా,తాత్కాలికంగా ఉండే పలు రకాలైన చిత్రాలతో కూడిన టాటూస్ వేస్తున్నారు.గతంలో ఆకుపచ్చ నలుపు రంగు మాత్రమే పచ్చబొట్టుగా ఉండేవి.నేడు అనేక రంగుల్లో టాటూస్ దర్శనమిస్తున్నాయి. ఇటీవల రాత్రివేళల్లో మెరిసే రేడియం రంగును కూడా టాటూస్ కు వినియోగిస్తూ యువత భిన్నంగా కనిపిస్తున్నారు.

### టాటూస్ కళ..యువత ఉపాధికి భళా...

పూర్వకాలంలో గిరిజనలు పచ్చబొట్టు శరీరానికి రక్షణ కల్పిస్తుందని,భౌతికమైన శక్తిని సమకూరుస్తుందని,శరీర నొప్పులు మాయం చేస్తుందని విశ్వసించేవారు. కాల క్రమేయంగా పచ్చబొట్టు పిలవబడే టాటూస్ నేడు నిరుద్యోగ యువతకు ఉపాధి గా మారింది. ట్రెండ్ కు తగ్గట్టుగా యువకులు ఫాలో అవుతున్నారు.మొఖం, మెడ మీద,చేతులకు కాళ్ళలకు ఇలా అనేక శరీర భాగాల్లో వారికి ఇష్టమైనటువంటి చిత్రాలు పేర్లు,జంతువుల బొమ్మలు డిజైన్లు చేస్తూ చిత్రీకరించేవారు ఉపాధి పొందుతున్నారు. అటువంటి వారిలో ప్రత్యేక శిక్షణ పొంది కోదాడ పట్టణంలోని నయానగర్ లో పబ్లిక్ క్లబ్ ఎదురుగా టాటూస్ స్టూడియో ఏర్పాటు చేసి యువకుల శరీరంపై నైపుణ్యంతో పచ్చబొట్లు వేసి ఉపాధి పొందుతున్న యువకుడు సాయి కృష్ణ.

### బెంగుళూరులో శిక్షణ..ఆకర్షణీయంగా చిత్రాలు చిత్రీకరణ: ఆలేటి సాయి కృష్ణ

కోదాడ పట్టణంలో టాటూ స్టూడియో అందుబాటులో లేక అనేక మంది యువకులు మహానగరాలకు వెళ్లి టాటూస్ వేయించుకున్నట్లు తెలుసుకున్న.కోదాడలో టాటూ స్టూడియో ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో బెంగళూరులో రెండు నెలల పాటు టాటూస్ కోర్సులో శిక్షణ పొంది,గడిచిన రెండేళ్ల క్రితం టాటూ స్టూడియో ఏర్పాటు చేశాను.ఎంతోమంది యువకులు వచ్చి టాటూస్ వేయించుకుంటున్నారు. నాతోపాటు మరికొంతమందికి ఉపాధి కల్పిస్తున్న..ప్రభుత్వం సహకరిస్తే స్టూడియోను పెద్దగా ఏర్పాటు చేసి ఎక్కువ మంది యువకులకు ఉపాధి కల్పిస్తా...

# రాజకీయంగా ఎదుర్కోలేక కుట్ర చేస్తున్న రేవంత్ రెడ్డి



### ఏనుగు సుదర్శన్ రెడ్డి

**నేటి సాక్షి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా /ఉప్పల్ ఆగస్టు 6 :** తెలంగాణలో 420 హామీలు,6 గ్యారంటీలలో రేవంత్ రెడ్డి ఇచ్చిన వాటిలో ప్రధానమైనది కల్వకుంట్ల కుటుంబానికి సంబంధించిన అవినీతిని వెలికి తీయడం వారిని శిక్షించడం కానీ రాజకీయ పదవీ కాంక్ష తప్ప పరిపాలనతో ప్రజల జీవితాలను బాగు పరచాలనే బుద్ధి మాత్రం లేదు అహంకార,కుటుంబ విచ్చలవిడి అవినీతికి పరాకాష్ట అయిన కేసీఆర్ కుటుంబాన్ని అటు తర్వాత అంతకన్నా పది రెట్లు అసమర్థుడు రేవంత్ రెడ్డి పాలన చూసిన ప్రజలకు తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పతాక స్థాయిలో పనిచేసిన బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక లాంటి ఈటల రాజేందర్ పై బట్ట కాల్చి మీదేసే ప్రయత్నం చేస్తున్న నీచుడు రేవంత్ రెడ్డి రేవంత్ తప్పులను ప్రశ్నిస్తూ కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న బీజేపీ ని ఈటల రాజేందర్ ను ఉత్తుత్తి లీకులతో ప్రజల్లో బద్నాం చేసే కుట్ర మాత్రమే దేశంలో ఏ రాష్ట్రంలో అయినా ఏ ప్రభుత్వంలో అయినా నిర్ణయాలు మంత్రివర్గ ఉమ్మడి బాధ్యతగా ఉంటాయి,రాజ్యాంగంలో ఆర్టికల్ 164(2) ఇదే అంశాన్ని స్పష్టం చేస్తుంది మేడిగడ్డ బ్యారేజి నిర్మాణం కొరకు ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘానికి నాటి కేసీఆర్ నేటి రేవంత్ రెడ్డి మంత్రి సహచరుడు తుమ్మల నాగేశ్వరరావు సభ్యులే మరి ఆ తుమ్మల నాగేశ్వరరావు ను ఎందుకు విచారణ కమిటీ పిలవలేదు నాటి కేసీఆర్ హయాంలో ఆర్థిక మంత్రి గా నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు జరిపారా? అటువంటి ఆర్థిక అవకతవకలకు మాత్రమే ఈటల రాజేందర్ బాధ్యులు కానీ రేవంత్ రెడ్డి మాత్రం భారాసా అవినీతిని నిరూపించలేక ఆ నెపాన్ని బీజేపీ లో ఉన్న ఈటల పై నెట్టివేస్తున్నారు రాష్ట్రంలో కేసీఆర్ సొంత కొడుకు కేటీఆర్ అయితే దత్త పుత్రుడు రేవంత్ రెడ్డి దత్త పుత్రుడు రేవంత్ ఉన్నన్ని రోజులు కేసీఆర్ & కో జీవితాంతం సేఫ్.. ప్రముఖ నటుడు సూర్య నటించిన సినిమా సింగం సినిమాలో బైట ప్రపంచానికి బద్ద శత్రువులుగా కనిపించే ఇద్దరు విలన్ల లోలోపల ఒక్కటే,అదే విలన్ల పాత్ర ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కేసీఆర్ పోషిస్తూ ప్రజల్ని మభ్య పెడుతూ పబ్బం గడుపుకుంటున్నారు రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదు కాబట్టి పీసీసీ అధ్యక్షుడిగా గత ప్రభుత్వంపై చేసిన అన్ని ఆరోపణలు న్యాయస్థానాల్లో వేసిన కేసులు ఏ ఒక్కదానిపై విచారణ కేసీఆర్ కుటుంబ అవినీతిని నిరూపించే విధంగా కాకుండా కేవలం డైలీ సీరియల్ ను తలపించేలా ఉంది గత ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నిస్తూ న్యాయస్థానాల్లో వేసిన పదుల పిల్స్ (పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్స్) లో ఒక్కదానిపైన అయినా రేవంత్ ముఖ్య మంత్రిగా తన పాజీటీరుతో నిరూపించాడా ? కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాజీవ్ గాంధీ బోఫోర్స్ కుంభ కోణం,దాణా కుంభకోణంలో లాలూ ప్రసాద్ యాదవ్, శిబూ సోరెన్, మధు కోడా, జయలలిత, వంటి నేతల కేవలం వారిపై మాత్రమే కేసులు నమోదు చేసిన పరిస్థితి సీఎం కాక ముందు మీడియా ముందు అడ్డగోలుగా ఆరోపణలు చేసే వ్యక్తి నేడు అన్ని లీకులు చిట్ చాట్ ల పేరుతో సోది చెప్తున్నాడు,మరొక వైపు ఆ చిట్ చాట్ లపై న్యాయస్థానాలు మొట్టి కాయలు వేస్తే మాత్రం అవి తాను అన్న మాటలు కావు అని తప్పించుకునే ప్రయత్నం చేసే పిరికిపంద రేవంత్ రెడ్డి కాళేశ్వరం విచారణ కమిటీ ఇచ్చిన పూర్తి నివేదిక ప్రజా బహుళ్యంలో పెట్టాలి తప్పించి పది పేజీలు తెచ్చి ప్రజలను మోసం చేసే ప్రయత్నం మానుకోవాలి. గతంలో ఆర్థిక శాఖ కార్యదర్శిగా పని చేసి తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో పెద్ద ఎత్తున తెచ్చిన అప్పులకు ఆద్యుడు ఐఎఎస్ రామ కృష్ణరావు పేరును మాత్రం కమిటీ రిపోర్ట్ లో ఎందుకు పేర్కొనలేదు. కేసీఆర్ హామంలో ఆర్థిక శాఖ కార్యదర్శిగా ఆప్పుడైన వ్యక్తి నేడు రేవంత్ రెడ్డికి అదే తరహా అప్పులు తేవడంలో సహకరిస్తూ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యి రేవంత్ సర్కారుకు ప్రాణ వాయువు అయ్యిండు..బలహీన వర్గాల గొంతుక ఈటల రాజేందర్ మాత్రం కంటగింపు అయ్యిండు ఈ సమావేశంలో బిజెపి సినియర్ నాయకులు కాలేరు రామోజి మాజీ ఎంపిటిసి ఏనుగు లక్ష్మారెడ్డి ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, పోచారం మున్సిపల్ అధ్యక్షులు సురేష్ నాయక్ జిల్లా నాయకులు కృష్ణ గౌడ్, మల్లిఖార్జున్ జైపాల్ రెడ్డి, ఘట్కేసర్ మండల కార్యదర్శి రమేష్ నాయుడు, ఓబిసి మోర్చ అధ్యక్షులు సత్యనారాయణ స్థానిక బిజెపి నాయకులు మచ్చేందర్ రెడ్డి మహేష్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో మొదటి స్థానం



**నేటి సాక్షి,బుగ్గారం :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలో బుగ్గారం గ్రామం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మొదటి స్థానంలో ఉంది అని గ్రామపంచాయతీ సెక్రటరీ అక్బర్ పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జూనియర్ పంచాయతీ సెక్రెటరీ అక్బర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో మొత్తం 380 గ్రామపంచాయతీ ఉండగా బుగ్గారం గ్రామం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మొదటి స్థానంలో ఉంది అని మొత్తం 26 ఇండ్లు బేస్మెంట్ పూర్తి కావడం జరిగింది ఇందులో 20 మంది లబ్ధిదారులకు మొదటి విడతగా లక్ష రూపాయలు విడుదల కావడం జరిగింది అని అన్నారు. దీనికి సహకరించిన ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ కి, ఇందిరమ్మ ఇండ్లు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్మెల్యే ని కలిసిన కుషాయిగూడ మార్కెట్ కమిటీ సభ్యులు



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 6 :** సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలసిన కమిటీ సభ్యులు.చర్లపల్లి డివిజన్‌లోని కుషాయిగూడ పాత కూరగాయల మార్కెట్‌కు మంచి రోజులు రానున్నాయి అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.శిథిలావస్థకు చేరిన మార్కెట్‌కు కొత్త రూపం ఇచ్చేందుకు రూ.55 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో మార్కెట్‌ను అభివృద్ధి చేయనున్నారు. నిధులు మంజూరు చేయించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి మార్కెట్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ ,మార్కెట్ అధ్యక్షులు వాకిటి శ్రీనివాస్ రెడ్డి,రమేష్ గౌడ్ ,ఎం రాజీ రెడ్డి,బి రవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నేటి సాక్షి,వేమనపల్లి :** నీల్వాయి విద్యుత్ సబ్ స్టేషన్ 33కేవీ లైన్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉండనుందని విద్యుత్ శాఖ ఏఈ దీక్షిత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నమన్నారు.దీంతో నీల్వాయి, మామడ, కల్మలపేట,కేతనపల్లి, ముల్కలపేట, రాచర్ల,గొర్లపల్లి,కొత్తపల్లి ,దస్నాపూర్, మంగనపల్లి రాజారం, వేమనపల్లి, ఒడ్డుగూడెం, సుంపుటం, జాజులపేట, ముక్కిడిగూడెం, కల్లంపల్లి గ్రామాలకు విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నాలో పాల్గొన్న బీసీ నాయకులు



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 6 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద బుధవారం నిర్వహించిన ధర్నాలో మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం బీసీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా టిపిసిసి ఓబీసీ వైస్ చైర్మన్ టిసి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా మా తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ ఆదేశం మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగనన చేయించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం ఆర్డినెన్స్ తీసుకొచ్చారన్నారు. ఈ 42 శాతం రిజర్వేషన్ ని కేంద్రం ఆమోదించాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పరిచే విధంగా చట్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర బీసీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నట్లు రాజమౌళి శ్రీనివాస్ తెలిపారు

# వీర జవాన్ కు ఉద్యోగ విరమణ అభినందన సత్కారం



- వీర జవాన్ కు స్వాగతం పలికిన గోపన్ పల్లి గ్రామస్తులు

**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 6 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామ యువకుడు తమ్మలి వినయ్ కుమార్ గారు గత 20 సంవత్సరాలుగా దేశ రక్షణ సేవ ఆర్మీ లో బాధ్యతలు నిర్వహించి బుధవారం గ్రామానికి వచ్చిన సందర్భంగా ఆ వీర జవాన్ కు బుధవారం గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో ఉద్యోగ విరమణ చేసిన వీర జవాన్ కు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు భరతమాత ఫోటో జ్ఞాపిక ను అందించడం అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి జిల్లా అధ్యక్షుడు కోట్ల రాందేవ్ రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ హఖ్, గ్రామ మాజీ సర్పంచ్ కమ్మరి రామాచారి, శ్రీకాంత్ రెడ్డి,సురేందర్ రెడ్డి, కుమ్మరి రాంబాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు,కుమ్మరి బుచ్చన్న,వల్లభ్ రెడ్డి,వరుణ్ రెడ్డి,మహేందర్ రెడ్డి, కొండా రెడ్డి,రాంరెడ్డి,భగవంత్ రెడ్డి,మన్యంకొండ,కోట్ల సూరి,శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలకు రక్షణగా నిలుస్తున్న ఆర్.ఎం.పి లు

- ఆర్.ఎం.పి వైద్యుల అపూర్వ సేవలు
- సేవే వారిద్య మంత్రం

**నేటి సాక్షి.కాగజ్ నగర్ రూరల్, ఆగస్టు 6 :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కాగజ్నగర్ మండలంలో మారుమూల గిరిజన తాండాలలోనూ, సాధారణ వైద్య సదుపాయాలు లేని ప్రాంతాల్లోనూ ఆర్.ఎం.పి వైద్యులు ప్రజల ప్రాణాలకు రక్షగా నిలుస్తున్నారు. గ్రామస్థుల తొలి ఆశ, అత్యవసర పరిస్థితుల్లో తొలి అండగా నిలిచే వ్యక్తులు ఈ ఆర్.ఎం.పి లే కావడం గర్వకారణం. ఇటీవల ఊట్పెల్లి సమీపంలోని.ఓగిరిజన తాండాలో నివసిస్తున్న ఓ గర్భిణీకి అత్యవసర శస్త్రచికిత్స అవసరమై రెండు యూనిట్ల రక్తం తక్షణమే కావలసిన పరిస్థితి ఎదురైంది. ఆ సమయంలో స్థానిక ఆర్.ఎం.పి వైద్యుడు తౌటం శ్రీనివాస్. మానవతా దృక్పథంతో స్పందించి, వంగరి ప్రవీణ్. సమన్వయంతో రక్తదాతలను సంప్రదించి వెంటనే మొదటి యూనిట్ రక్తాన్ని సమకూర్చారు. శస్త్రచికిత్స జరిగేంత వరకు తానే అక్కడే ఉండి గర్భిణీకి మానసిక భరోసా కలిగించారు. తరువాత రెండవ యూనిట్ రక్తాన్ని కూడా స్వచ్ఛంద దాతల ద్వారా అందించి, గర్భిణీ ప్రాణాలను కాపాడారు. ఈ ఘటన ద్వారా, ఆర్.ఎం.పి లు కేవలం వైద్యులుగా మాత్రమే కాకుండా, జీవరక్షకులుగా మారుతున్నారని మ–



రోసారి రుజువైంది. గ్రామ ప్రజల నమ్మకాన్ని చూరగొన్న ఈ వైద్యులు, ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా సేవే ధర్మంగా నమ్ముకుని పనిచేస్తున్నారు. ప్రతి గ్రామానికీ ఒక ఆర్.ఎం.పి అంటే, ప్రజలకు ఒక నమ్మకము .ఒక రక్షణ కవచం. ఈ దేశంలో మారుమూల ప్రాంతాల ప్రాణ రక్షణలో ఆర్.ఎం.పి వైద్యుల పాత్ర అమూల్యం. మానవత్వాన్ని నిలబెట్టిన తౌటం శ్రీనివాస్,వంగరి ప్రవీణ్ మరియు సహాయహస్తం అందించిన రక్తదాతలకు హృదయపూర్వక అభినందనలు తెలియచేసిన గ్రామస్థులు. ప్రజలు.

# బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి



- స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి చేయాలి

**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 6** :ఆసిఫాబాద్.కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని తాతియా గార్డెన్ లో ఈరోజు భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావుఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టు నిర్మిస్తే కేంద్ర ప్రభుత్వ సహకారం ఉంటుందని తెలియజేశారు. సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు.మాట్లాడుతూ తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు సాధన కోసం మరియు జీవో నెం.49 రద్దు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, ప్రాణాలకు తెగించి కొట్లాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, మాజీ పార్లమెంట్ సభ్యులు వెంకటేష్ నేత, మాజీ జిల్లా అధ్యక్షులు డా.కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయ, కోట్నాక విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, వీరభద్ర చారి, మాజీ జడ్పీటీసీ అరిగేలా నాగేశ్వర్ రావు, మాజీ ఎంపిపి అరిగేలా మల్లికార్జున్, ఆంజనేయులు గౌడ్, కృష్ణ కుమారి మల్లిక్, కొయ్యాల ఎమ్మాజీ, బోనగిరి సతీష్, మండలాల అధ్యక్షులు, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత కాంగ్రెస్ సర్కార్ వైఫల్యమే



- ఎరువులను బ్లాక్ మార్కెట్ చేస్తుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుంది

**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలంలో రైతులను ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తుందని బిజెపి మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రోజున మండలం కేంద్రంలో తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ ఎరువుల కోసం అన్నదాతలు అరగోస పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. ఎరువులు సకాలంలో అందించడంలో కాంగ్రెస్ సర్కార్ వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. కొందరు ఎరువులను బ్లాక్ మార్కెట్ చేస్తున్న ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో దళారీలు రెచ్చిపోతున్నారని ఆరోపించారు. ముఖ్యంగా గన్నేరువరం మండలంలో రైతులు ఎరువుల కోసం రోజుల తరబడి పడిగాపులు కాస్తున్న పట్టించుకునే నాధుడు కరువయ్యారన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల ఎరువుల కష్టాలను తీర్చుడానికి కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఉన్న రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని పునరుద్ధరించిందని తెలిపారు. అలాగే సబ్సిడీతో అన్ని రకాల ఎరువులను కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రైతులకు ఎరువులను సకాలంలో అందించడంలో విఫలమైందన్నారు. ఎరువులను బ్లాక్ మార్కెట్ చేసిన దళారులను కొందరు వ్యాపారస్తులను చూసి చూడనట్టుగా వదిలేయడంతో రెచ్చిపోతున్నారని తెలిపారు. ముఖ్యంగా ఎరువులను బ్లాక్ మార్కెట్లో అత్యధిక ధరలకు అమ్ముతూ రైతులను నిలువ దోపిడీ చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఎరువుల కొరత సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అటికం రామచంద్రం మచ్చ బాలరాజు పుల్లెల రాము నందికొండ సురేందర్ రెడ్డి కాంతల శ్రీనివాస్ రెడ్డి స్వామి రెడ్డి నరసింహస్వామి లక్ష్మంపతి తదితరులు పాల్గొన్నారు.

# 10 నుండి హజరత్ మొహమ్మద్ గౌస్ బాబా ఉర్సు వేడుకలు



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 6 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో కొలువుదీరిన హజరత్ మొహమ్మద్ గౌస్ బాబా దర్గా 5వ ఉర్సు వేడుకలు ఈనెల 10 నుండి ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏడాది గౌస్ బాబా దర్గా ఉరుసు వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా ఉర్సు నిర్వహకులు వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఉర్సు వేడుకలకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు.ఈ వేడుకలను సజ్జాదే నశిన్ మొహమ్మద్ మగ్దూం బాబా ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉర్సు మొదటి రోజు రాత్రి 9 గంటలకు గుసూలే షరీఫ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అలాగే 11న రాత్రి 9 గంటలకు గందోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అంతేకాకుండా దర్గా వద్ద పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అలాగే 12న ఉదయం 6 గంటలకు అన్నదాన వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బాబా తెలిపారు.

# శంకర్‌పల్లి బస్ స్టేషన్ నుండి విజయవాడకు రాజధాని ఏసీ బస్సు

**నేటి సాక్షి రిపోర్టర్ శంకరపల్లి న్యూస్ :** శంకర్‌పల్లి నుండి విజయవాడకు రాజధాని ఏసి బస్సు (సర్వీస్ నెంబర్ 90061) ఆగస్టు 9వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని బీహెచ్ఈఎల్ డిపో మేనేజర్ సుధ తెలిపారు. ఈ బస్సు ప్రతి శనివారం రాత్రి గం. 9 లకు ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ నుండి బయలుదేరి వయా శంకర్‌పల్లి, బీడీఎల్, పటాన్‌చెరు మీదుగా విజయవాడ చేరుతుందన్నారు. మున్సిపల్, మండల ప్రజలు, ఓడిఎఫ్, బీడీఎల్ ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. బుకింగ్ కొరకు www.tgsrtc bus.in లో సంప్రదించాలని తెలియజేశారు. కార్యక్రమంలో కంట్రోలర్ భూషణ్, రమేష్ పాల్గొన్నారు.

# "హలో బీసీ ఛలో ఢిల్లీ" కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవ్

**బీసీలకు 42 శాతానికి కట్టుబడి ఉన్నాం.**



**నేటి సాక్షి హుజురాబాద్ :** కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని, దానికి మద్దతుగా అసెంబ్లీలో, రాష్ట్ర క్యాబినెట్ లో తీర్మానం చేసి పార్లమెంట్ ఆమోదానికి పంపామని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లోకసభలో బీసీ రిజర్వేషన్ చేయించాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర టీపీసీసి ఉపాధ్యక్షులతో పాటు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలుకు కట్టుబడి బిల్లుకు ఆమోదం తెలిపి రాష్ట్రపతి, గవర్నర్ దగ్గరికి పంపామని వెంటనే ఆమోదం తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పళ్ళ రాజేశ్వర్ రెడ్డిని పరమార్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 6 :** ఇటీవల ప్రమాదానికి గురై, శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించడం జరిగింది.ఎమ్మెల్యే పల్లా ను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురు విద్యార్థులకు బి.టెక్ సీట్లు అలాగే ఫీజు లో రాయితీ కోసం అడగడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జనగామ ఎమ్మెల్యే తప్పకుండా చేస్తానని తెలియజేశారు.

# అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- కట్ట పోచమ్మ, కట్ట మైసమ్మ అమ్మవార్లకు త్రిశూలం బహుకరించిన నల్లమోని బిక్షపతి

**నేటి సాక్షి రిపోర్టర్( సుధాకర్ గౌడ్) షాద్నగర్ న్యూస్ :** షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని భగత్ సింగ్ కాలనీలో ఉన్న కట్ట మైసమ్మ, కట్ట పోచమ్మ అమ్మవార్లకు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు నల్లమోని బిక్షపతి త్రిశూలాలను బహుకరించారు. బుధవారం దేవాలయంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి త్రిశూలాలను అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నల్లమోని శ్రీధర్ మాట్లాడుతూ అమ్మవారిలో ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. కొలిచే భక్తుల పాలిట కొంగుబంగారంగా నిలుస్తున్న అమ్మవార్లను దర్శించుకున్నందుకు కాలనీవాసులే కాకుండా ఇతర కాలనీలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించు కోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఆలయం ఆవరణలో ప్రతి అమావాస్యకు అన్నదాన కార్యక్రమాన్ని సైతం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి దాతలు మరింత ముందుకు వచ్చే సహకరించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో ఆలయ కమిటీ నల్లమోని శ్రీధర్ సభ్యులు జిటి సంతోష్, అందే రాజేష్, అందే జంగరాజ్, నల్లమోని జగన్ , నల్లమోని సురేష్, ఆలయ పూజారి ఫణీంద్ర పంతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూనేటి అంజిల్ రెడ్డి
- గుడిబండ,గోపన్ పల్లి లలో కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సమావేశం

**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 6 :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లోని దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూనేటి అంజిల్ రెడ్డి పిలుపునిచ్చారు. దేవరకద్ర మండలం గుడిబండ, గోపన్ పల్లి గ్రామాలలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిల్ రెడ్డి అధ్యక్షతన మండల సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి(జిఎంఆర్) ఆదేశానుసారం ఈ సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అంజిల్ రెడ్డి ప్రసంగించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఘన విజయంతో గెలిపించుటకు ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలన్నారు. గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల సమన్వయ కమిటీ సభ్యులు హనుమంత్ రెడ్డి, కోన రాజశేఖర్,శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, చంద్రమౌళి, కుమ్మరి రాంబాబు, ఉసెనప్ప, సత్యనారాయణ, జాఫర్, జైపాల్ రెడ్డి, గోపాన్ పల్లి గ్రామ అధ్యక్షుడు కుమ్మరి రాంబాబు, సురేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఫకిరన్న, మహేందర్ రెడ్డి, బుచ్చన్న, శ్రీనివాస్, గోవింద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. గుడిబండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, గౌని అమరేశ్వర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శ్రీనువాసులు, నర్సిములు, మన్యం, రాజేశ్వర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, బాలరాజ్, చంద్రన్న, మదన్ మోహన్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మన్యంకొండలో కొనసాగుతున్న అఖండ దీపారాధన

- వీరభద్ర స్వామి దేవాలయంలో ప్రతిరోజు పూజలు
- 45 రోజులపాటు కొనసాగనున్న దీపారాధన

**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 6 :** మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయమైన మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన క్షేత్రపాలకుడు శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం లో అఖండ దీపారాధన పూజా కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుంది. స్వామివారి అఖండ దీపారాధన పూజా కార్యక్రమాన్ని ప్రతి ఏడాది దేవాలయంలో ఘనంగా నిర్వహించడం అనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పూజా కార్యక్రమాన్ని ఇది నెల 5న దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయంలోని హనుమద్దాసు మండపంలో అఖండ దీపారాధన మొదటి రోజు 24 గంటల పాటు అఖండ విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ పారాయణ పూజా కార్యక్రమాన్ని గద్వాల ఉమాపతి బృందం మరియు మహబూబ్ నగర్ సుధా సత్యసాయి బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. దేవాలయంలో 45 రోజులు పాటు ఈ అఖండ దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఆ మరుసటి రోజు స్వామివారి అగ్నిగుండం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. విశేష దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ వీరభద్ర స్వామి వారిని రకరకాల పూలు, వివిధ ఆభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. దీంతో స్వామివారు అలంకరణలో భక్తకోటికి దర్శనమిస్తున్నారు. అలాగే స్వామివారి దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు. ప్రతిరోజు జరిగే ఈ కార్యక్రమంలో దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త, చైర్మన్ అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానంద చారి, దేవాలయ పురోహితులు, సిబ్బంది వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు పాల్గొంటున్నారు.



# ఐక్య ఉద్యమాల ద్వారానే సమస్యల పరిష్కారం



- టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు వేణుగోపాల్,అజయ్

**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 6 :** ఐక్య ఉద్యమాల ద్వారానే ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ దిశగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయుడు ఫెడరేషన్ కృషి చేస్తుందని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎం.వేణుగోపాల్,డి. అజయ్ అన్నారు. టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు లో భాగంగా బుధవారం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని పిఎస్ బల్సు పల్లి, యుపిఎస్ అడవి అజిలాపూర్, జడ్పిహెచ్ఎస్ కోయిల్ సాగర్,యుపిఎస్ నాగారం, జడ్.పి.హెచ్.ఎస్ గూరకొండ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఈ నెల 23న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయులకు దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు అజయ్, వేణుగోపాల్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శంకర్ ,కృష్ణయ్య మండల ఉపాధ్యక్షులు పవన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఫాక్స్ చైర్మన్ తన్నీరు శరత్ రావు**

**ఆరెపల్లి మోహన్, ఫాక్స్ చైర్మన్ తన్నీరు శరత్ రావు**



**నేటి సాక్షి గన్నేరువరం :**, మండల కేంద్రానికి చెందిన న్యాత లత జీవన్ కుమారుడు న్యాత ప్రణీత్ అర్చన రిసెప్షన్ బుధవారం మండలంలోని గుండ్లపల్లి శ్రీరామ ఫంక్షన్ హాల్ లో జరిగింది. మాజీ ఎమ్మెల్యే మాజీ కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ ఆరెపల్లి మోహన్ బెజ్జంకి మాజీ జెడ్పిటిసి, బెజ్జంకి సింగిల్ విండో చైర్మన్ తన్నీరు శరత్ రావు రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గూడెల్లి తిరుపతి సీనియర్ జర్నలిస్ట్ పిట్టవాలిన చెట్టు పుస్తక రచయిత వర్దిల్లి వెంకటేశ్వర్లు గుండ్లపల్లి మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి మాజీ ఎంపిటిసి న్యాలపట్ల కనకయ్య కాంగ్రెస్ నాయకులు వంగల సత్తిరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొమ్మెర రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ సీనియర్ జర్నలిస్టులు డేవిడ్ సురేష్ కుమార్ శ్రీధర్ రమణారెడ్డి గన్నేరువరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడాల శ్రీనివాస్ గౌడ్ మ్యాదరీ శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్ బూర వెంకటేష్ అనుమండ్ల నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# 75% సబ్సిడీ తో పశుగ్రాస గడ్డి విత్తనాలు

**జిల్లా పశు వైద్య అధికారి సదానందం.**



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా లో పాడి రైతులు తమ భూములలో పశుగ్రాసం సాగుచేయడం కోసం పశుసంవర్ధక శాఖ ద్వారా 75% సబ్సిడీ పై మేలుజాతి హైబ్రీడ్ గడ్డి విత్తనాలు జిల్లాలోని అన్ని పశు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని జిల్లా పశు వైద్యాధికారి సదానందం ఒక ప్రకటనలో తెలియజేశారు. 5 కేజీల మినీకిట్స్ పూర్తి ధర రూ. 500 కాగా సబ్సిడీ రూ. 375 పోను రైతులు చెల్లించ వలసిన ధర రూ. 125/- పశువుల మేత కోసం పశుగ్రాసభూములు తక్కువ అయిన ఈ రోజులలో పాడి రైతులు తనకున్న కొద్దిపాటి భూమిలోనే సంవత్సరం పొడుగునా గడ్డి అందుబాటులో ఉంచుకొని అదికంగా గడ్డి ఉత్పత్తి పొంది అదికంగా పాలు ఉత్పత్తి చేసుకొని రైతులు ఆర్థికంగా ఆరోగ్యంగా లాభాలు పొందవచ్చు అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ..

**గన్నేరువరం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాదరి శ్రీనివాస్**



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలం కేంద్రం నికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు న్యాత జీవన్ లత కుమారుడి ప్రణీత్ అర్చన రిసెప్షన్ వేడుకలలో గన్నేరువరం ప్రెస్ క్లబ్ మండలం అధ్యక్షుడు మాదరి శ్రీనివాస మరియు సభ్యులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బోడ ప్రతాప్ రెడ్డి,బుర్ర కోటేష్ గౌడ్, తేళ్ల రవీందర్, తుమ్మ సతీష్, లక్ష్మణ్, మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ



**నేటిసాక్షి నారాయణపేట. ఆగస్టు 6 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో గల ప్రభుత్వ మోడల్ స్కూల్ ను నారాయణపేట జిల్లా అదరపు కలెక్టర్ వినయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గదులను పలు పరిసరాలను పరిశీలించారు. అదనపు కలెక్టర్ వింత ధన్వాడ మండల ఎంఈఓ గాయత్రి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ధన్వాడ మండల పరిధిలోని మందీపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ధన్వాడ మండల ఎంఈఓ గాయత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
12
గురువారం
7 ఆగస్టు 2025

# ఉప్పల్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి

**కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

- **సత్యనగర్ కాలనీలో రూ.కోటి 50 లక్షలతో పనుల పరిశీలన**



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 6 :** ఉప్పల్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో డివిజన్ అభివృద్ధికి కావాల్సిన నిధులను తెస్తూ పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. సత్యానగర్ కాలనీ లో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.కోటి 50లక్షల నిధులను మంజూరు చేయించి పనులను చేపట్టామన్నారు. ఉప్పల్ డివిజన్ లోని సత్యానగర్ కాలనీలో నిర్మాణం చేస్తున్న సీసీ రోడ్డుతో పాటు ఇతర అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ పరమేశ్వర్ రెడ్డి పర్యవేక్షించారు. డివిజన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రూ. 8 కోట్లతో సూపర్ సక్కర్ అనే యంత్రంతో పూడిక తీత పనులను చేపట్టామని ఈ సందర్భంగా రజితా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ తరహా పనులను ఉప్పల్ డివిజన్‌లో నే చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో సత్యనగర్ కాలనీ అధ్యక్షులు కాటేపల్లి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు కుశంగళ సతీష్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ పోగుల సంజీవ్ రెడ్డి, ట్రెజరర్ శివ కుమార్, కుశంగళ వెంకటేష్ ముదిరాజ్, కృష్ణ మోహన్, చంద్ర శేఖర్, శివ రామ్, బీరప్ప, భాను, రాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈగ అంజన్న, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,అలుగుల అనీల్ కుమార్, జనగాం రామకృష్ణ,భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పోరుకు సై గులాబీ జెండాకు జై



- **చర్లపల్లి లో గులాబీ గుబాళింపు**
- **అచార్య జయశంకర్ కు ఘన నివాళి**

**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్) :** స్థానిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్ తన సత్తా చాటేందుకు గ్రామ గ్రామాన కార్యకర్తలను సన్నద్ధం చేస్తోంది. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాలతో మండలంలోని చర్లపల్లి గ్రామంలో బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ముందుగా అచార్య ప్రో. జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకుని గ్రామంలో నెలకొల్పిన విగ్రహానికి పూలమాల వేసి, ఆయన సేవలను స్మరిస్తూ నివాళిలర్పించారు. పెద్దఎత్తున ర్యాలీగా కదిలి అమరవీరుల స్థూపం కూడలిలో బీఆర్‌ఎస్ పార్టీ జెండా అవిష్కరించారు. అనంతరం బీఆర్‌ఎస్ పార్టీ నేతలు, మండల అధ్యక్షులు సింహచలం జగన్ మాట్లాడుతూ... గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ది ధ్యేయంగా కేసీఆర్ పాలన సాగించిన తీరును వివరించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత హమీలతో గద్దెనెక్కి తీరా అధికారంలోకి వచ్చినాక వాటిని అమలు చేయడం మరిచిందని దీంతో తెలంగాణ లో ప్రజలు ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయారని ఇందుకు నిదర్శనంగా రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సర్కారుకు బుద్ధి చెప్పి మళ్లీ గులాబీ జెండా కు పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మారం జలేంధర్, గాజుల మల్లేశం, పడిదం నారాయణ, రామడుగు రాజేష్, పడిదం వెంకటేష్, బట్టు రామస్వామి, రామగిరి మల్లేష్, కాటు రవి గౌడ్, అరెల్లి బాబా రాజ్, శేరే శ్రావణ్, శేరే సత్తయ్య, శేరే మహేష్, మాదాసు సతీష్, ఆరెల్లి నరేష్, ఉప్పు రాజయ్య, ముక్తి చందు, మేరుగు జానీ, జుంజిపెల్లి సత్తయ్య, మాదాసు జలపతి, చుంచు అనిల్, సాదిక్, తిరుపతి, సాగర్, అజయ్, శంకరయ్య, నాగమల్లు, మహిళ నాయకులు ముంజాల మంగ, మాదాసు శంకరవ్వ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కార్యాలయం లో వైద్య అధికారుల సమావేశం

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్**



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లోజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ న ఐ డి ఓ సి కాంప్లెక్స్ లోని మీటింగ్ హాల్ నందు జిల్లాలోని అందరూ ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు,ఏం ఎల్ ఏచ్ పి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి జిల్లాలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న జాగ్రత్తల గురించి తగు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు నిర్వహించాలని, వీలైనంత మీరే ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగే విధంగా ప్రజలలో అవగాహన కలిగించాలని అందుకు ప్రతి వైద్యాధికారి ఏం ఎల్ ఏచ్ పి లు బాధ్యత వహించాలని సూచించారు. అనంతరం వ్యాధి నిరోధక టీకాలు, అసంక్రమిత వ్యాధులు , టీబీ నియంత్రణ కార్య క్రమల అమలు గురించి సమీక్షించడం జరిగినది. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు జాతీయ నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరుగుతున్న వివిధ రిపేర్ ల గురించి నాణ్యంగా పనులు జరిగే విధంగా చూడాలని సూచించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న 87 ఆరోగ్య ఉప కేంద్రాలలో పనులు నాణ్యంగా జరిగే విధంగా చూడాలని, మూడు నెలల్లో పనులు పూర్తయ్యే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది క్షేత్రస్థాయి సిబ్బంది ఆధార్ బేస్డ్ అటెండెన్స్ సిస్టం ద్వారా ప్రతిరోజు హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో శిశు మరణాలు లేదా మాతృ మరణాలకు సంబంధించి ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. ఈనెల ఆగస్టు 11 న నిర్వహించే నులిపురుగుల నివారణ కార్యక్రమం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏమాత్రం అజాగ్రత్త వహించకుండా నిర్దేశిత లక్ష్యాల మేరకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ హర్ష చౌదరి, అడిషనల్ కలెక్టర్ సుధీర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితాదేవి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ పవిత్ర,వైద్యాధికారులు, ఏం ఎల్ ఏచ్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



- **జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు**
- **జిల్లా ఎస్పీ తుషార్ డూడి**

**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి, ఆగష్టు 06 :** మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ట్రాఫిక్ ఉల్లంఘనల నివారణ చర్యలలో భాగంగా ఆగస్టు నెలలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఎన్ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో సోమ, మంగళవారాల్లో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించగా, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 48 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయబడినట్టు తెలిపారు. వీరిని సంబంధిత న్యాయస్థానాలలో హాజరుపరచడం జరుగుతుందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎస్పీ స్పష్టం చేశారు. అలాగే, అతివేగం, హెల్మెట్ ధారణ, బ్లాక్ స్పాట్ సందర్శన వంటి వాటి పై కూడా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని, ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 6 :** తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర వహించి తెలంగాణకు దిశా దశ చూపించిన సిద్ధాంతకర్త జయశంకర్ అని అవంతిపురం గురుకుల గిరిజన కళాశాల ప్రిన్సిపాల్ జాను నాయక్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం గిరిజన గురుకుల కళాశాలలో జయశంకర్ జయంతి, గద్దర్ వర్ధంతి పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంగ్ల అధ్యాపకులు రాజరత్నం మాట్లాడుతూ జయశంకర్ ఆలోచన విధానం అతని మేధస్సు తెలంగాణ ఉద్యమానికి ఊతం అందించిందని తెలంగాణ కోసమే తన జీవితాంతం త్యాగం చేసిన గొప్ప మహనీయుడని, గద్దర్ తన జీవితాంతం పేద ప్రజల పక్షాన పోరాటం సలిపి పేద ప్రజల బాగోగు లకై నిరంతరం కృషిచేసిన మహనీయుడు అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు అజయ్ కుమార్, సక్ర, పుష్పలత, మంగ్యా నాయక్, బాలరాజు, కళ్యాణ్ కుమార్,అశోక్, రమేష్, శ్రీలత, సరిత తదితరులు పాల్గొన్నారు

# శక్తి యాప్ పై విద్యార్థులకు అవగాహన

**బాపట్ల శక్తి సబ్ డివిజన్ అధికారులు, ఎస్సై శివకుమార్**



**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (ఛందోలు) ఆగష్టు 06 :** బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి ఆధ్వర్యంలో బాపట్ల రూరల్ సర్కిల్ సీఐ ఉత్తర్వుల మేరకు చందోలు ఎస్సై మరియు బాపట్ల శక్తి సబ్ డివిజన్ టీం వారు బుధవారం పిట్టలవానిపాలెం జూనియర్ కాలేజీ లో శక్తి యాప్ ను ఎలా ఉపయోగించాలో విద్యార్థులతో సంభాషించి శక్తి యాప్ ద్వారా విద్యార్థులచే శక్తి టెస్ట్ కాల్స్ చేసి చూపించటం ద్వారా ప్రత్యక్షంగా విద్యార్థులకు శక్తి యాప్ గురించి అవగాహన కల్పించారు. శక్తీ వాట్స్ యాప్ కంప్లైంట్స్ ప్రాధాన్యత, గుడ్ టచ్ అండ్ బాడ్ టచ్ అండ్, సెల్ఫ్ డిఫెన్స్ మరియు సోషల్ మీడియా ద్వారా ఫొటోస్ మార్ఫింగ్ , ఫేక్ వీడియోస్ ఎలా ఎదుర్కోవాలి, యాంటీ డ్రగ్స్, సైబర్ నేరాలు పట్ల విద్యార్థులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారి జీవితం ఆదర్శనీయం

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.**



**నేటి సాక్షి వికారాబాద్ :** తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ని పురస్కరించుకొని వికారాబాద్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో గల జయశంకర్ విగ్రహానికి బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి, నివాళులు అర్పించిన వికారాబాద్ జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల సమగ్రాభివృద్ధి కోసమే తెలంగాణ స్వరాష్ట్రం అని తెలిపిన ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర సాధన కోసం చేసిన త్యాగం మరువలేనిది. తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఆయన ఆశయ సాధనకు మనమందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, మంచన్ పల్లి సురేష్, మాజీ కౌన్సిలర్ అనంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రమణ,సుభాన్ రెడ్డి, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
7 ఆగస్టు 2025


# పొలాల హద్దుల దగ్గర లొల్లికు చెక్కు పెట్టిన అధికారులు

- సమస్యకు పరిష్కారం చూపిన అధికారులు కు ధన్యవాదములు తెలిపిన రైతులు



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి, ఆగష్టు 06 :** బాపట్ల మండలం పుండ్ల గ్రామంలో గతంలో ప్రభుత్వ భూమిని 9మంది రైతులకు సాగు చేసుకునేందుకు భూమిని అందజేసి రైతులకు పట్టాలు మంజూరు చేసింది.అప్పటి నుంచి రైతులు వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు.ఇటీవల హద్దుల వద్ద రైతులకు సమస్య రావడంతో కొందరు రైతులు హద్దులు చూపించి సమస్యను పరిష్కరించాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశాలతో బాపట్ల తహసిల్దార్ షలీమా, సర్వే లక్ష్మీనారాయణ సిబ్బంది పుండ్ల గ్రామంలోని రైతులకు ఇచ్చిన భూములను పరిశీలించి రైతులకు ప్రధాన సమస్య అయిన హద్దుల సమస్యను పరిష్కరించారు. రైతులకు చెందిన పొలాల హద్దు రాళ్ళు వేయించారు. రానున్న రోజుల్లో ఎటువంటి చిన్నపాటి సమస్య లేకుండా సమస్యను పరిష్కరించడం తోపాటు అధికారులకు గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తహసిల్దార్ షలీమా మాట్లాడుతూ మండల ,పట్టణ ప్రజలకు సమస్యలు ఏమైనా ఉన్నా సంబంధిత శాఖ అధికారులకు తెలియ జేయాలని పేర్కొన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని చెప్పారు.

# వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలి



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం -2025 కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం చందారం, దౌడేపల్లి, వెంకట్రావుపేట, కొత్తూరు గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద నిర్వహిస్తున్న నర్సరీలు, మొక్కలు నాటే పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషిచేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని తెలిపారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, 4 దశలలో బిల్లులు సంబంధిత లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దశలవారీగా పనుల పురోగతి ఫోటోలను పోర్టల్ లో నవీకరించాలని తెలిపారు. చందారం, దౌడేపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దౌడేపల్లి పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలను స్వయంగా బోధించి ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. వెంకట్రావుపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ, ఎ. పి. ఓ. వేణుగోపాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయ సాధనాలను కొనసాగిద్దాం

- మక్తల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహా గౌడ్ పిలుపు



**నేటి సాక్షి, నారాయణపేట,ఆగస్టు 6 :** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహా గౌడ్ పిలుపునిచ్చారు బుధవారము మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి గారి నివాసంలో నిర్వహించిన జయశంకర్ సార్ జయంతి వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఎంతో కీలకమైన పాత్రను ఎవరు మర్చిపోరని తెలంగాణ రాష్ట్రం ఉన్నంత వరకు జయశంకర్ సారు ను తెలంగాణ వాదుల హృదయాల లో చిరస్థాయిగా నిలవడం ఖాయ మన్నారు వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలంటే తిరిగి ఈ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం రావాల్సిందేనని ఆయన తెలిపారు ప్రతి కార్యకర్త సంసిద్ధులై పార్టీ బలోపేతం కోసం పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉ ందని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు మాజీ కౌన్సిలర్ అన్వర్ హుస్సేన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అశోక్ కుమార్ గౌడ్ గవినోలనరసింహారెడ్డి శివారెడ్డి జుట్ల సాగరు మమ్మద్ సాదిక్ ఎల్లిగండ్ల బాలప్ప మానాన్ కురువ వినోద్ గుంటి రఘు ఎన్.బి నాయుడు అశోక్ రెడ్డి మమద్ గఫర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరేపల్లి తూర్పు పాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**నేటి సాక్షి ,బాపట్ల జిల్లా ప్రతినిధి(చెరుకుపల్లి) ఆగష్టు 06 :** చెరుకుపల్లి మండలం పరిధిలో ఉన్న ఆరేపల్లి తూర్పుపాలెం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ఎండి ఫారుక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండి ఫారుక్ మాట్లాడుతూ నాట్లు వేస్తున్న రైతులు నారు తీసేటప్పుడు మొక్కలు లేత ఆకుపచ్చ రంగులో ఉంటేనే మొక్కలు త్వరగా నిలబడుతాయిన్నారు. నాలుగు నుండి ఆరు ఆకులు కలిగిన నారును నాటే విధంగా చూసు కోవాలన్నారు. ముదురు. నారు నాటడం వల్ల దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని తెలియజేశారు. లేత నారు పై పైన నాటడం వల్ల ఎక్కువగా పిలకలు తొడిగే అవకాశం ఉంటుందని తెలియజేశారు. నాట్లు వేసేటప్పుడు భూసారాన్ని అనుసరించి ఖరీఫ్ లో. చ. మీ. కు. 20 x.15. .cm కు 33 కుదుళ్లు వచ్చే విధంగా నాటుకోవాలి అన్నారు. నాటిన తర్వాత ప్రతి రెండు మీటర్లకు 30 సెంటీమీటర్లు బాటలు తీసే విధంగా చూసుకోవాలి అన్నారు. ఇలా బాటలు తీయడం వల్ల వరి పైరుకు గాలి వెలుతురు సోకి అనేక చీడపీడల భారీ నుండి తట్టుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు అలాగే ఎరువులు పురుగు మందులు పిచికారి చేసుకొనుటకు మరియు పైరు పరిస్థితి గమనించడానికి కూడా వీలుగ ఉంటుందని అన్నారు. భూసారం ఎక్కువగా ఉన్న పొలాల్లో తక్కువ కుదుళ్ళ అలాగే భూసారం తక్కువగా ఉన్న పొలాల్లో ఎక్కువ కుదుళ్లు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ముదురు నారు నాటేటప్పుడు కుదుళ సంఖ్యను పెంచి కుదురుకు నాలుగు లేదా ఐదు మొక్కలు వచ్చే విధంగా నాటుకోవాలని సలహా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బీడీ రామకృష్ణ. టి ప్రేమ్ కుమార్. గ్రామ వ్యవసాయ సహాయకులు కే శివశంకర్. మరియు ప్రకృతి వ్యవసాయ సహాయకులు. రాఫెల్ బాబు సురేష్ మరియు గ్రామ వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను పాటించాలి

## వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



**నేటిసాక్షి, వికారాబాద్ :** జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశము హాలు నందు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి జిల్లాఅదనపు కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయ శంకర్ 91వ జయంతి వేడుకలు పురస్కరించుకొని వారి యొక్క సేవలను కొనియాడారు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ బాషలలో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణా ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. తెలంగాణా ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని , తెలంగాణా ఉద్యమ సిదంతా కర్త అని వారి ఉద్యమ స్ఫూర్తిని, సేవలను కొనియాడారు. జయశంకర్ కలలుగన్న తెలంగాణ మనకు సిద్ధించిందని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో వెనుకబడిన తరగతుల అబివృద్ధి అధికారి ఉపేందర్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్ , జిల్లా అధికారులు , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తొలితరం, మలితరం తెలంగాణా ఉద్యమకారుడు, సిద్ధాంతకర్త, విద్యావేత్త, సామాజిక కార్యకర్త, తెలంగాణా ఉద్యమ స్ఫూర్తిప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ అని కెఎన్ఎం.₹ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి అన్నారు. జయశంకర్ జయంతిని పురస్కరించుకొని కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జయశంకర్ గారు 1952 లో విద్యార్థి దశలోనే రాష్ట్ర పునర్వ్యస్థీకరణకు వ్యతిరేకంగా, ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని, నదీజలాల అసమాన పంపిణీ ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి మూలకారణమని పేర్కొనేవారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో మేధావులు నిశ్శబ్ద ప్రేక్షకులుగా ఉండకూడదని, వారు కూడా ఉద్యమ సారధులు కావాలని చెప్పి ఒక బలమైన మేధావి బృందాన్ని ఏర్పాటుచేశారని, మనం యాచక దశనుండి శాసక దశకు రావాలని, మన వనరులు మనకున్నాయి, వాటిపై మనకే అధికారారం కావాలని పోరాడి, “మా తెలంగాణ మాగ్గావాలి” అనే నినాదంతో ప్రజలందరిలో ఉద్యమ పోరాటాన్ని రగిలించిన అగ్నిశిఖ ప్రొఫెసర్ జయశంకర్ అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణా సమస్యను అందరికీ తెలియజేయడానికి జనసభను ఏర్పాటుచేసారని, తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో తెలంగాణా సమస్య గురించి అనేక వ్యాసాలు రాశారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసి సమన్వయకర్త నాగరాజు, అధ్యాపకులు శివకృష్ణ, వెంకటరమణ, నరేశ్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి ఆగస్టు 06 :** తెలంగాణ ఉద్యమ నిర్మాత ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జన్మదిన వేడుకలను నల్లబెల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్, మండల రెవెన్యూ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి మండల అభివృద్ధి అధికారి, మండల రెవెన్యూ అధికారి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తెలంగాణ సాధనలో ఆయన పాత్ర కీలకమన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించే వరకు ఉద్యమాన్ని నడిపించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి, తహసిల్దార్ ముప్పు కృష్ణ, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY



# సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తం చెయ్యండి

- పట్టణంలో విష జ్వరాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి
- ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా అందించాలి
- దోమల ప్రభావం లేకుండా పిచికారి చేయండి
- బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి, ఆగష్టు 06 :** ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తం చేయాలని మున్సిపల్ అధికారులకు సచివాలయం సిబ్బంది ఏఎన్ఎం లకు జిల్లా వైద్యాధికారిని విజయమ్మ అన్నారు.బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ వారైన జె.వెంకట మురళి ఆదేశాలను అనుసరించి పురపాలక సంఘ కమిషనర్ వారి ఛాంబర్ నందు బుధవారం సచివాలయ పారిశుద్ధ్య మరియు పర్యావరణ కార్యదర్శులు, ఏఎన్ఎం లు మరియు ఎమినిటీ సెక్రటరీలతో బాపట్ల జిల్లా వైద్యాధికారిణి విజయమ్మ మరియు మునిసిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి సీజనల్ వ్యాధులపై ప్రజలకు కలిగించు అవగాహన గూర్చి తీసుకోవలసిన చర్యలను గురించి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశము నందు జిల్లా వైద్యాధికారిణి వారు మాట్లాడుతూ ప్రమాదకర సీజనల్ వ్యాధులైన డెంగ్యూ మలేరియ మరియు టైఫాయిడ్ వంటి విష వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వాటిపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వాటి నివారణ చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే - ఫ్రైడే కార్యక్రమమును తప్పక నిర్వహించాలని సూచించారు. అందులో భాగంగా గృహాల మధ్య నీటి తొట్టెల నందు ఎక్కువ రోజులు నుండి (రెండు రోజుల కంటే ఎక్కువ)నీటి నిల్వలను ఉంచరాదని అట్లు ఉన్న నీటి నిల్వలను,కొబ్బరి బోండాలను, ప్లాస్టిక్ వ్యర్థాలను పనికిరాకుండా నిరుపయోగంగా గృహాల మధ్యలో ఉన్న వస్తువులను తొలగించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా ప్రతిరోజు పర్యటించి వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.అనంతరం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాలను గుర్తించి తాగునీటి సరఫరా సక్రమంగా జరుగుచున్నది లేదో పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతిరోజు నీటి నమూనాలను సేకరించి క్లోరిన్ పరీక్షలను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతిరోజు ప్రధాన మరియు అంతర్గత వీధుల నందు పర్యటించి త్రాగునీటి పైపులైను లీకేజీలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన వాటిని సరిచేయాలని ఆదేశించారు. ప్రతిరోజు వార్డుల నందు నిర్వహించే పారిశుద్ధ్య కార్యక్రమాలను గురించి పారిశుద్ధ్య కార్మికులకు సూచనలు చేసి పారిశుద్ధ్యం మెరుగు పడే విధంగా కృషి చేయాలని అన్నారు. దోమలు ప్రబలకుండా డ్రైనేజీల నందు యాంటీ లార్వాల్ పిచికారి తప్పక చేపట్టాలన్నారు.ప్రధాన డ్రైనేజీల నందు మరియు వార్డుల అంతర్గత డ్రైనేజీల నందు మట్టి పూడికలు ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు.పురపాలక సంఘానికి పట్టణ ప్రజలు కూడాను సహకరించి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రాణాంతక వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకొని పట్టణ పారిశుధ్యంలో విషయంలో మీ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆశించారు. ప్రజారోగ్యం విషయమై పై తెలిపిన సూచనల అమలులో సిబ్బంది అందరును విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అట్లు లేని యెడల క్రమశిక్షణ చర్యలకు వెనుకాడేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశము నందు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యస్. యస్.కృష్ణారెడ్డి ,పట్టణం లోని అన్ని పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యులు, శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్. కరుణా మరియు ప్రజారాజ్య విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన మరికల్ కాంగ్రెస్ నాయకులు



**నేటి సాక్షి నారాయణపేట ఆగస్టు 6 :** ఢిల్లీలో బిసి 52 రిజర్వేషన్ కోసం జంతర్ మంతర్ దగ్గర నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరిని నారాయణపేట జిల్లా మరికల్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పేట ఓబీసీ జిల్లా నాయకులు గొల్ల కృష్ణయ్య మరికల్ మండల నాయకులు బొంత మొగులయ్య గొల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రంగనాయక స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 6 :** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో గురువారం మాజీ ఎమ్మెల్యే శేఖర్ జడ్చర్ల సమీపంలోని గుట్టపై కొలువుదీరిన స్థానిక రంగనాయక స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. అలాగే స్థానిక అయోధ్య నగర్ రోడ్ నెంబర్ 4 లో ఉన్న నేచర్ సిటీ లో కార్యకర్తలను కలవడానికి మాజీ ఎమ్మెల్యే శేఖర్ అందుబాటులో ఉంటున్నట్లు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ యువసేన నాయకుడు పెద్ద చింతకుంట వేణుగోపాల్ తెలిపారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్ట్ 6 :** పేట జిల్లాలోని పరిధిలోని లాల్కోట క్రాస్ దగ్గర గల మోడల్స్ హై స్కూల్లో బుధవారం కొత్తపల్లి ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గౌతమ్ మోడల్ హైస్కూల్ కరస్పాండ్ రాజేందర్ రెడ్డి గారు ప్రిన్సిపాల్ రాధిక మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## విజయం దిశగా ప్రతి ఒక్క కార్యకర్త పోరాడాలి




**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో మాజీ మంత్రి ఈశ్వర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ గ్రామ విస్తృత సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షుడు గోస్కుల జలంధర్ నేతృత్వంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జలంధర్ మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో వార్డు నుంచి జెడ్పిటీసీ వరకు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను నిర్లక్ష్యం చేస్తూ, రైతులను సమస్యల్లో ముంచుతోందన్నారు. ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయిన పట్టించుకునే వారు కరువయ్యారు అన్నారు, యూరియా కి చెప్పులు లైన్ లో పెట్టే పరిస్థితి వచ్చిందన్నారు.స్థానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించుకుంటే ప్రభుత్వం ఇచ్చిన హామీలు కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించి హామీలు నెరవేర్చే దిశగా పని చేస్తారన్నారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ గొల్లపల్లి మండల నాయకులు మరియు గ్రామ బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుల సమస్యలపై దృష్టి సారించండి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ను కలిసిన రిప్రజెంటేషన్ అందించిన మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి, ఆగష్టు 06 :** బాపట్ల పట్టణం పటేల్ నగర్ లోని బీజేపీ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ ను కలిసి రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సైనికులు మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మాజీ సైనికులు అన్నారు.ల్యాండ్ కోసం అప్లై చేసుకోవటానికి ఉన్నటువంటి మూడు సంవత్సరాల కాల పరిమితిని ఎత్తివేసి తన జీవిత కాలంలో ఎప్పుడైనా ల్యాండ్ కోసం అప్లై చేసుకోవటానికి వెసులుబాటు కల్పించాలి అని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో లోని 26 జిల్లాలలో జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసులు సరిపడా ఉద్యోగస్తులతో పెట్టేలా చర్యలు తీసుకోవాలని, బాపట్లతో సహా, ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్ లో సైనిక్ వెల్ఫేర్ ఆఫీసుల కొరకు, వార్ వె-ెమోరియల్ కొరకు మరియు మాజీ సైనికుల ఆఫీసుల కొరకు స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మొదలగు వాటిలో ఉద్యోగాల కోసం వెలువడుతున్న నోటిఫికేషన్ లలో మాజీ సైనికులకు ఏజ్ రిలాక్సేషన్ ఇవ్వకపోవడం వలన అన్యాయం జరుగుతుంది అని, ఉద్యోగ అవకాశాలలో మాజీ సైనికులకు కేటాయిస్తున్న రెండు శాతం రిజర్వేషన్ లను పెంచి పది శాతం చేయాలి అని, సైనికుల మరియు మాజీ సైనికుల పిల్లల కు ఎదురు అవుతున్న స్థానికత్వ సమస్యను పరిష్కరించాలి అనిరేషన్ కార్డులు మాజీ సైనికులకు ఇవ్వాలి అని మరియు రేషన్ షాప్ లలో మాజీ సైనికులకు కూడా రిజర్వేషన్ పద్ధతిలో కేటాయించాలి అని రెప్రజెంటేషన్ లో కోరినట్లు మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. రాష్ట్రంలో ఉన్న మాజీ సైనికుల సమస్యలపై త్వరలో ప్రత్యేకమైన వర్క్ షాప్ నిర్వహించనున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ తెలిపినట్లు మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు.కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణా రావు, జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలా శివా రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, డి వెంకటేశ్వర్లు మొదలగు వారు పాల్గొన్నారు.

# సముద్రపు సాగుతో మత్స్యకారులకు జీవనోపాధి

- సముద్రపు సాగు ద్వారా రైతులకు కొత్త ఆదాయ
- కప్పఫికస్ తో స్థానిక ప్రజలకు ఉపాధి
- పెద్దగంజాంలో సముద్రపు సాగును పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి, (పర్చూరు) ఆగష్టు 06 :** పెద్దగంజాం సముద్ర తీరప్రాంతాల్లో కప్పఫికస్ అల్వారెజి అనే సముద్రపు సాగుకు మెరుగైన అవకాశాలు ఉన్నాయని, దీని ద్వారా స్థానిక మత్స్యకారులకు, రైతులకు



కొత్త ఆదాయ వనరులు ఏర్పడతాయని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. పెద్దగంజం సముద్ర తీర ప్రాంతంలో సముద్రపు ఫార్మింగ్ కప్పఫికస్ అల్వారెజి పంటను ఎమ్మెల్యే ఏలూరి సందర్శించారు. ఈ సందర్భంగా పంట సాగు విత్తనోత్పత్తి, మార్కెటింగ్ , ప్రాసెసింగ్ తదితరు అంశాలపై స్థానిక రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ తీరప్రాంతాలలో సివిడ్ సాగు స్వల్ప వ్యయంతో పర్యావరణానికి హానీ లేకుండా చేపల వేట పై ఆధారపడిన జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా సబ్సిడీపై రాఫ్ట్ ,పైపులు ఎదురు కర్రలు ట్యూబ్ లైన్ అందించేలా చొరవ చూపాలన్నారు.కప్పఫికస్ అల్వారెజి అనేది ఒక రకమైన ఎరుపు సముద్రపు తారు మొక్క అన్నారు.ఇది ముఖ్యంగా కరేజీనన్ అనే ఔషధ మరియు ఆహార పరిశ్రమలలో విస్తృతంగా ఉపయోగించే పదార్థాన్ని ఉత్పత్తి చేయడంలోఉపయోగపడుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా దీనికి విపరీతమైన డిమాండ్ ఉన్నదని, మన తీరప్రాంతాలలో దీని సాగు కోసం అవసరమైన పర్యావరణం, అవకాశాలు ఉన్నాయన్నారు. మత్స్య కారులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాన్ని కల్పిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర సముద్ర పరిశోధనా సంస్థల సహకారంతో, నియోజకవర్గంలోని తీరప్రాంతాల లో ఈ సాగును ప్రవేశ పెట్టేందుకు చర్యలు తీసు కుంటున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు పోద వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఆజాద్, ఇంకొల్లు మండలం అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, నాయకులు అసోసి సుబ్బారెడ్డి, బ్రహ్మారెడ్డి, వెంకటరెడ్డి, కృష్ణ, కోటయ్య, యార్లగడ్డ లక్ష్మీ , సత్యనారాయణ, రైతు వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో రక్షా బంధన్

- ముఖ్య అతిథిగా హాజరైన భీష్మ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి
- రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి సోదరభావాన్ని చాటిన బ్రహ్మ కుమారీస్



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 6 :** అహింసను పారదోలి ప్రజల్లో సోదరభావాన్ని నింపేందుకు రక్షా బంధన్ ఎంతగానో దోహదపడుతుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో బుధవారం నారాయణపేట శాఖ కార్యాలయంలో రక్షాబంధన్ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ ను పురస్కరించుకొని అనాథ పిల్లలు, వివిధ నేరాలు చేసి జైళ్లల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు రాఖీలు కడుపు వారిలో పరివర్తన తీసుకువచ్చేందుకు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డికి, ఫౌండేషన్ సభ్యులకు నిర్వాహకులు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో బెహన్ బీకే.మహాదేవి, బీకే.జయ, బీకే.అనసూయ, ఆత్మీయులు బీకే.నరేందర్, బీకే.వెంకటేష్, రాఘునాథ్, ప్రభులింగం, బీకే.ప్రీతి, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, సల్ల వెంకటేష్, నర్సింహనాయుడు, శివరాజ్, నర్సింహ, ఎం.సంతోష్, జె.కె.అనిల్, కృష్ణయాదవ్, వై.సంతోష్, ఎం.నందుకుమార్, రాజప్ప గౌడ్, అశోక్, నర్సింహ, రుద్రారెడ్డి, చామకూర నగేష్, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ



- బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి

**నేటి సాక్షి వికారాబాద్:** ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 100 శాతం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందే తప్ప బీసీల కోసం కానేకాదు. కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ మాట తప్పింది. మైనారిటీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్ ను అమలు చేయాలనుకుంటోంది. బీసీలను ఘోరంగా మోసం చేస్తోంది. అందుకే కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైంది.పార్టీ లైన్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నా అసలైన ఉద్దేశ్యం బీసీల హక్కుల పరిరక్షణ కాదు ముస్లిం రిజర్వేషన్లకోసమే.బుధవారం న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నా, బీసీల హక్కుల కోసం కాదు. ఇది ముస్లింలకు రిజర్వేషన్ల అమలును లక్ష్యంగా పెట్టుకున్న కార్యక్రమమే తప్ప, బీసీలపై చిత్తశుద్ధితో పోరాటం కాదు.కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. కానీ ఇప్పుడు బీసీ బిల్లు పేరిట అందులో 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు కట్టబెట్టాలని చూస్తోంది. అంటే అసలు 42 శాతంలో బీసీలకు అందేది కేవలం 32 శాతం మాత్రమే! కాంగ్రెస్ పార్టీ తామే ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ నుంచి మాట తప్పింది. మైనారిటీ ఓట్ల కోసమే ముస్లిం డిక్లరేషన్ అమలు చేయాలనుకుంటోంది. బీసీలను ఘోరంగా మోసం చేస్తోంది. అందుకే ఈ ధర్నాకు బీసీల మద్దతు కనిపించడం లేదు. కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదు ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనే. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామంటే మాత్రమే మేము మద్దతు ఇస్తాం. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా?ఉమ్మడి ఏపీ, తెలంగాణాలో 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? రాష్ట్ర కేబినెట్ లో, నామినేటెడ్ పదవులను ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా? లోక్ సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో కాంగ్రెస్ సమాధానమివ్వాలి. మీరు బీసీలకు హక్కుల గురించి మాకు నీతులు చెప్పాలనుకోవడం అపహాస్యం కాకపోతే మరేమిటి? ముస్లిం ఓట్ల కోసమే కాంగ్రెస్ బీసీల నెపం తీసుకుంటూ, రిజర్వేషన్లను మళ్లిస్తోంది. కేంద్రంపై నెపం మోపి బీసీ రిజర్వేషన్ల నుండి తప్పుకోవాలనుకుంటున్న కాంగ్రెస్ యూపీ, బెంగాల్, బీహార్ తరహాలోనూ తెలంగాణలోనూ కాంగ్రెస్ కు కనుమరుగవడం తథ్యం దేశానికి తొలి బీసీ ప్రధానిని చేసిన ఘనత బీజేపీదే. ఇప్పటివరకు 27 మంది బీసీలను కేంద్ర మంత్రులుగా, అనేక రాష్ట్రాల్లో బీసీ సీఎంలుగా నియమించిన ఘనత కూడా బీజేపీదే. అదే కాక, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతి పదవిని సాధించి పెట్టింది. 100 శాతం ముస్లింలకు రిజర్వేషన్లను అమలు చేసి, హిందువులను వెనుక బెట్టాలన్నది వారి దురు ద్దేశం. ఇది అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి విరుద్ధం. కాంగ్రెస్‌కి తగిన బుద్ధి చెప్పే రోజు రాబోతుంది. బీసీ రిజర్వేషన్ల నెపం కేంద్రంపై మోపి తప్పించుకునే ప్రయత్నాన్ని బీసీ సామాజిక వర్గాలు చూస్తూ ఊరుకోవు. ఉత్తరప్రదేశ్, బెంగాల్, బీహార్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎలా కనుమరుగైందో, తెలంగాణలోనూ అదే జరగనుంది. బలహీన వర్గాల ప్రజలు కాంగ్రెస్‌ను భూస్థాపితం చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.ఈ కార్యక్రమంలో వికారాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ,బిజెపి సీనియర్ నాయకులు ప్యాట శంకర్, మోహన్ రెడ్డి ,రాఘవేందర్, గురుపాదప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

- బిఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ ( కోక్కుల వంశీ ) :** తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ తొలి ఉద్యమ జ్యోతి ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి సందర్భంగా బుధవారం బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఎక్కడ పెళ్లి చేసుకుంటే కుటుంబానికే పరిమితం ఆయితనో నా ఆశయం తెలంగాణ స్వరాష్ట్ర సాధన, ప్రత్యేక రాష్ట్రం ఆనీ చెప్పి తన జీవితాన్నే త్యాగంచేసిన వ్యక్తి ప్రోఫేసర్ జయశంకర్ సార్ ఆనీ నాయకులు స్మరించుకున్నారు.స్వరాష్ట్రం కోసం పరితపించిన జయశంకర్ సార్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరకాలం శాశ్వతంగా నిలిచిపోయిన గొప్ప వ్యక్తి అనీ ఆయనను కొనియాడారు. బాల్య దశలోనే 1969 తోలి దశ ఉద్యమంలో జైలుకు వెళ్లి ఆనాడు ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ అనే నినాదంతో జయశంకర్ గారు తన ఉద్యమాన్ని మొదలుపెట్టి, కెసిఆర్ సభల ద్వారా ప్రజలను తెలంగాణ ఆస్థిత్వం కోరకు,ఆత్మగౌరవ పోరాటానికి జాగృతం చేయడానికి పార్టి వెంట ఉండి శాంతియుతంగా,ప్రజాస్వామ్య పద్ధతిలో స్వరాష్టం సిద్ధించడానికి అనేక మార్గాలను అనుసరించడానికి దోహదం చేశారు జయశంకర్ సార్.ఒక మామూలు కార్యకర్తగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించేందుకు అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తిని ఈరోజు స్మరించుకుంటూ ఆయన జయంతి వేడుకలు పార్టీ ఆధ్వర్యంలో జరపడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, సిరిగిరి చందు, మారం కుమార్, నరాల శేఖర్, జోగిని శంకర్, నాయకులు కుమ్మరి శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, నీరటి మల్లేశం, కృపాల్, వెంకట్ రెడ్డి, పోతు అనిల్ కుమార్, ఉమర్, దేవరాజు, సందీప్, పర్వేజ్, హరీష్ గౌడ్, దమ్మ భాస్కర్, రాకేష్ , పందుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయం



- విశ్వబ్రాహ్మణ సంఘం ఆద్వర్యంలో జయంతి వేడుకలు

**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం తెలంగాణ సిద్ధాంత కర్త, విశ్వకర్మ ముద్దు బిడ్డ ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 91వ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీనికి హజరైన మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాస రావు, సంఘం అద్యక్షులు సీపెల్లి శంకర్, పలువురు విశ్వబ్రాహ్మణులతో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం పీఎస్ఆర్ మాట్లడుతూ..తొలిదశ ఉద్యమానికి ఊపిరిగా, మలిదశ పోరాటానికి దిక్సూచిగా నిలబడి స్వరాష్టం కోసం తపించిన మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్ అని, ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి నాగసముద్రాల శ్రీనివాస్, కోశాధికారి మడుప మనోహర్, ఉపాధ్యక్షుడు సింహరాజు సత్యనారాయణ, రాజారాంపల్లి, కొత్తపేట, గుల్లకోట, పాతగూడూరు, ముంజంపల్లి గ్రామాల విశ్వబ్రాహ్మణ సంఘాల అధ్యక్షులు మడుప సత్యనారాయణ, పాలోజి శ్రీనివాస్, సింహరాజు లక్ష్మీణా చారి, చింతల రమేష్, సజ్జనపు శ్రీనివాస్, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం యువజన సంఘం అధ్యక్షుడు మడుప శ్రీకాంత్, మండల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి స్వామి గుడి ధూప దీప నైవేద్య నిత్య అర్చకుడు తిప్పర్తి గౌరయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి దిశగా మరో అడుగు

**ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



**నేటి సాక్షి జోగులాంబ గద్వాల :** జిల్లాలో అభివృద్ధి పథం: కొత్త ప్రభుత్వ భవనాల నిర్మాణానికి భూముల కేటాయింపు గద్వాల జిల్లా అభివృద్ధి దిశగా మరో అడుగు వేసింది. గద్వాల్ నియోజకవర్గం వివిధ మండలాల్లో సబ్ స్టేషన్లు, ఆసుపత్రులు, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, సామాజిక సంక్షేమ భవనాల నిర్మాణానికి భూములను కేటాయిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోవడం హర్షనీయం అన్ని వెల్లడించిన గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి. విద్యుత్ రంగానికి గ్రీన్ సిగ్నల్ మండలాల అభివృద్ధిలో విద్యుత్ సరఫరా కీలకం. అందుకోసం: మొత్తం 40.22 గుంటల భూమిని 33/11 కె.వి మరియు 132/33 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి కేటాయించారు. ధరూర్ మండలంలోని గుడ్డెందొడ్డి, పెద్దపాడు, మల్దకల్ మండలంలోని ఉలిగేపల్లి, కుర్తిరవులచెరువు, గట్టు మండలంలోని రాయపురం, సోంపురం గ్రామాల్లో సబ్ స్టేషన్లు నిర్మించనున్నారు. 12.30 ఎకరాల విస్తీర్ణంలో 18.7 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టులు జరుగుతాయి. ఆరోగ్య రంగానికి ఊపు .ధరూర్ మండలంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన 1 ఎకరం భూమిని పరుమల శివారులో కేటాయించారు.ఈ ఆసుపత్రికి ప్రత్యేకంగా 33/11 కె.వి సబ్ స్టేషన్ నిర్మాణం కోసం 4.5 కోట్లు మంజూరు చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం సిద్ధం డిడిఓ/ఆర్టీవో/యువో భవన సముదాయం నిర్మాణానికి 5 ఎకరాల భూమిని సర్వే నెం. 368/పి.లో కేటాయించారు.ఇది ప్రజలకు ఆధునిక సేవలు అందించే కేంద్రంగా మారనుంది. రైతుల కోసం మద్దతు మల్దకల్ పిఎసిఎస్ భవన నిర్మాణం, వరి కొనుగోలు కేంద్రం నిర్మాణానికి 4 ఎకరాల 2 గుంటలు కేటాయించారు.ఇది రైతులకు నేరుగా లబ్ధి చేకూర్చే చర్య. విద్యుత్ పరికరాల డంపింగ్ యార్డ్ గద్వాల సర్కిల్కి సంబంధించి 5 ఎకరాల భూమిలో విద్యుత్ పరికరాల సబ్ స్టోర్ (డంపింగ్ యార్డ్) నిర్మాణానికి భూమి కేటాయించబడింది నిల్వ కేంద్రాలు & సామాజిక సంక్షేమ 10,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో రెండు గిడ్డంగుల కోసం 10 ఎకరాల భూమిని కేటాయించారు. బీసీ స్టడీ సర్కిల్, రెష్టి శిక్షణ సంస్థ, జిల్లా సమాఖ్య భవనాల కోసం కూడా ప్రత్యేక స్థలాలు కేటాయించారు.విద్యాభివృద్ధికి కేంద్ర బిందువుగా మల్దకల్ మల్దకల్ మండల కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం కోసం 5 ఎకరాల 20 గుంటల భూమిని కేటాయించారు.ఇది గ్రామీణ విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించనుంది. తెలిపారు.

# గాలిలో ఆగిపోయిన గల్ఫ్ కార్మికుని గుండె

**అత్యవసరంగా 'ముంబై' విమానాశ్రయంలో ల్యాండింగ్**



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** కోరుట్ల పట్టణానికి చెందిన శ్రీరాముల శ్రీధర్ కొన్ని సంవత్సరాలుగా గల్ఫ్ లో బతుకుదెరువు కోసం జీవనం కొనసాగిస్తున్నారు. మంగళవారం వేకువజామున ఒంటి గంటకు దమ్మామ్ నుంచి హైదరాబాద్ కు వస్తుండగా మార్గమధ్యంలోనే 'హార్ట్ ఎటాక్'తో విమానంలోనే తుదిశ్వాస విడిచారు. తనకు శ్వాస ఆడటం లేదని విమానయాన సిబ్బందితో తెలియజేయగా, విమానాన్ని వెంటనే ముంబై అత్యవసర ల్యాండింగ్ చేశారు. వెంటనే స్పందించిన డాక్టర్లు.. విమానశ్రాయ సిబ్బంది అతనికి సీపీఆర్చేయగా, ఎలాంటి చలనం లేకపోవడంతో మృతిచెందినట్టు వైద్యులు ప్రకటించారు. మృతునికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఈ ఘటన స్థానికంగా విషాదం నింపింది.

# మహనీయులకు బీఆర్ఎస్‌నివాళి



**నేటి సాక్షి, కొమురంభీం ఆసిఫాబాద్ ప్రతినిధి:** ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా, బీఆర్ఎస్ సిర్పూర్ నియోజకవర్గం నాయకులు బుధవారం ప్రాణహిత భవన్‌లో వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యామ్ రావు మాట్లాడుతూ గద్దర్ జయశంకర్ ముందుచూపుతో తెలంగాణ రాష్ట్ర సాధనకు బీజం వేశారన్నారు. వారి త్యాగాలే ఈ రాష్ట్రాన్ని సాకారం చేశాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు మోయిన్, మండల కన్వీనర్ పార్వతీ అంజన్న, టౌన్ కన్వీనర్ ముస్తాఫిజ్, నాయకులు అర్షద్ హుస్సేన్, బండి వాసు, తాళ్లపల్లి కార్తీక్, బాబర్, సుజిత్, హబీబ్, అమన్, సల్మాన్, భవుతోష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ లలితా, మహిళా నాయకులు బినా మిరిద, రింకు మండల్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కప్పతల్లీ.. జర వానలు కురిపించమ్మా!

**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ):** తెలంగాణలో ఇదొక పురాతన సంప్రదాయం.కులహరవాల్సిన సమయం లో వానలు కురవకపోతే.. చెరువులు.. కుంటలు.. వాగు లు.. ఒర్రెలు..ఎండిపోయినై..బండకింద ఉన్న కప్పతల్లు లూ జర మీరైనా 'వానదేవుడి'కి చెప్పి వర్షాలు కురిపించం డమ్మాంటూ పల్లెల్లో 'కప్పలకు–పెళ్లిల్లు' చేయడం.. రోకలికి 'కప్పలను–ముల్లె'కట్టి ఇంటింటికి తిరిగి స్నానాలు చేయి స్తుంటారు.! సరిగ్గా ఇదే పద్ధతిలో.. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో బుధవారం 'కప్ప తల్లి' ఆటలాడారు. ఈమేరకు ఆలయ కమిటీ వైస్ చైర్మన్ పిసరి భూమయ్య ( రెడ్డి ) నేతృత్వంలో రోకలికి 'కప్పలను–ముల్లె'గాకట్టి వాడవాడన తిరిగి.. ఇంటిముందుకొచ్చి నిలబడడంతో..ఇంటోల్లు బిందెడు నీళ్ల కుమ్మరించారు. 'ఒక్కబిందెడు నీకు.. నూరు బిందెలు మాకు..' కప్పమ్మా.. కరుణించమ్మాంటు పల్లెపాటలతో ఊరేగిస్తూ గ్రామ ప్రజలందరూ కలిసి బ్రహ్మదేవుడికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి ఒక్కపొద్దులు విడిచారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని బ్రహ్మ దేవునికి కోరుకున్నట్టు పిసరి భూమయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు..







# చదువుతోనే ఉజ్వల భవిష్యత్

## సామాజిక కార్యకర్త శ్రీ సాయి కుమార్




**నేటి సాక్షి,చేర్యాల :** మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సామాజిక సేవకులు శ్రీ సాయి కుమార్ హైదరాబాద్ వారు బుధవారం స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రతీ ఏటా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు దాతను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయులు దొంగల ఆయిల్ రెడ్డి, ఈగ ఆంజనేయులు, కర్రోల్ల విజయ్ కుమార్, సంధ్యారాణి, కవిత, స్వరూప, మేడ బోయిన కుమార్, పెంబర్ల యాదగిరి, అంగన్వాడి టీచర్ అండాలు, ఉపేందర్ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్యుడి అడుగుజాడల్లో పయనిద్దాం

## ఉద్యమాన్ని శాసించిన మహనీయుడు ఆచార్య జయశంకర్

## నివాళి అర్పించిన తిప్పన విజయసింహా రెడ్డి

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అడుగుజాడల్లో పయనిద్దామని తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలో రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన సహచర బీఆర్ఎస్ నాయకులతో కలిసి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం తిప్పన విజయసింహా రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనే తన శ్వాసగా జయశంకర్ సార్ జీవించారని అన్నారు. ఉద్యమాన్ని శాసించిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. ఉద్యమ శ్రేణుల్లో ఆయన నింపిన స్ఫూర్తి తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేసిందని అన్నారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తి కారణంగా తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని చెప్పారు. 'పుట్టుక నీది...చావు నీది... బతుకంతా తెలంగాణది' అంటూ ఉద్యమకారులను చైతన్యపరిచారని అన్నారు. తొలి, మలి దశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి దిక్సూచిగా నిలిచి మార్గదర్శనం చేశారని అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ గా పనిచేసిన సమయంలో విద్యార్థుల్లో ఉద్యమ స్ఫూర్తి ని నింపారని అన్నారు.తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని కొనియాడారు. దశాబ్దాల పాటు స్వరాష్ట్ర ఆవిర్భావం కోసం కలలు కన్న ప్రొఫెసర్ జయశంకర్ 2011, జూన్ 21న మృతి చెందారని అన్నారు. ఆయన ఆశయాలు, ఆకాంక్షల అమలు కోసం బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కంకణబద్ధుడై పని చేశారని కితాబిచ్చారు. తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం ఆచార్య జయశంకర్ ఏ మేరకు పరితపించారో... కేసీఆర్ అదేవిధంగా కృషి చేశారని అన్నారు. నీళు ...నిధులు...నియామకాల్లో ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు జరిగిన అన్యాయాన్ని కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ ఒక్కొక్కటిగా సరిచేస్తూ వచ్చిందని అన్నారు. స్వరాష్ట్రంలో దశాబ్దాల నీటి గోస తీరిందన్నారు. కాళేశ్వరం లాంటి ఆనకట్టల నిర్మాణాల ద్వారా రాష్ట్రంలోని బీడు భూములన్ని సస్యశ్యామలం అయ్యాయని అన్నారు. పరిపాలన వికేంద్రీకరణ జరిగిందన్నారు. పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన, ఆరోగ్య,విద్యా రంగాలకు పెద్దపీట, దశాబ్దాల నాటి భూవివాదాలకు చెక్ పెట్టాలనే లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులను చేపట్టిన కేసీఆర్ తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. 'తెలంగాణ వచ్చేంత వరకు ఎత్తిన జెండా దించితే నన్ను రాళ్లతో కొట్టి చంపండి' అని విద్యార్థుల్లో, ఉద్యమకారుల్లో స్ఫూర్తి నింపిన మహనీయుడు కేసీఆర్ అని తిప్పన విజయసింహా రెడ్డి తెలిపారు. జయశంకర్ సార్ జీవితం నేటి యువతకు ఆదర్శవంతమని, స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యెడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి ఇలియాస్ ఖాన్, ఎండి షోయబ్, పూనాటి లక్ష్మీనారాయణ, వెంకటేష్, గుడిసె దుర్గా ప్రసాద్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, జానకి రెడ్డి, సందేశ్ అంజన్ రాజు, తిరందాసు విష్ణు, మాలావత్ రవీందర్ నాయక్, ముని నాయక్, మన్నెం శ్రీనివాస్ రెడ్డి ,కొర్రపిడత లింగరాజు, పగిడిమర్రి నాగేంద్ర చారి, గౌతమ్, జిడిఆర్ జానీ, గౌటే కనకయ్య, పెరుమాళ్ళ శ్రీనివాస్, కొంచెం రాజ్ కుమార్, చిన్న నాయక్, షేక్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.




# బీసీ రిజర్వేషన్ల కోసం 8న రౌండ్ టేబుల్ సమావేశం



**నేటి సాక్షి,నల్లబెల్లి ప్రతినిధి ఆగస్టు 06:** బీసీ రిజర్వేషన్ల సాధనకోసం ఆగస్టు 8న జరుగు వామపక్ష, సామాజిక సంఘాల జిల్లా స్థాయి రౌండ్ టేబుల్ సమావేశంలో

పాల్గొనండి చింతకింది కుమారస్వామి బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వం చేసిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి వెంటనే ఆమోదించాలని గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించినప్పటికీ మోడీ ప్రభుత్వం స్థానిక సంస్థలు ఎన్నికలలో మరియు విద్యా ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి బిల్లు ఆమోదించకుండా తాత్సారం చేస్తున్నందున భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడానికి బలమైన బిసి రిజర్వేషన్ల ఉద్యమాన్ని నిర్మించడానికి గాను బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం ఆగస్టు 8న ఉదయం 10 గంటలకు శివనగర్ సిపిఐ ఆఫీసులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల కేంద్రమైన నల్లబెల్లి లో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో లేదని అర్థమవుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం చెప్పిన బిజెపిపార్టీ ఎంఎల్ ఏలు ,ఇప్పుడు మౌనం వహించారన్నారు బీసీ బిల్లును ఆమోదింప చేసుకునే బాధ్యత తెలంగాణ బిజెపి ఎంపీలు ఎంఎల్ లదే అన్నారు. అసెంబ్లీలో చట్టం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అఖిలపక్ష పార్టీలను బీసీ సంఘాలను కలుపుకొని ప్రధానమంత్రి అపాయింట్మెంట్ తీసుకొని 42 శాతం రిజర్వేషన్లను ఆమోదింప చేసుకోవడానికి కృషి చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ,ఇప్పుడు రిజర్వేషన్ల బిల్లు ఆమోదించకపోతే బిజెపిని బదనాం చేయవచ్చని మాత్రమే చూస్తున్నదన్నారు .ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించ కపోతే రాజకీయంగా లబ్ధి పొందడానికి మాత్రమే కాంగ్రెస్ ఒంటరిగా ప్రయత్నిస్తుందన్నారు .నిజంగా బీసీలకు స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి కేంద్ర ప్రభుత్వం ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచాలని అనుకుంటే తెలంగాణ మొత్తం శాసనసభ్యులను అదేవిధంగా బీసీ సంఘాలను కలుపుకొని ముందుకు పోవలసిన బాధ్యత రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీదే ఉన్నదన్నారు .కానీ ఇవేవీ పట్టించుకోకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మిగతా పార్టీల ఎమ్మెల్యేలను బీసీ సంఘాలను అందరిని భాగస్వాములను చేయకుండా కాంగ్రెస్ పార్టీ మాత్రమే రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నట్టు బీసీలకు చూపెట్టడానికి ప్రయత్నిస్తున్నదన్నారు .ఇలాంటి జిమ్మిక్కుల ద్వారా ఏమైనా రాజకీయ లబ్ధి జరగవచ్చేమో కానీ బీసీలకు మాత్రం తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు అంతే కాకుండా ఇన్ని నెలలుగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా ఉండటం కూడా తీవ్రమైన బాధ్యతా రాహిత్యం గా చెప్పవలసిన వస్తుందన్నారు. అటు కాంగ్రెస్ ఇటు బిజెపి బీసీలను తప్పుదోవ పట్టిస్తున్నందున విద్యుత్, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన తరహాలో నికరమైన ఉద్యమాన్ని నిర్మించడానికి సిపిఐ సిపిఎం ఎంసీపీఐయు న్యూ డెమోక్రసీ ఇతర ఎమ్ ఎల్ పార్టీలను , మరియు బీసీ సంఘాలను ఒకే దగ్గరకు చేర్చి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడానికి ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .ఈ సమావేశంలో వామపక్షాలు ఎంఎల్ పార్టీలు సామాజిక ప్రజా సంఘాలు మేధావులు పాల్గొని భవిష్యత్ కార్యాచరణ రూపొందించడానికి అందరూ సకాలంలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చీకటి ప్రకాష్ మేడిపల్లి రాజు గౌడ్ రాపర్తి సంపత్ కోల లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# పింఛను పెంచే దాకా పోరాటం

## ప్రతి పెన్షన్ దారునికి ప్రభుత్వం రూ. 40 వేలు బాకీ

## ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ప్రతిపక్షనేత కెసిఆర్ విఫలం

## జగిత్యాల సన్నాహక సదస్సులో మందకృష్ణ మాదిగ





**నేటి సాక్షి, జగిత్యాల (రాధారపు నర్సయ్య):** ప్రభుత్వం చేయూత పింఛన్లను పెంచేదాకా పోరాటం చేస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎల్జి గార్డెన్లో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాగర్జన సన్నాహక సభకు ఆయన హాజరై మాట్లాడారు. అధికారంలోకి రాగానే దివ్యాంగులకు రూ.6 వేలు, వృద్ధులకు రూ.4వేల పింఛన్ పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆరోపించారు. 20 నెలలైనా పింఛన్లు పెంచకపోవడంతో ప్రతి లబ్ధిదారుకు ప్రభుత్వం రూ.40 వేలు బాకీ ఉందన్నారు. ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్ విఫలమయ్యారని విమర్శించారు.ఒత్తిడి తెచ్చేందుకు ఈనెల 13న హైదరాబాదులో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, పింఛన్దారులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. పలువురు దివ్యాంగులు తమ బాధలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు దమాల గంగారాం, సురుగు శ్రీనివాస్, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, కార్యదర్శి ముత్తు, సీనియర్ నాయకులు నక్క సతీష్, బొల్లె అనిల్, బలే శంకర్,జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ బొల్లారపు దివాకర్, కో ఇంచార్జి పొడేటి సునీల్, నలవాల లక్ష్మణ్, బీర్పూర్ మండలం అధ్యక్షులు సుద్దాల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.